తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
fb.com/vaartha

విశాఖపట్నం

22-9-2023 శుక్రవారం సంపుటి : 29
సంచిక : 233, పేజీలు : 10+6 వెల : 6.50

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

## మొదటి రోజునే

# దద్దరిల్లిన అసెంబ్లీ

● సభా సంప్రదాయాలు విస్మరిస్తే తీవ్ర చర్యలంటూ స్పీకర్ హెచ్చరిక ● తొడగొట్టి, మీసం తిప్పిన బాలకృష్ణకు ఫస్ట్ వార్నింగ్ ఇచ్చిన స్పీకర్ ● సమావేశాలు ముగిసేదాకా కోటంరెడ్డి, పయ్యావుల, అనగాని సస్పెన్షన్ ● మరో 13 మంది టిడిపి సభ్యులు, వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి రోజంతా సస్పెన్షన్ ● నేటికి సమావేశాలు వాయిదా


టిడిపి, వైఎస్సార్సీ రెబల్ ఎంఎల్ఎను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటిస్తున్న స్పీకరు తమ్మినేని

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు గురువారం ఆరంభం నుంచే తీవ్ర ఉద్రిక్తత నడుమ ఆరంభమయ్యాయి. సభలో మీసాలు తిప్పడాలు,తొడలు కొట్టడాలు,రా చూసుకుందామంటూ సవాళ్లు చోటు చేసుకున్నాయి. గత కొన్ని సమావేశాల్లో అనురిస్తున్న రోటిన్ విధానం,శాసనసభా స్పీకరును అవమానించడం అనే వ్యూహన్ని అమలు పరిచి,ఒక రోజు సస్పెన్షన్‌కు గురయ్యారు.వారిఆందోళనలో పాల్గొన్న అధికార పార్టీ రెబల్ అభ్యర్థులు జతకలిసారు.సభ ప్రారంభంలోనే చంద్రబాబుపై స్కిల్‌స్కామ్ వ్యవహారంలో అక్రమ అరెస్ట్‌పై వాయిదా తీర్మానాన్ని కోరారు టిడిపి శాసనసభ్యులు.అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించలేదు.దీంతో టిడిపి సభ్యులు లేచి నినాదాలు చేస్తుండటంతో శాసన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఈ విషయంలో టిడిపి సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరంలేదని. కచ్చితంగా చంద్రబాబు వ్యవహారాలపై సభలో చర్చ ఉంటుందన్నారు. అయినప్పటికి అధికార పార్టీ రెబల్ ఎంఎల్‌ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పీకరు పోడియం వద్దకు దూసుకుని వెళ్లారు.వాయిదా తీర్మానంపై చర్చ జరగాలంటూ స్పీకరుపై కాగితాలు చింపివేసారు.స్పీకర్ టేబుల్‌పై ఉన్న మైక్, ఇతర వస్తువులన్నింటిని ధ్వంసం చేసారు.స్పీకరు మౌనంగానే ఆయన చేష్టలు గమనించారు. టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్‌లు సభాస్థానంపైకి చేరి స్పీకరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసారు.ఇది సరైన చర్య కాదని,చంద్రబాబు బాగోతంపై చర్చపెడాతామంటే


స్పీకరు పోడియం వద్ద గందరగోళం సృష్టిస్తున్న టిడిపి ఎంఎల్ఎలు

గొడవ ఏంటని మరోసారి మంత్రి బుగ్గన వ్యాఖ్యానించారు.మంత్రి జోగిరమేష్ లేచి కోటంరెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుని పడ్డారు.
తల్లిపాలు తాగి రొమ్ములు గుద్దే నీచుడు కొటంరెడ్డి అని వ్యాఖ్యానించారు.సభలో స్పీకరు పట్ల గౌరవ భావం లేకుండా టిడిపి వ్యవహరిస్తోందన్నారు. ఆయన బిసి కావడం వలనే ఇలా వ్యవహరి స్తోందన్నారు. టిడిపి నాయకుడు నేరం చేసాడు,చర్చ జరిగితే ఆయన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతుందన్నారు.నిజాలు ప్రజలకు తెలుస్తాయి,అందుకే సభను టిడిపి అడ్డుకుంటుందన్నారు. జరుగుతున్న తంతుపట్ల స్పీకరు తీవ్ర

≫2



# మహిళకు పట్టం

## ‘పెద్దలు’ ఓకే

### చరిత్రాత్మక 33% మహిళా రిజర్వేషన్ బిల్లుకు కొత్త పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం



రాజ్యసభలో బిల్లుకు అనుకూలం-215; వ్యతిరేకం - 0

మూడు దశాబ్దాలుగా సాగిన నిరీక్షణకు తెర

‘నారీశక్తి వందన్ అధినియమ్’ పేరుతో చట్టరూపం దాల్చనున్న బిల్లు

బిల్లుకు మద్దతు ఇచ్చిన సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. చరిత్రాత్మకంగా నిలిచిన ఈ బిల్లు ఇపుడు చట్టరూపంలోకి వస్తోంది. ‘నారీశక్తి వందన్ అధినియమ్’ పేరుతో కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్ ఈ బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టగా సుదీర్ఘంగాచర్చించారు. అనంతరం ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్‌ప్రక్రియ నిర్వహించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ బిల్లుకు అనుకూలంగా 215 మంది ఓటువేసారు.

≫2

### రాజమండ్రి సెంట్రల్ జైలులో

## రిమాండ్ ఖైదీ మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాజమండ్రి రూరల్ మండలంలోని ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ (19) దోపిడీ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవల టైఫాయిడ్, రక్తపు వాంతులు కావడంతో చికిత్స పొందుతూ డెంగ్యూ రావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అతడిని ఈనెల 19వతేదీ అర్ధరాత్రి కాకినాడ జిజిహెచ్‌కు చేర్చారు. ఈ మేరకు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ విషయం జైళ్ల శాఖ డిఐజి రవి కిరణ్ మాట్లాడుతూ ప్లేట్లెట్స్ పడిపోవడంతో 7వతేదీన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కాకినాడకు తరలించగా మృతి చెందాడని చెప్పారు. జైలులో దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.


అసెంబ్లీకి ప్రదర్శనగా వస్తున్న టిడిపి ఎంఎల్ఎలు

### అసెంబ్లీలో చలనచిత్ర పరిశ్రమను

# కించపరిచారు..

### మీసం తిప్పలేదు, తొడకొట్టలేదు: బాలకృష్ణ

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో తెలుగు సినిమా కళాకారులను వైఎస్సార్సీ శాసనసభ్యులు ఘోరంగా అవమానించారని హిందుపురం ఎమ్మెల్యే చలనచిత్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. చలనచిత్ర రంగంనుంచే తన తండ్రి తారక రామారావు అసెంబ్లీకి వెళ్లి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టారని ఆయన గుర్తు చేసారన్నారు.అటువంటి మహానటుని,రాజకీయవేత్త కుమారుడినైన తనకు జరిగిన ఈఅవమానం తనకే కాదని,మొత్తం తెలుగు పరిశ్రమని అధికార పార్టీ నేతలు కించపరిచారని ఆరోపించారు. శాసన

≫2

### ● చంద్రబాబుపై ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసు

# హైకోర్టు విచారణ 26కు వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ ఈ నెల 26కు వాయిదా పడింది. రాజధాని నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు,ఆ దారిని అనుసంధానించే రహదారులు అలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఫిర్యాదు చేసారు. ఆ ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సిఐడి పలువురిపై కేసు నమోదు చేసింది.
చంద్రబాబును ఈ కేసులో మొదటి నిందితుడిగా సిఐడి పేర్కొంది.ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో చంద్రబాబు హైకోర్టుల పిటిషన్ వేసారు. ఈ కేసులోని ఇతర నిందితులకు బెయిల్ వచ్చిందని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ కేసులో చంద్రబాబు కీలక నిందితుడైనందున ఆయనకు బెయిల్ మంజూరు చేయడం వలన కేసు విచారణకు ఇబ్బందులు కలిగిస్తారని ప్రభుత్వ తరపు న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు.ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

**సిఐడి కస్టడీపై తీర్పు నేటికి వాయిదా**

స్కిల్ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును తమ కస్టడీకి అయిదు రోజుల పాటు అప్పగించాలంటూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టులో గురువారం తీర్పు వెలువడలేదు. ఈ తీర్పును శుక్రవారం ఉదయం 10:30గంటలకు వెలవరించాలని నిర్ణయించుకున్నట్లు విజయవాడ ఎసిబి కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు.
ఈ కేసులో వాదనలు బుధవారం ముగిసాయి.చంద్రబాబు తరపు న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా,సిద్దార్ధ అగర్వాల్‌లు వాదనలు విన్పించారు.ఆయనను ఏ కారణాలతో కస్టడీకి అనుమతించకూడదో న్యాయస్థానంలో వివరించారు.కేసు పరిధిలో ఇంకా పలు అంశాలు తెలియాలని అందు వలన ఆయనను తమ కస్టడీకి అప్పగించాలని సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చారు.
చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్న దృష్ట్యా తీర్పును ఈ రోజు కాకుండా రేపు వెలువరిస్తామని తెలిపారు.శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ లిస్ట్ అయితే తీర్పు వాయిదా వేస్తానని న్యాయమూర్తి స్పష్టం చేసారు.లిస్ట్‌గాని పక్షంలో శుక్రవారం తీర్పు వెలువరిస్తామని వెల్లడించారు. ఇన్నర్‌రింగ్ అవినీతి వ్యవహారంలో కస్టడీని కోరుతూ ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్ వేసినట్లు సమాచారం.



### ల్యాండర్, రోవర్లపై ఉత్కంఠ

## అందరిదృష్టి చంద్రయాన్-3పైనే

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ప్రపంచ రికార్డు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలు జాబిల్లి దక్షిణ ధ్రువంపై నిద్రాణ స్థితిలో ఉన్న విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను మేల్కొలపడానికి కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. శుక్రవారం ఈ రెండు పరికరాలు మరోసారి రీఛార్జ్ అయి చంద్రునిపై పరిశోధనలు ప్రారంభిస్తే ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తల నూతన పరిశోధనలకు సరికొత్త ఆయుధం దక్కనుంది.
గత నెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగిన భారత మూడవ చంద్రయాన్ అనుకున్న విధంగా లక్ష్యాన్ని సాధించింది. సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో పాటు 14 రోజుల పరిశోధనలో చంద్రునిపై ఉన్న కీలక రహస్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు చేరవేసింది. అక్కడ ఆక్సిజన్, హీలియం వంటి వాటిని గుర్తించింది. పరిశోధనలలో చంద్రయాన్-3 ఎంతో ప్రజ్ఞ ప్రదర్శించింది. అయితే శాస్త్రవేత్తలు మరింత పరిశోధన కోసం చంద్రునిపై మళ్లీ సూర్యోదయం వస్తే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పనిచేసే విధంగా కొంత సాంకేతిక పరికరాలను అమ

≫2

### ఓటర్ నమోదుకు

# ఆధార్ ఐచ్ఛికమే

### స్పష్టం చేసిన ఇసి, సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్ సమర్పించిన కేంద్ర ఎన్నికల సంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 21:** ఓటరు నమోదు కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరికాదని, ఇది ఐచ్ఛికమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు ఫారమ్ 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు తెలిపింది. ఓ రిట్ పిటీషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్‌ను సమర్పించింది. ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్‌కార్డులను ఓటర్ కార్డులతో జత చేసినట్లు తెలిపింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్స్ సవరణ రూల్స్ 2022 కింద ఆధార్ తప్పనిసరి కాదని పేర్కొంది. ఎన్నికల గుర్తింపుకార్డుతో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసేందుకు వీలుగా



కేంద్రం గత ఏడాది జూన్‌లో ఓటర్ల నమోదు (సవరణ) రూల్స్ 2022ని నోటిఫై చేసింది. తెలంగాణ కాంగ్రెస్ నేత నిరంజన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్టీవాలా,జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం అండర్ టేకింగ్‌ను సమర్పించింది. అండర్ టేకింగ్‌లో ఫారం 6,ఫారం 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని తెలిపింది. ఓటర్ల నమోదు(సవరణ) రూల్స్ 2022 లోని రూల్ 26బీప్రకారం ఆధార్ నెంబర్ సమర్పణ తప్పనిసరి కాదని తెలిపింది.

**ఫారం 6లో మార్పులు చేపట్టాలి, కేంద్ర ఈసీకి కాంగ్రెస్ నేత నిరంజన్ లేఖ**

ఓటరు నమోదు ఫారంలో స్పష్టమైన మార్పులు చేపట్టాలని సుప్రీమ్ కోర్టు ఆదేశించడంపై తెలంగాణకాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది.

≫2

### అసెంబ్లీ సమావేశాలు

# జరిగేది 5 రోజులే

2లో


గురువారం నిరసన ర్యాలీలో పాల్గొన్న మహిళలు

# నిరసనల హోరు

### చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న టిడిపి శ్రేణులు

### రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళనలు

**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేశామని జగన్‌రెడ్డి చంకలు గుద్దుకోవటం తప్ప సాధించేది ఏమీ లేదని, నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు మచ్చలేని చంద్రుడిలా బతికారని టిడిపి శ్రేణులు నినదించారు. బాబు అరెస్టును వ్యతిరేకిస్తూ అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 9వ రోజు ‘బాబుతో నేను’ దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ మైనారిటీ అనుబంధ విభాగాల ఆధ్వర్యలో రిలేనిరాహారదీక్షలు జరిపారు.. చంద్రబాబును అరెస్టు చేస్తే జగన్‌రెడ్డికి జ్వరం పట్టుకుందని ఎద్దేవా చేశారు.. చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏంటో దేశంలోని నలు మూలలా నుంచి ప్రజలు రోడెక్కి చెబుతున్నారని అన్నారు.. ప్రపంచ స్థాయిలో చంద్రబాబుకారణంగా ప్రయోజనం పొందిన విద్యార్థులు మద్దతుగా ర్యాలీలు చేపడుతున్నారని చెప్పారు.. కొండనుతవ్వి ఎలుక తోకను కూడ పట్టుకోలేని చందంగా, నాలుగున్నరేళ్లుగా చంద్రబాబును ఇరికించాలని నానా ప్రయత్నాలు చేసి చివరికి ఏమీలేని కేసులో ఏదో జరిగిపోయిందంటూ నానాయాగీ చేస్తున్నారని తెలిపారు.
చంద్రబాబుకు జైలులో కనీస సదుపాయాలు కూడ కల్పించకుండా చిత్రహింసలు పెట్టి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టుసమయంలో సిఐడి అధికారులు కాల్ రికార్డులు బయటపెట్టాలని

≫2

22-09Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:19 AM Page 1





మధ్యప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో గురువారం ప్రారంభమైన 108 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం

# మహిళలకు పట్టం

పార్లమెంటు ఉభయసభల్లోనూ ఈ చరిత్రాత్మక బిల్లు ఆమోదం పొందడంతో దాదాపు మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. జనాభా గణన, పునర్విభజన తర్వాత ఈబిల్లు చట్టరూపంలో అమలులోకి వస్తుంది. అంటే 2029 నాటికి మొత్తం పూర్తిస్థాయిలో 33శాతం మహిళలకు రిజర్వేషన్ అమలవుతుందని రూఢి అయింది. ఈబిల్లుపై పార్లమెంటులో చేపట్టిన చర్చల్లో ఉభయసభలనుంచి వివిధ పార్టీలకు చెందిన 132 మంది సభ్యులు భాగస్వామ్యులయ్యారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ చర్చలోని ప్రతిపదం రాబోయేప్రయాణంలో అందరికీ ఉపయోగకరమని ప్రతి విషయానికి దాని సొంతప్రాముఖ్యత విలువ ఉంటాయన్నారు. బిల్లుకు మద్దతు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు. ఐదురోజులపాటు నిర్వహించేప్రత్యేక సమావేశాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు బిల్లు వస్తుందని, ఉమ్మడిపౌరస్మృతి సవరణ బిల్లు ప్రవేశపెడుతున్నారని, ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు కూడా రావచ్చని అందరూ ఊహించారు. అజెండాలో కూడా ఆ అంశాన్ని చేర్చలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రస్థానంపై చర్చించేందుకే ఈ ప్రత్యేక సమావేశాలు అంటూ ఉభయసభల సెక్రటరీజనరల్ ఆధ్వర్యంలో అజెండా బులెటెన్లు విడుదలచేసారు. అంతేకాకుండా సభ్యులందరికీ గడచిన సమావేశాల్లోని పెండింగ్ బిల్లులు కూడాప్రవేశపెట్టవచ్చని భావించారు. బహుశా మణిపూర్‌ప్రమాదం ఉన్నందువల్లనే ఈ బిల్లులు ఆమోదింప చేసుకునేందుకు ఈ ప్రత్యేక సమావేశాలని భావించారు. అన్నింటికంటేముఖ్యంగా వన్ ఇండియా వన్ ఎలక్షన్ బిల్లుపైనే ఇండియా బ్లాక్ కూటమితోపాటు అన్ని పార్టీలు అంచనాలు వేసాయి. అయితే అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఒక్కసారిగా ప్రవేశపెట్టారు. ఎగువసభ కంటే దిగువసభలోనే ఈ బిల్లుపై అత్యంత తారస్థాయిలో చర్చలుజరిగాయి. ప్రత్యేకించి విపక్షాలకు చెందిన ఎంపీలు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీతోపాటుఎన్సీపీ ఎంపి సుప్రియా సూలే, డిఎంకె మహిళా ఎంపి కణిమొళితోపాటు బెంగాల్‌కు చెందిన టిఎంసి ఎంపి కకోలీఘోష్ దస్తీదార్‌లు బిల్లు ప్రయోజనాలను అధికారపార్టీకి ఎన్నికల్లో లబ్ధికోసమేనని ఆరోపణప్రయోజనాలకోసమే బిల్లునుప్రవేశపెట్టారని, 2014నుంచి ఉన్న ఎన్డీయే కూటమి ఇపుడు హడావిడిగా ఈ బిల్లునుప్రవేశపెట్టడంలో అంతర్యం ఏమిటంటూ నిలదీసాయి. వీరందరికి కూడా లోక్‌సభలు కేంద్ర జౌళి స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరాని ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఎవరు బిల్లు ప్రవేశపెట్టినా మాదే ఈ బిల్లు అని చెప్పుకోవడం అతిపెద్ద పార్టీకి అలవాటని పరోక్షంగా సోనియాపై ఛెళుకులు కూడా విసిరారు. మొత్తంగా ఐదురోజుల పార్లమెంటు సమావేశాల గడువుకు ఒకరోజు ముందే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకోవడంలో అధికార బిజెపి సఫలీకృతం అయిందనే చెప్పాలి.

# దద్దరిల్లిన అసెంబ్లీ

అసహనం ప్రకటించారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు దుర్మార్గం బయటపడుతుందనే శాసనసభ సమావేశాలు జరుగనివ్వడం లేదని మండిపడ్డారు. సిఎం జగన్ ఆదేశాలపై స్పందించిన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన స్పీకరుకు అనుచితంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకరును కోరారు. ఈ పరిణామాల నడుమ వారి ముగ్గురిని శాసనసభా సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.ఆ క్రమంలో టిడిపి శాసనసభ్యులు,వైకాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవి స్పీకరు పోడియం చేరి నానా గందరగోళం సృష్టించారు.చంద్రబాబుపై కేసు ఎత్తివేయాలని, ఆయనను సభాముఖం క్షమాపణలు చెప్పాలని కోరారు.ఈ దశలో అధికార పార్టీ శాసనసభ్యులు సుధాకర్‌బాబు,బియ్యపు మధుసూదన్‌రెడ్డి టిడిపి సభ్యులపై దూసుకుని వచ్చారు.స్పీకరు పోడియం దగ్గర పరిస్థితులు అదుపు తప్పే దశలో వైకాంగ్రెస్ పార్టీ సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారాం వారించారు.సమన్వయం పాటించాలని ఉభయ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేసారు.ఈ క్రమంలో పోడియం దగ్గర ఉన్న బల్లలపై టిడిపి సభ్యులు బిగ్గర చరుస్తూ ఈల వేస్తుండగా మంత్రి అంబటి రాంబాబు లేచి నిలబడి అవినీతి పరుడు చంద్రబాబు విడుదలపై కోర్టులో బల్లలు బాదుకోవాలని ఇక్కడ కాదన్నారు.చంద్రబాబు అవినీతిపై దమ్ముంటే చర్చకు దిగాలని, గందరగోళం చేస్తే సరిపోతుందా? గొడవ చేయదలుచుకుంటే కోర్టులో చేసుకోండని వ్యాఖ్యానించారు.టిడిపి సభ్యులు సభలో రౌడీయిజం చేస్తున్నారని,వారి ప్రవర్తన వలన అవాంఛనీయ పరిస్థితులు చోటుచేసుకునే అవకాశం ఉందని అంబటి వ్యాఖ్యానించారు. టిడిపి సభ్యుల ప్రవర్తన ఇలా ఉంటే తమ సభ్యులను నియంత్రించలేమని వ్యాఖ్యానించారు.ఈ దశలో టిడిపి ఎంఎల్ఏ బాలకృష్ణ ఆవేశంతో రెచ్చిపోతూ సవాల్ అంటూ తొడగొట్టి మీసం తిప్పారు.దాంతో ఆగ్రహించిన అంబటి మీసాలు సినిమాలో తిప్పుకో, ఇక్కడ ఎవ్వరు చేతులు ముడుచుకోలేదు. అంత మొగుడివైతే రా అంటూ ప్రతిసవాల్ చేసారు.ఆయనతో పాటు మంత్రి మేరుగు నాగార్జున ముందుకు దూసుకుని వచ్చారు. వైస్సార్సీపీ మహిళా ఎంఎల్ఏలు సైతం టిడిపి సభ్యులపై తీవ్ర విమర్శలు దిగారు.ఉభయ పక్షాల శాసనసభ్యుల వాగ్వాదానికి దిగడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.దీంతో సభను స్పీకరు కొద్ది సేపు వాయిదా వేసారు.తిరిగి సభ ప్రారంభమైన తరువాత సభలో పరిస్థితుల్లో మార్పు కన్పించలేదు. టిడిపి సభ్యులు పోడియం వద్ద తిరిగి ఆందోళనకొనసాగించారు. వారికి చేతులు ఎత్తిదండంపెట్టి వారి,వారి సీట్లలోకి వెళ్లిపోవాలని స్పీకరు వారిని కోరారు.అయినా వారెవ్వరే ఉన్నారు.ఈ దశలో స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ సభలో సంప్రదాయాలకు విరుద్ధంగా మర్యాద లేకుండా టిడిపి సభ్యులు వ్యవహరిస్తున్నారు.ఇది సరికాదన్నారు. సభ సంప్రదాయాలను పాటించకుంటే తీవ్ర చర్యలుంటాయని హెచ్చరించారు.బాలకృష్ణ సభలో వ్యవహరించిన తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు.సభలో మీసాలు తిప్పడం..తొడ గొట్టడం సరికాని విధానం మార్చుకోవాలని సూచించారు.శాసనసభా నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలని, అయితే మొదటి తప్పుగా భావించి వదిలేస్తున్నామన్నారు.తరువాత సభా వ్యవహారాల మంత్రి బుగ్గన సిఫార్సు ను అనుసరించి కింజరపు అచ్చెన్నాయుడు,నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్, ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు, గద్దె రామ్మోహన్,నిమ్మలరామానాయుడు, మంతెన రామరాజు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి. వైకాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవిని ఒక రోజుపాటు సభనుండి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.సభలో టిడిపి సభ్యుల ప్రవర్తనపై అధికార పార్టీ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడారు..బీసీ వర్గానికి చెందిన స్పీకరును అవమానపరుస్తారా ? అని ప్రశ్నించారు. ఈ రోజు ఉదయం శాసనసభా సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో భారీగా పోలీసు బందోబస్తును నిర్వహించారు. సిఎం జగన్ సభాసమావేశాల్లో పాల్గొన్నారు.బీఏసీ సమావేశాల తరువాత సభ తిరిగి ప్రారంభమైంది.తరువాత టిడిపి సభ్యుల సస్పెన్షన్ అనంతరం కొద్ది సేపటికి సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.

**శాసనమండలి సమావేశాలు నేటి వాయిదా**

ఏపి శాసనమండలి సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి.నేటి ఉదయం శాసనమండలి సమావేశాలు ప్రారంభంకాగానే చంద్రబాబు అరెస్ట్‌పై వాయిదా తీర్మానాన్ని కోరుతూ టిడిపి ఎంఎల్సీలు పంచుమర్తి అనురాధ తదితర ఎంఎల్సీలు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు మండలి చైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.సీపీఎస్ రద్దు తీర్మానాన్ని ఆయన తిరస్కరించారు.ఈ నేపథ్యంలో టిడిపి పక్ష సభ్యురాలు అనురాధ సభలో వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడాన్ని నిరసిస్తూ నినాదాలు చేసారు.ఆమెకు మద్దతుగా టిడిపి ఇతర సభ్యులు నినాదాలు చేసారు.మండలి చైర్మన్ ఈ పరిస్థితుల్లో సభను కొద్ది సేపు వాయిదా వేసారు.మండలి సమావేశం తిరిగి ప్రారంభంకాగానే విద్యామంత్రి బొత్స సత్యనారాయణ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌పై చర్చను నిర్వహిస్తామని ప్రకటించారు.అయితే మండలిలో గందరగోళ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో మండలి సమావేశాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు.సమావేశం ఆరంభంలో ఈ సమావేశానికి నలుగురు ప్యానెల్ కమిటీ డిప్యూటీ చైర్మన్లను చైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.



ఢిల్లీలోని ఆనంద్ విహార్ స్టేషన్‌లో గురువారం కొద్దిసేపు కూలీగా కనిపించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# అసెంబ్లీ సమావేశాలు జరిగేది 5 రోజులే

విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి: అసెంబ్లీ సమావేశాలు ఐదు రోజుల పాటు నిర్వహించాలని బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఎసి) సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.స్పీకరు తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఎం జగన్, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వచీఫ్ విప్ ప్రసాదరాజు ఈ సమావేశానికి హాజరయ్యారు.సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు టిడిపి శాసనసభా ఉపనాయకుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు.ఈ సమావేశంలో సిఎం జగన్ కీలకంగా మాట్లాడుతూ విపక్షనేత చంద్రబాబు నిజస్వరూపాన్ని బహిర్గతం చేసే స్కిల్‌స్కామ్‌తో సహా సభలో కూలంకషంగా చర్చ జరగాలన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియ కూడదనే ఒక వ్యూహంగా టిడిపి సమావేశాలకు వస్తున్నదన్నారు.ఈ పరిస్థితులు దృష్టిలో పెట్టుకోవాలన్నారు.ఐదు రోజుల పాటు జరిగే బిఎసి సమావేశాలు ఈ నెల 27తో ముగుస్తాయి. అయితే శని,ఆదివారాలు శాసనసభకు సెలవు ఉంటుందని బిఎసిలో ప్రకటించారు.ఈ నెల 22న శాసనసభలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ పేరుపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు.రోజుకు రెండు చొప్పున 8 అంశాలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని నిర్ణయించారు.

## ఆధార్ ఐచ్ఛికమే

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలో జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈతీర్పు ఇవ్వడం అభినందనీయమని ఆ దిశగా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి. నిరంజన్ భారత ఎన్నికల ముఖ్య ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్‌కు లేఖ రాశారు. ఓటరు నమోదులో ఆధార్ తప్పనిసరికాదని ఎన్నికలకమీషన్ సుప్రీం కోర్టుకు తెలిపినప్పుడు ఫారం 6 లోఓటరు మార్పులు చేయడంలేదని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు ముందుగానే సవరించిన ఫారం 6 విడుదల చేయాలని ఆయనకోరారు. దేశంలో ఇప్పటి వరకు 66,23,00,000 మంది ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారని తెలిపారు. 2022 రూల్ 26బి ప్రకారం ఆధార్ తప్పనిసరికాదని కోర్టు చెప్పిన మాటలు నిరంజన్ వివరించారు.

## కించపరిచారు..

సభలో సస్పెండ్ అయిన అనంతరం మల్కాపురం గ్రామంలో తెలుగుదేశం శాసనసభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు.బాలకృష్ణ మాట్లాడుతూ ఇందుకు తగిన మూల్యం సిఎం జగన్ ప్రభుత్వం చెల్లించుకోతప్పదన్నారు. అసెంబ్లీలో మీసం మెలేసి,తొడ కొట్టింది వైస్సార్సీపీ ఎమ్మెల్యేలేనన్నారు.తాను చేయని పనిని చేసినట్లు అసత్యాలు సృష్టించారన్నారు.స్పీకరు చేత అబద్దాలు చెప్పించారన్నారు. టిడిపి నేతలు అచ్చెన్నాయుడు, పయ్యావుల, నిమ్మల రామానాయుడు ఈ సమావేశంలో మాట్లాడారు.అసెంబ్లీ సమావేశాలకు ముందుగానే టిడిపి ఎంఎల్‌ఏలు ప్రదర్శనగా తరలివచ్చారు. వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి వారంతా నివాళులర్పించారు.చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చ చేపట్టాకే వేరే అంశాలపై చర్చించాలని వారు వ్యాఖ్యానించారు. అన్నట్లుగా అసెంబ్లీలో వాయిదా తీర్మానాన్ని వారు ప్రవేశపెట్టారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - SINGAM SERIES Dr No:205 | DAY - KUIL SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.100000/- 429924 | 1st Prize Rs.100000/- 613400 |
| 2nd Prize Rs.7000/- 02918 | 2nd Prize Rs.7000/- 77250 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15042 20745 31523 43726 67232 | 02456 10637 12897 15607 26013 |
| 68352 70142 75463 81413 99613 | 45048 64183 79999 89788 94106 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0031 0201 0687 1251 2182 2785 3209 | 1231 1442 1972 2207 2639 4449 5779 |
| 3509 8019 9850 | 6212 7140 9041 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1830 1923 1996 3046 5700 7474 8061 | 0565 1437 1745 3901 3906 4405 4884 |
| 8920 9628 9773 | 5028 5519 8512 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0257 1937 2734 4333 5555 7704 8868 | 0039 1416 3419 4701 6692 8135 9143 |
| 0407 2082 2806 4416 5563 7727 9140 | 0309 1427 3423 5099 6731 8194 9420 |
| 0421 2131 2988 4447 5767 7798 9387 | 0379 1514 3525 5274 6744 8316 9544 |
| 0518 2308 3279 4475 6265 7816 9409 | 0435 1557 3570 5407 6799 8345 9623 |
| 0787 2433 3428 4789 6463 8091 9426 | 0437 1749 3635 5490 6992 8387 9659 |
| 0940 2442 3521 4804 6576 8201 9678 | 0494 1810 3719 5798 7189 8400 9721 |
| 1415 2449 3557 4809 6667 8205 9798 | 0712 1819 3778 5930 7251 8404 9762 |
| 1455 2453 3563 4969 6749 8227 9819 | 0769 2042 3800 6206 7494 8463 9811 |
| 1557 2462 3647 5039 6800 8250 9889 | 0770 2139 3822 6431 7530 8585 9837 |
| 1603 2490 3898 5094 6912 8277 9921 | 1077 2195 4202 6552 7745 8758 9868 |
| 1676 2511 4066 5282 7024 8453 | 1101 2241 4299 6600 7751 8803 |
| 1706 2554 4146 5288 7187 8466 | 1117 2341 4312 6613 7899 8865 |
| 1852 2572 4151 5380 7314 8489 | 1118 2713 4330 6630 7923 8941 |
| 1864 2669 4232 5449 7357 8531 | 1193 2871 4546 6632 8012 8957 |
| 1904 2711 4298 5497 7508 8719 | 1317 2952 4641 6664 8030 9131 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - ROSA SERIES Dr No:205 | DAY - DEAR SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.100000/- 831512 | 1st Prize Rs.100000/- 248308 |
| 2nd Prize Rs.7000/- 67438 | 2nd Prize Rs.7000/- 03394 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09314 22639 53041 64143 73275 | 19978 21944 48642 60371 61865 |
| 84713 87936 93420 93980 99680 | 83241 86060 89490 92698 95727 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1380 1508 3699 3828 4655 5440 6297 | 0210 0214 0370 1665 1818 3257 4182 |
| 6342 7096 8062 | 8156 8648 9320 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0750 1361 2864 3052 3861 5409 6686 | 0495 1106 1419 1557 4508 4613 6372 |
| 7222 7952 8954 | 7446 9392 9916 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0072 1674 2568 3657 4949 6940 8831 | 0037 1383 2745 4669 5754 7238 8834 |
| 0105 1695 2586 3685 5284 6985 8894 | 0055 1458 2821 4703 5898 7241 8919 |
| 0110 1858 2610 3965 5614 7020 9001 | 0116 1714 3102 4780 5931 7292 8932 |
| 0163 1887 2641 4035 5646 7267 9018 | 0181 1716 3365 4788 5934 7413 8974 |
| 0417 1897 2809 4056 5749 7273 9264 | 0269 1761 3428 4844 5997 7452 9261 |
| 0419 1914 2832 4068 5902 7354 9538 | 0349 1836 3475 4847 6341 7592 9278 |
| 0760 1939 2843 4150 5912 7502 9643 | 0774 1875 3490 5091 6349 7667 9448 |
| 0857 2047 2904 4210 5921 7534 9719 | 0785 1996 3498 5105 6364 7811 9514 |
| 0973 2078 2990 4252 5989 7631 9725 | 0885 2023 3556 5175 6616 7838 9523 |
| 1072 2079 3162 4284 6104 7795 9758 | 0890 2036 3889 5343 6689 8043 9951 |
| 1119 2118 3219 4447 6124 7865 | 0904 2256 4092 5365 6762 8249 |
| 1137 2271 3273 4646 6346 8165 | 0937 2342 4102 5390 6979 8283 |
| 1418 2355 3607 4708 6551 8199 | 0940 2454 4310 5466 7036 8565 |
| 1611 2363 3621 4757 6655 8426 | 0976 2629 4378 5483 7121 8735 |
| 1643 2389 3632 4830 6672 8772 | 0992 2687 4485 5519 7193 8820 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - THANGAM SERIES Dr No:205 | DAY - VAIRAM SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.100000/- 513103 | 1st Prize Rs.50000/- 728967 |
| 2nd Prize Rs.7000/- 97749 | 2nd Prize Rs.7000/- 06544 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00606 18124 25444 27033 31684 | 00905 02883 16298 17224 34020 |
| 47587 49591 91269 95557 99672 | 54249 75365 90452 91447 91921 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 2468 3213 3458 3826 3860 4350 | 0748 1422 5159 5553 6051 6366 6693 |
| 5359 8242 8735 | 7888 9665 9714 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2089 2145 2692 3282 3714 4072 4458 | 0856 1066 1515 3341 3507 4095 4252 |
| 6300 9329 9355 | 6533 9118 9996 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 1956 3378 4213 5664 6981 9136 | 0087 1463 2521 4685 5784 6838 8576 |
| 0343 2151 3410 4232 5740 7027 9224 | 0203 1465 2756 4813 5824 7140 8955 |
| 0356 2161 3462 4302 5920 7036 9427 | 0274 1511 2789 4834 6002 7169 9222 |
| 0538 2223 3578 4358 6180 7211 9431 | 0318 1810 2813 4835 6038 7191 9263 |
| 0744 2265 3672 4425 6364 7219 9487 | 0384 1848 3259 4883 6043 7219 9409 |
| 0760 2349 3836 4543 6422 7282 9524 | 0401 1985 3647 5014 6150 7274 9459 |
| 0893 2512 3857 4598 6485 7316 9613 | 0464 1991 3655 5198 6152 7315 9593 |
| 1103 2566 3879 4678 6503 7608 9692 | 0545 2040 3791 5236 6236 7385 9596 |
| 1187 2596 3881 4716 6568 7887 9771 | 0648 2052 3905 5329 6305 7427 9863 |
| 1258 2606 3911 4926 6696 7915 9915 | 0812 2079 4196 5403 6373 7468 9994 |
| 1291 2936 3988 5096 6717 8100 | 0857 2134 4313 5506 6423 7474 |
| 1330 3169 4071 5187 6731 8329 | 0925 2135 4317 5720 6549 7633 |
| 1575 3252 4146 5454 6760 8679 | 0946 2315 4358 5727 6556 7640 |
| 1759 3328 4184 5534 6765 8790 | 1132 2442 4599 5731 6593 7777 |
| 1813 3366 4188 5609 6951 9135 | 1209 2462 4628 5733 6819 8007 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:205 | DAY - MANI SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.50000/- 716344 | 1st Prize Rs.50000/- 139906 |
| 2nd Prize Rs.7000/- 11631 | 2nd Prize Rs.7000/- 04825 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19696 27082 27268 29860 42993 | 14730 26763 28394 31277 44424 |
| 80114 80152 84035 85409 97238 | 70373 74909 80501 81606 84578 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1143 2521 2796 3191 5604 6791 8664 | 0300 2410 2942 3053 3738 4117 6617 |
| 8974 9144 9703 | 8801 9373 9996 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0098 3872 4721 5104 5608 5619 6855 | 2993 3248 3250 3309 3847 4022 4120 |
| 8164 8441 9419 | 4685 7130 7407 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0544 1997 4019 4903 6623 8182 9590 | 0073 1153 2757 4767 6037 7781 8954 |
| 0966 2024 4095 5170 6640 8264 9633 | 0096 1448 2802 4829 6116 7803 9031 |
| 0973 2372 4225 5211 6748 8312 9723 | 0100 1470 2833 4832 6327 7858 9045 |
| 1070 2401 4228 5243 6786 8343 9725 | 0241 1739 2885 4920 6460 8175 9054 |
| 1114 2511 4296 5331 6823 8443 9783 | 0290 1764 2986 5072 6477 8238 9125 |
| 1258 2833 4339 5518 6879 8501 9829 | 0371 1812 3047 5165 6524 8266 9170 |
| 1286 2888 4447 5601 6931 8723 9863 | 0381 1849 3201 5185 6663 8268 9206 |
| 1355 2896 4572 5715 7203 8739 9868 | 0386 1852 3237 5257 6680 8364 9360 |
| 1364 2927 4601 5867 7451 8934 9919 | 0414 2119 3553 5389 6878 8411 9367 |
| 1502 2937 4624 5935 7543 8998 9996 | 0494 2148 3586 5537 7210 8522 9831 |
| 1549 3001 4674 6008 7571 9031 | 0596 2168 4402 5550 7256 8564 |
| 1637 3040 4696 6012 7728 9087 | 0756 2234 4406 5715 7374 8693 |
| 1727 3306 4823 6214 7853 9107 | 0757 2277 4518 5756 7471 8744 |
| 1804 3729 4859 6463 7890 9448 | 0824 2679 4543 5837 7560 8781 |
| 1992 3748 4884 6551 8034 9458 | 0937 2739 4750 5920 7609 8930 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:21/09/23

| DAY - KUMARAN SERIES Dr No:205 | DAY - VISHNU SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.50000/- 685125 | 1st Prize Rs.50000/- 172716 |
| 2nd Prize Rs.7000/- 83447 | 2nd Prize Rs.7000/- 65231 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11143 41332 50419 55178 71680 | 04821 47656 49702 50384 54488 |
| 72741 85124 90149 97133 97759 | 81178 85898 88575 90734 94499 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2408 2678 2936 3660 5210 5382 5705 | 0693 0836 1272 1308 1668 3975 8153 |
| 6173 6409 9905 | 8206 8271 9800 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3375 4206 4750 4751 4834 7091 7736 | 0732 1333 2341 3308 3414 3665 7745 |
| 8138 8992 9497 | 8262 9058 9089 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0119 2162 3739 4804 6221 7427 8792 | 0057 1799 3126 4765 6117 7422 8737 |
| 0324 2259 3874 4844 6261 7732 8828 | 0073 1816 3213 4768 6280 7434 9050 |
| 0399 2324 4078 4919 6388 7737 8885 | 0112 1817 3395 4869 6447 7517 9114 |
| 0748 2489 4093 4942 6441 7847 9018 | 0390 1938 3431 4902 6485 7526 9159 |
| 0880 2535 4113 4993 6583 8013 9096 | 0535 2070 3548 4907 6506 7628 9172 |
| 1051 2581 4185 5144 6601 8018 9180 | 0593 2186 3600 4990 6535 7649 9174 |
| 1112 2602 4238 5622 6635 8020 9241 | 0768 2258 3671 5030 6636 7665 9333 |
| 1252 2654 4316 5660 6722 8038 9450 | 0858 2304 3759 5144 6677 7696 9461 |
| 1298 2677 4471 5674 6794 8243 9555 | 0860 2350 3888 5163 6969 7743 9530 |
| 1595 2877 4510 5737 6862 8274 9765 | 0907 2492 4278 5219 7066 7851 9669 |
| 1641 2972 4514 5808 6904 8360 | 1031 2559 4326 5368 7133 7884 |
| 1704 3063 4520 5857 7039 8399 | 1037 2630 4554 5517 7143 8090 |
| 1732 3268 4554 5959 7067 8560 | 1375 2705 4598 5592 7185 8331 |
| 1853 3269 4691 6025 7335 8597 | 1526 2826 4612 5594 7205 8541 |
| 1899 3428 4753 6068 7411 8778 | 1588 3010 4666 6017 7353 8648 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:21/09/23

| SWARNALAXMI SERIES Dr No:205 | DAY - LION SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.50000/- 218733 | 1st Prize Rs.50000/- 241123 |
| 2nd Prize Rs.7000/- 53743 | 2nd Prize Rs.7000/- 74657 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18423 29219 31327 42729 53117 | 17369 17552 28544 39642 41919 |
| 64201 64619 75300 86465 97508 | 52926 63220 63883 85671 96371 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0054 0232 1891 2286 5179 5264 7268 | 0124 0166 1853 2620 3311 6090 6333 |
| 8355 8876 9565 | 8280 9465 9960 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1346 2446 4006 4210 5403 5514 5565 | 0577 0700 3616 5779 6759 7273 8556 |
| 7595 8489 9582 | 8658 8758 8978 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1005 2259 3928 5231 7286 8823 | 0020 1115 2840 4073 5712 7406 8876 |
| 0048 1088 2308 3957 5295 7399 8891 | 0082 1212 3001 4171 5774 7694 8882 |
| 0069 1101 2592 3964 5373 7431 8905 | 0085 1248 3078 4198 5869 7745 9001 |
| 0079 1102 2806 4249 5405 7667 8920 | 0123 1352 3147 4221 5987 7773 9006 |
| 0167 1273 3019 4308 5624 7696 9022 | 0352 1393 3342 4280 6062 7823 9230 |
| 0382 1491 3164 4435 5640 7715 9136 | 0408 1573 3349 4292 6064 7824 9258 |
| 0454 1534 3185 4452 5674 7813 9231 | 0739 1794 3381 4361 6092 7963 9419 |
| 0476 1554 3319 4457 5744 7987 9573 | 0775 1902 3395 4616 6106 8017 9732 |
| 0505 1569 3362 4555 5866 8021 9580 | 0893 1918 3408 4633 6245 8032 9942 |
| 0536 1613 3371 4947 6101 8136 9927 | 0900 2092 3514 4755 6584 8121 9985 |
| 0558 1911 3411 4999 6500 8361 | 0943 2116 3660 4813 6616 8418 |
| 0583 1945 3434 5032 6961 8472 | 0966 2350 3813 4852 6654 8688 |
| 0813 1977 3437 5034 6978 8700 | 0984 2357 3835 4904 6798 8763 |
| 0817 2010 3721 5153 7249 8702 | 1020 2528 3910 4919 7190 8798 |
| 0976 2186 3827 5228 7264 8814 | 1097 2733 3975 5592 7257 8821 |

# నిరసనల హోరు

అడిగితే ఎందుకు సమాధానం చెప్పటం లేదని నిరదీశారు.. ఎందుకు బయటపెట్టడంలేదో సమాధానం చెప్పాలని టిడిపి నేతలు ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేదీక్షలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు.. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని, సుధారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు తొండవాడ నుంచి చంద్రగిరి బైపాస్ వరకు వేలాది మందితో ర్యాలీ చేపట్టారు.. కెనడాలోని సెంట్రల్ టొరంటో నగరంలో 500 మంది యువకులు నిరసన తెలిపారు.. బనగానపల్లెలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో (బంజారా, సుగాలి) రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు రిలేనిరాహార దీక్షల్లో కూర్చున్నారు. చంద్రబాబును అక్రమంగా కేసులో అరెస్టు చేయటాన్ని తప్పుబడుతూ ఉరితాళ్లకు వేలాడుతూ నిరసన తెలిపారు.. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాతో మాజీ సైనికులు నిరసన తెలిపారు. బాబుతోనే మేం అంటూ సంఘీభావం వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి జగన్‌రెడ్డి తూట్లు పొడుస్తున్నారని జగన్ సైకో మనస్థత్వంతో పరిశ్రమలు తరలిపోయాయని దుయ్యబట్టారు.. పెట్టుబడులు పారిపోతున్నాయని అన్నారు.. ఉద్యోగాలు లేకుండా పోయాయని విమర్శించారు. నెల్లిమర్ల దీక్షా శిబిరంలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా నివాళి అర్పించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు యువత నేతలు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం తొస్సిపూడి సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తొస్సిపూడి, పందలపాక తెలుగు దేశం పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆలూరు నియోజకవర్గం సిరుగుప్ప పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.. మాడుగుల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పిజివిఆర్ రాజు ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్య క్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు.

కార్యక్రమలో అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు.. ఒంటికాలుపై నిలబడి సూర్య నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసి ఆర్కే ఫంక్షన్ హాలు వద్ద మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాపట్ల నియోజకవర్గం పాండురంగాపురం సముద్రతీరంలో బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇశ చింతకాలయ విజయ్ ఆధ్వర్యంలోచంద్రబాబు సైకత శిల్పానిన ఏర్పాటు చేసి బాబుకు సంఘీభావం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాటినిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరోసభ్యుల చింతకాయల అయ్యన్నపాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్ఎండి ఫరూక్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షుడు గుమ్మిడి సంధ్యారాణి,.కూన రవి కుమార, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, బి.నాగ జగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జివి ఆంజనేయులు, నూకసాని బాలాజీ,బికె పార్ధసారధి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర,మండల నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# అందరిదృష్టి చంద్రయాన్-3పైనే

ర్చారు. ఆ దిశలో ఇప్పుడు 14 రోజుల చీకటి తర్వాత శుక్రవారం వెలుగు రానుంది. చంద్రునిపై సూర్యోదయం జరుగుతున్న వేళ మళ్లీ విక్రమ్, ప్రజ్ఞాన్‌లు రెక్కలు విప్పుకొని పనిచేస్తాయని నమ్ముతున్నారు. అంటే సౌర పలకాల పనితీరు మెరుగ్గా ఉంటే ల్యాండర్, రోవర్‌లలోని బ్యాటరీలు సక్రమంగా పనిచేస్తే ఇంకో 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనలు కొనసాగుతాయి. ఇప్పటికే చంద్రయాన్-3 నుంచి విడిపోయిన విక్రమ్ ల్యాండర్, అందులో నుంచి దిగిన ప్రజ్ఞాన్ రోవర్‌లు ఆశించిన ప్రకారం పరిశోధన చేశాయి. సుమారు 100 మీటర్ల దూరం రోవర్ జాబిల్లిపై తిరిగి విలువైన సమాచారం అందజేసింది.

**ఛార్జింగ్ మొదలైందా**

భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు గురువారం చంద్ర పరిశోధనల కోసం మరోసారి ఛార్జింగ్ నింపే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ప్రజ్ఞాన్ రోవర్‌లో ఛార్జింగ్ ఎంతమాత్రం ఉన్నది తెలుసుకున్నారు. గతంలోనే చీకటి రాకముందు ఈ రెండు పరికరాలకు ఛార్జింగ్ పెట్టినప్పటికీ మైనస్ 150 డిగ్రీల ఉష్ణోగ్రత కారణంగా అది డ్రై అయిపోయిందేమో అని ఒక అనుమానం. వాస్తవానికి మన పరిశోధన 14 రోజులే. శుక్రవారం అలా కాకుండా ఇస్రో శాస్త్రవేత్తల ఆపరేషన్ విజయవంతమైతే ఛార్జింగ్ పూర్తి చేసుకొని సోలార్ ప్యానళ్లు మళ్లీ పనిచేస్తే ఈ పరిశోధన ముందుకు సాగే అవకాశం ఉంటుందని నమ్ముతున్నారు. ఇందులో సాధ్యాసాధ్యాలు 50:50 శాతం మాత్రమేనని పలువురు శాస్త్రవేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలావుంటే జాబిల్లి దక్షిణ ధ్రువంపై పరిశోధనల కోసం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రయాన్-3ని ప్రయోగించారు. 42 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఇది సాఫ్ట్ ల్యాండింగ్ కావడం దేశంలో ఇప్పటికీ చంద్రయాన్-3 విజయం ప్రజల్లో ఆనందాన్ని తీసుకురావడం.. ఈ చారిత్రక క్షణాలు భారత జాతి ఔన్నత్యాన్ని పెంచడం తెలిసిందే.

## వారం - వర్జ్యం

22-9-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
సప్తమి మ.1.35; జ్యేష్ఠ మ.3.34
వర్జ్యం లేదు
దుర్ముహూర్తం: ఉ.8.22-9.10
మరల మ.12.24-1.12
శుభ సమయం: ఉ.6.00-7.10
రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వ్యూహ రచనలు చేస్తారు. పరపతిని ఉపయోగించి పనులు సానుకూలపరచుకుంటారు.

**వృషభం:** మొండివాళ్లను ఒప్పించాల్సిన బాధ్యత మీపై పడుతుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** పారిశ్రామికవేత్తలకు అనుకూలం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది.

**కర్కాటకం:** వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. ప్రైవేటు ఉద్యోగులకు అనుకూలం.

**సింహం:** శ్రమ అధికంగా ఉన్నప్పటికీ ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** బాధ్యతలు పెరుగుతాయి. చేపట్టిన కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తారు. బాకీలు వసూలవుతాయి.

**తుల:** మీ స్థాయి, గౌరవం పెంపొందుతాయి. కీలక వ్యవహారాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

**వృశ్చికం:** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణాలకు అనుకూలమైన కాలం. పరిచయాలు, స్నేహాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:** చిన్నపాటి ఒడుదుడుకులు ఎదురైనా పనులు పూర్తవుతాయి. దుర్వ్యసనాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** స్పర్థలు తొలగుతాయి. విద్యార్థులకు శ్రమాధికం మీద ఫలితాలు చేతికందుతాయి.

**మీనం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. ప్రశాంతంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

22-09Pg3exHMNWJQER:Layout 1 1/1/02 6:40 AM Page 1



# ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమైన అఖిల ప్రియ



నిరాహారదీక్షకు కూర్చున్న భూమా అఖిల ప్రియ, జగత్‌విఖ్యాత్‌రెడ్డి, తాతిరెడ్డి తులసిరెడ్డి

## చంద్రబాబును అరెస్టు చేసిన ప్రాంతంలోనే దీక్షకు సిద్ధం, నంద్యాల్లో హైటెన్షన్

**నంద్యాల, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ప్రాణాలు పోయినా ఇక్కడే ఆమరణ నిరాహారదీక్షకు కూర్చొని ప్రాణత్యాగం చేసినా చంద్రబాబును కాపాడుకుంటామని మాజీ మంత్రి అఖిలప్రియ పేర్కొన్నారు. గురువారం మాజీ మంత్రి అఖిలప్రియ యువనాయకుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి, టిడిపి నాయకుడు ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డిలు అధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు వెంటరాగ, ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద నిరాహారదీక్షకు కూర్చున్నారు. పోలీసులు, వైఎస్సార్సీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికి దీక్షను కొనసాగిస్తానని ఆమె తెలిపారు. పోలీసులు అడ్డుకుంటే ఎస్పీ కార్యాలయం వద్ద దీక్షలు చేపడతామని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ తెలిపారు. దీంతో నంద్యాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

ఆర్‌కే ఫంక్షన్‌హాల్ వద్దకు భారీగా పోలీసులు చేరుకున్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుంచి దేశంలోను ఇతర రాష్ట్రాల్లో, ప్రపచంలోని వివిధ దేశాల్లో కూడ చంద్రబాబునాయుడుకు వస్తున్న మద్దతును చూసి వైఎస్సార్సీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టిస్తుందన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు వాస్తవాలు మాట్లాడితే వైఎస్సార్సీ నాయకులకు ఈరోజు అసెంబ్లీలో జరిగిన సన్నివేశం చుస్తే వైఎస్సార్సీ నాయకుల్లో గుబులు రేగుతుందన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాలో ఒక ప్రత్యేక వర్గాన్ని కూడగట్టుకున్న మాజీ మంత్రి అఖిల ప్రియ దీక్షకు దిగడంతో ఉద్రిక్తతవాతావరణం నెలకొంది. ఆర్‌కే ఫంక్షన్‌హాల్ వద్ద పోలీసులు అధిక సంఖ్యలో గుమికూడియున్నారు. ఏ క్షణం ఏమి జరుగుతుందోనని ఉత్కంఠతో అందోళన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో హిట్లర్ పాలన కొనసాగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబుకు వస్తున్నమద్దతును చూసి అక్రమంగా అరెస్టు చేసినపాపం వైఎస్సార్సీకి చుట్టుకుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి పార్టీ 175కు 175 సీట్లు గెలుచుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

నిరాహారదీక్షకు టిడిపి నాయకుల మద్దతు కూడ లభించింది. ఎన్నికలు జరిగే సమయంలో చంద్రబాబును అన్యాయంగా అక్రమంగా ఇరికించారని ఆరోపించారు. చంద్రబాబును రాజ మండ్రి సెంట్రల్ జైల్‌లో ఏదో ముప్పు సంభవించే అవకాశం ఉందని లోకేష్‌బాబు ప్రస్తావించడం అందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా అమరణ నిరాహారదీక్ష చేసుకోవడానికి మాను అనుమతి కావాలా అంటూ పోలీసులను ప్రశ్నించారు. భూమా అబిమానులు, టిడిపి కార్యకర్తలు వేలాదిగా తరలి రావడం పోలీసులకు కష్టభారంగా మారింది. కార్యక్రమంలో నంద్యాల భూమా అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## పుంగనూరు, అంగళ్లు కేసుల్లో టిడిపి కార్యకర్తలకు బెయిల్

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా పుంగనూరు,అంగుళ్ల కేసుల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,స్థానిక నాయకులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. చిత్తూరు, మదనపల్లె.కడప జైళ్ళలో ఉన్న 79 మంది నేతలకు హైకోర్టు షరతులతో కూడిన జామీను మంజూరు చేసింది.బెయిల్‌పై విడుదలైనవారు ప్రతి మంగళవారం పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్ధానం ఆదేశించింది. తెలుగుదేశం పార్టీ శాసనమండలి సభ్యుడు రాంభూపాల్‌రెడ్డిని తదుపరి విచారణ వకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు తన ఉత్తర్వుల్లో ఆదేశించింది.ఇవే కేసుల్లో ముందస్తు బెయిల్‌కోసం మరో 30 మంది టిడిపి నేతలు బెయిల్‌పిటిషన్ దాఖలు చేయగా వారం దరిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఉన్నత న్యాయస్ధానం ఆదేశించింది.


## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టొరాంటోలో నిరసనలు

**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో టిడిపి శ్రేణులు, పార్టీ అభిమానులు, పలువురు ఎన్నారైలు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. తాజాగా కెనడాలోని సెంట్రల్ టొరంటో నగరంలో 500 మందికిపైగా తెలుగువారు చంద్రబాబు అరెస్టును ఖండించారు.. అందుకు నిరసనగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు అభిమానులు నాయకులు వివిధ రకాలుగా నిరసను తెలియజేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

## అయ్యంకిలో భార్యభర్త భర్తల దారుణ హత్య

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే రోజు భార్యభర్తలు పగవారి చేతుల్లో హతమైన ఘటన ఉమ్మడి కృష్ణాజిల్లాలో సంచలనంగా మారింది. కృష్ణాజిల్లామొవ్వమండలం అయ్యంకిలో ఈ ఘాతుకం చోటు చేసుకుంది.వీరంకి వీరకృష్ణ, అతని భార్య వరలక్ష్మిలను వేర్వేరు ప్రదేశాల్లో గతంలో ఉన్న తగువులతో కక్ష పెంచుకుని వారి ప్రత్యర్దులు హత్యచేసి చంపారని కూచిపూడి పోలీసులు గురువారం తెలిపారు.ఈ ఇద్దరు దంపతులతో కొంత కాలం నుంచి అయినవాళ్లలోనే వైరం ఉంది.అవి ఇటీవల మరింత ముదిరాయి.అయ్యంకి పంచాయతీ కార్యాలయం వద్ద వీరంకి వీరకృష్ణ ఉండగా ఆకస్మికంగా పాత కక్షలతో ప్రత్యర్దులు మరణాయుధాలతో కిరాతకంగా నరికి చంపారు. అక్కడి సమీపంలోనే నడిరోడ్డుపైకి వరలక్ష్మినిపైకి లాక్కొనివచ్చిచంపారు. ఈ జంటహత్యలకు సంబంధించి సమగ్రసమాచారం తెలియవలసి ఉంది. ప్రాథమిక ఆధారాలను అనుసరించి వీరిపై ఎంతో కాలం నుంచి పగ పెంచుకున్నవారు హత్య లకు పాల్పడినట్లు భావిస్తున్నామని తెలిపారు. నిందితుల ఆచూకి గురించి కొన్ని క్ల్యూస్ ఉన్నాయన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాపట్ల సూర్యలంక బీచ్‌లో చంద్రబాబు సైకత శిల్పం




**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయనకు మద్దతుగా బాపట్ల బీచ్‌లో ఆయన సైకత చిత్రాన్ని రూపొందించారు.. అంతర్జాతీయ అవార్డు గ్రహీత బాలాజీ వరప్రసాద్ ఈచిత్రాన్ని తీర్చిదిద్దారు. బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కల్తీమద్యంపై పురందేశ్వరి సీరియస్



నరసాపురంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**నరసాపురం సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంటే ఇవాళ ఓ మాఫియా రాష్ట్రంగా మారిందని మద్యం మాఫియా మట్టి మాఫియా, మైనింగ్ మాఫియా, గంజాయి మాఫియాగా మారిందని ఎలాంటి అభివృద్ధి లేకపోయినా ఇవిమాత్రం బాగా అభివృద్ధి జరిగాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధానాల వల్ల రాష్ట్రం అధోగతి పాలయిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. నరసాపురంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మద్యం వల్ల పేద ప్రజల ఇంటిదీపం ఆరిపోతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దశలవారీగా మద్య నిషేదాన్నిఅమలు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మద్యం బాండ్‌లపై రూ.10 వేలకోట్లు తీసుకుని ఏ షరతులతో బాండ్‌లు ఇచ్చారో వెల్లడించాలని డిమాండ్‌చేసారు. రాష్ట్రంలో రోడ్లు లేవని కేంద్ర ప్రభుత్వం రూ.6 లక్షల కోట్లతో జాతీయ రహదారులను నిర్మిస్తే గ్రామీణ ప్రాంత రహదారులు ఎంత అధ్వాన్నంగావున్నాయో తెలియనిదికాదన్నారు. రోడ్లను గాలికి వదిలేసారన్నారు.

రాష్ట్రంలో అరాచకత్వం పేట్రేగిపోతుందన్నారు. 14,15 ఆర్థిక సంస్థల నిధులు గ్రామాలకు అందలేదని సర్పంచ్‌లు పెట్టుబడి పెట్టి గ్రామాల్లో పనులు చేయించి బిల్లులు రాక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేసారు. చివరకు టిటిడి బోర్డులో కూడా అన్యమతస్థులను డైరెక్టర్లుగా వేసారన్నారు. రాష్ట్రంపై రూ.10.77 లక్షల కోట్లు రుణాన్ని మిగిల్చారన్నారు. చివరకు ప్రభుత్వ ఆస్థులను తాకట్టుపెట్టారని ఎద్దేవాచేసారు. జగన్‌పాలన ఓట్లు దండుకోవడం నోట్లు నింపుకోవడంగా మారిందని ప్రజలు జగన్‌ను క్షమించరన్నారు. జిల్లా అధ్యక్షులు నారిన తాతాజి అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు శ్రీనివాస వర్మ, షేక్ బాజీ, మధుకర్, పోదూరి లక్ష్మీనారాయణ, వై.మాలకొండయ్య, ఉన్నమట్ల కబర్ధీ, పులపర్తి వెంకటేశ్వరరావు, శ్రీదేవి తదితరులు మాట్లాడారు. సభానంతరం పురందేశ్వరి నరసాపురం మెయిన్ మార్కెట్‌లోని మద్యం షాపును ఆకసిక్మకంగా తనిఖీచేసారు. ఉదయం నుంచి లక్ష రూపాయలు అమ్మి కేవలం రూ.700లకు బిల్లు కొట్టారని ఆమె విమర్శించారు. అనంతరం మార్కెట్ సెంటర్లో కల్తీమద్యం విక్రయాలను ఆపాలని సీసాలను రోడ్డుకు కొట్టి పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసవర్మ, శ్రీదేవి, మహిళా నాయకురాండ్రు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు జైలులోనే హాని తలపెట్టేలా కుట్ర

## -నారా లోకేష్ ట్వీట్



**అమరావతి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం సంచలన వ్యాఖ్యలతో ట్వీట్ చేశారు.. సైకో జగన్ తమ అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించి, జైలులోనే అంతం చేసేందుకే..అనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు.. ఆధారాలు లేని కేసులో అరెస్టు చేసి బెయిల్ రాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలులోనే చంపేందుకు ప్లాన్ చేస్తున్నారని పేర్కొన్నారు.. జడ్‌ప్లస్ భద్రతలో ఉన్న ప్రతిపక్ష నేతకు జైలులో హానితలపెట్టేలా సర్కారుకుట్ర సాగుతోందన్నారు.. చంద్రబాబుకు జైలులో భద్రత లేదని, విపరీతమైన దోమలు కుడుతున్నాయని చెప్పినా జైలు అధికారులు పట్టించుకోవటం లేదనిఅన్నారు. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ డెంగ్యూ బారిన పడి మరణించాడని, తమఅధినేత బాబును ఇలాగే చేయాలని సైకో కుతంత్రాలు అమలుచేస్తున్నారని విమర్శించారు..తన తండ్రి చంద్రబాబుకు ఏంజరిగినా సైకో జగన్‌దే బాధ్యత ..అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

## కర్నూలులో విశేష పూజలందుకుంటున్న 56 అడుగుల భారీ మట్టి గణనాథుడు



**కర్నూలుకలెక్టరేట్,సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా కర్నూలు నగరంలో తుంగభద్ర నదితీరాన స్థానిక పెద్దమార్కెట్ సమీపంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి వినాయక భక్తబృందంవారిచరే ఏర్పాటు చేసిన 56 అడుగుల భారీ మట్టి గజరాజ వినాయకుడు భక్తుల నుండి విశేష పూజలు అందుకుంటున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద భారీ మట్టి వినాయకుడిగాను,రాయలసీమలో మొదటి అతిపెద్దమట్టి వినాయక విగ్రహంగా నెలకొల్పడం జరిగింది.గత నాలుగు సంవత్సరాలుగా 50 అడుగులతో మొదలుపెట్టి ప్రతి సంవత్సరం కొన్ని కొన్ని అడుగులు పెంచుకుంటూ ఈ సంవత్సరం 56 అడుగుల గజరాజ గణపతిగా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నారు.ఈ 56అడుగుల విగ్రహం నిర్మించడంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినియోగించకుండా కాలుష్యం ప్రబలకుండా పూర్తిగా మట్టితో నిర్మించడం ఈ విగ్రహం

### ఆంధ్రప్రదేశ్‌లో రెండవ అతిపెద్ద మట్టి వినాయకుడు

ప్రత్యేకత.ఈ విగ్రహం నిర్మాణం కోసం కలాకత్తా నుండి విగ్రహం తయారుచేసే పనివారు 90రోజులు రేయింబవళ్ల శ్రమతో పనిచేసి విగ్రహానికి రూపురేఖలు ఏర్పరిచి ఆధ్యాత్మికను పెంపొందించే విధంగా తయారు చేయడం జరిగింది.ఈ విగ్రహం తయారికి 10టన్నుల ఎర్రమట్టి మరియు నల్లమట్టిని ఉపయోగించడం జరిగింది.ఈ మట్టిని ప్రత్యేకంగా విగ్రహాల తయారికి ఉపయోగించే కలాకత్తా పరిసర ప్రాంతాల నుంచి తెప్పించి విగ్రహ నిర్మాణానికి ఉపయోగించడం జరిగింది.ఈ విగ్రహానికి 14 మంది కళాకారులు పాల్గొని నిర్మాణం చేయడం జరిగింది.ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ విగ్రహం భక్తుల నుండి విశేష పూజలందుకుంటూ కర్నూలు నగరానికి శోభయమానంగా వర్ధిల్లుతుంది.

**పర్యావరణానికి హాని కలుగరాదు : కళ్యాణ్‌కుమార్**

లక్ష్మినరసింహస్వామి వినాయక భక్తబృందం ఈవిగ్రహం ఏర్పాటు చేయడంలో ప్రతి సంవత్సరం పాల్గొంటూ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని ఈ భక్తబృందం అధ్యక్షులు జి.కళ్యాణ్ కుమార్ తెలిపారు.వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద భారీ మట్టి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ప్రభుత్వ శాఖల నుండి అన్నిరకాల అనుమతులు తీసుకుని విగ్రహం నిర్మాణం జరిగిందని తెలిపారు.

## ప్రచారం కోసమే అసెంబ్లీలో బాలకృష్ణ ఓవర్‌యాక్షన్: మంత్రి రోజా




**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్త ప్రతినిధి:** హిందుపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ అంటే సినిమా సెట్టింగ్ అనుకుంటున్నారని పర్యాటకశాఖా మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.ఆమె అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర పాత్రికేయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సభా సంప్రదాయాలు తెలియని వ్యక్తి అన్నారు.ఆయన సినిమా షూటింగ్‌లో పాల్గొనడం అక్కడ పిచ్చిచేష్టలు చేయడం, ఆడపిల్లలు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా రన్నారు. తన బావ కళ్లలో ఆనందం చూడటానికే అసెంబ్లీకి ఎప్పుడు రానివాడు వచ్చి బీరాలుచేయాలని చూస్తున్నాడన్నారు. బాలకృష్ణ అసెంబ్లీలో ఓవర్‌యాక్షన్ అంతా పబ్లిసిటి కోసమేనన్నారు. అసెంబ్లీలో స్పీకరు నిజాయితీ,సహనం చూసి రెచ్చిపోయి బాలకృష్ణ వెకిలి వేషాలు వేసాడన్నారు.బాలకృష్ణతో సహా తెలుగుదేశం ఎంఎల్ఏలు తమ వైఖరిని మానుకోవాలన్నారు.స్పీకరు ఏమీ అనరనే ఉద్దేశంతో వారు ఉన్మాదంతో వ్యవహరిస్తే టిడిపి సభ్యులను వదిలేది లేదన్నారు.

తమకు శాసన సభపట్ల గౌరవం ఉంది కాబట్టి తాము టిడిపి సభ్యుల చేష్టలను సహించామన్నారు.ఇక ఇదే రీతిలో కొనసాగితే వదిలిపెట్టేది లేదన్నారు.చంద్రబాబు అవినీతిపై శాసనసభలో బయట పెడతామన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే పత్తా లేకుండా పోయిన టిడిపి నేతలు, ఆయనపై ఎసిబి కోర్టులో విచారణ జరిగితే ఎటు పోయారో తెలియని పరిస్థితి అన్నారు.అటువంటి నేతలు చంద్రబాబుపై అభిమానం లేకపోయిన కలరింగ్ ఇస్తున్నారన్నారు.ఈ నాయకులను లెక్క చేసేది లేదన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## చేతిలో చర్నాకోలు, యోగదండం

### కల్పవృక్షంపై రాజమన్నార్‌గా మలయప్ప

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** చేతిలో ఛర్నాకోలు...మరోచేతిలో యోగదండం కలిగి రాజమన్నార్ అలంకారంలో కలియుగవైకుంఠవాసుడు ఉభయదేవేరులతో కలసి కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. క్షీరసాగరమధనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్ప వృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్షవాహనాన్ని అదిరోహించి తిరుమాఢవీధుల్లో కలియుగప్రత్యక్షదైవం విహరించి భక్తులను కటాక్షించాడు. సప్తగిరుల్లో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజు గురువారం ఉదయం శ్రీమలయప్ప స్వామి శ్రీదేవిభూదేవితో కలిసి శ్రీరాజమన్నార్ అలంకారంలో ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు,జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.



## సర్వభూపాలునిపై సర్వాంతర్యామి

**తిరుమల,సెప్టెంబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** సప్తశైలవాసుడు...శ్రీవేంకటేశ్వరుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి మలయప్ప ఉభయదేవేరులతో కలసి సర్వభూపాలవాహనంపై ఊరేగాడు. దేవదేవుడైన శ్రీనివాసుడు రాజాధిరాజు కావడంలో ఆశ్చర్యంలేదు. భూపాలుడు అంటే రాజుఅని, సర్వభూపాలుడు అంటే అందరురాజులు అని అర్ధం. విష్ణత్వంలేనివాడురాజుకాలేదు. రాజులందరూ భగవంధంశంకలవారే. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణాదికి యముడు, నైరుతికి నిరృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు, అష్టదిక్పాలుకులై విరాజిల్లుతున్నారు. ఈ దిక్పాలకులందరూ స్వామిని సుప్రభాతసేవలో సేవిస్తారని అణ్ణన్‌స్వామి తెలిపారు. సర్వభూపాల వాహనాన్ని వీక్షిస్తే భక్తకోటికి తగిన రాజ్యసుఖప్రాప్తి తప్పక కలుగుతుందని ప్రాశస్త్యం. స్వామివారి వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.



## గోవిందుడికి నేడే గరుడసేవ!

### రాత్రి 7గంటలకు వాహనం ప్రారంభం

### 48 గంటల ముందే నిండిన కొండ

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరునికి జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న ఐదవరోజు రాత్రి గరుడవాహనసేవ నేడు మాఢవీధుల్లో సాగనుంది. రాత్రి 7గంటలకు వాహనమండపం వద్ద నుండి ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.10లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. పెరటాసి మాసం మొదలవడం.....శుక్ర,శని,ఆదివారాలు వరుసగా సెలవులు రావడంతో గురువారం మధ్యాహ్నానికే భారీగా చేరిన తమిళ భక్తులతో తిరుమల భక్తజన సంద్రంగా మారిపోయింది. ఈ సారి బ్రహ్మోత్సవాలకు అదనంగా గ్యాలరీల్లో భక్తులను వాహనం వద్దకు అనుమతించేలా ఏర్పాట్లుచేశారు. వాహనం మొదలై దక్షిణమాఢవీధికి చేరుకుంటే తూర్పు మాఢవీధిలోని భక్తులను ఖాళీచేయించి ఆ గ్యాలరీల్లోకి భర్తీచేసేలా చర్యలు తీసుకున్నారు. అశేషభక్తు లను దృష్టిలో ఉంచుకుని నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులో వుంచారు. నేటి ఉదయం 11గంటల నుండే భక్తులు గ్యాలరీల్లోకి చేరుకుని దాదాపు 10గంటల సమయం వేచివుండనున్నారు. నిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు, తదితర అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ అందించేలా శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులను నియమించారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారు.తిరుమలలో 10వేలవాహనాలుమించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్‌ప్రదేశాలకు పంపుతారు.

## గరుడాద్రివాసుడికి అందిన గొడుగులు



### నేడు గరుడవాహనానికి అలంకరణ

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో నేటిరాత్రికి నిర్వహించే గరుడవాహనసేవకు వినియోగించేందుకు అవసరమెన నూతన గొడుగులు గురువారం ఉదయం తిరుమలకుచేరాయి. చెన్నైనుంచి కాలినడకన ట్రస్టు సభ్యులు తీసుకువచ్చిన ఈ 11గొడుగుల్లో 2గొడుగులను తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సమర్పించగా మరో 9గొడుగులను వెంకన్నకు అందజేశారు. ఆనవాయితీ ప్రకారం గొడుగులను చెన్నైలోని హిందూధర్మార్ధసమితి నిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సమితి ట్రస్టీఆర్‌ఆర్ గోపాల్‌జీ ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులను టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ,పూజలుచేసి స్వీకరించారు. అక్కడ నుండి ఈ గొడుగులను ఆలయం ముందు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

## వెంకన్నకు శ్రీవిల్లిపూలమాలలు

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** శేషాద్రివాసుడి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత ఉన్న గరుడవాహనసేవలో స్వామివారికి శ్రీవిల్లిపుత్తూరులోని గోదాదేవి ధరించిన మాలలను తీసుకువచ్చి అలంకరించడం సాంప్రదాయం.ఈ సంప్రదాయాన్ని అనాదిగా పాటిస్తున్న తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు గోదాదేవి ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు జాయింట్ కమిషనర్ సెల్లదొరై, ఆలయ ఇఒ ముత్తురాజ,ట్రస్టు బోర్డు సభ్యుడు మనోహరన్ బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ ముందురోజు గోదాదేవి ధరించిన పూలమాలలను ,రామచిలుకను తిరుమలకు పంపడం పరిపాటి. గురువారం మధ్యాహ్నం విల్లిపుత్తూరునుంచి తీసుకువచ్చిన పూలమాలలు,రామచిలుకను తిరుమలలోని బేడి ఆంజనేయస్వామి ఆలయంవద్ద పెద్దజియ్యంగారు మఠానికి తీసుకువచ్చారు. ఇక్కడ పెద్దజియ్యర్, చిన్నజియ్యర్ స్వాములు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,ఆలయ అధికారులు స్వయంగా తలపై పెట్టుకుని ఆలయంలోనికి తీసుకెళ్లారు.

వార్త

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

-కన్ఫూషియస్

# ప్రజారోగ్యంతో ఎన్నాళ్లీ చెలగాటం?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయ లక్ష్యసాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. ముఖ్యంగా దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా దాదాపు నలభైకోట్ల మందికిపైగా అత్యవసర మందులు భారత్‌లో అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అరవైఏళ్లు దాటిన వారికి వైద్య ఖర్చు అంచనాకు మించి పెరిగిపోయింది. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనంఅంచుకు తీసుకుపోతున్నాయని, దేశంలోదాదాపు ఇరవైఐదువేల రకాలకు పైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు పదిహేనువేల కోట్ల రూపాయలకు పైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లోప్రామాణికత దెబ్బతీయడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపునకు వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. అప్పట్లో దేశంలో పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి నుండిదిగువ స్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లో లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ ప్రతిపాదనలు, సిఫారసులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ పరీక్షల మీద పరీక్షలు చేయించి ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యం, ఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విజృంభించిన తరుణంలో భారతదేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా ఉందో బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచికనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం వెలుగుచూసింది. దాహం వేసినప్పుడు బావి తవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాది మందిని అస్వస్థతపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరువలేదు. దేశవ్యాప్తంగా దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం ఇప్పటికీ అందుబాటులో లేదనే చెప్పొచ్చు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం ఈ మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పరిస్థితి అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యంచేసేవారిలో యాభైశాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగా విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్షమంది జనాభాకు కేవలం 80మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగినవారు లక్షకు 36మంది మాత్రమే. రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపద హారు వేల డెబ్భైనాలుగు మందికి ఒక డాక్టరు ఉన్నట్లు అంచనా. యేటా దాదాపు లక్షకుపైగా ఎంబిబిఎస్ పట్టాతో బయటకు వస్తున్నా అధికశాతం ప్రైవేట్ వైద్యకళాశాలలో చదివినవారే. భారీగా పెరిగిన రుసుములు, ఇతర ఖర్చులుపెట్టి డిగ్రీలు పొందినవారు ప్రభుత్వరంగంలో కానీ ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ ప్రావీణ్యతను, చదువులను మరింతగా పెంచుకొని అక్కడి ప్రజలకు సేవ చేయడానికి ఆరాటపడుతున్నారు. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధానకారణం. ఆకోణంలో చర్యలు తీసుకునేందుకు కేంద్రపాలకులు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ఆచరించేదిశగా అడుగులువేయాలి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, కలుషితనీరు, ఆహారంలాంటి సమస్యలు ప్రజారోగ్యాన్ని చుట్టుముట్టి రకరకాలరోగాలతో దాడిచేస్తున్నాయి. భవిష్యత్‌లో అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. పాలకులు గత అనుభవాలతోనైనా పాఠాలునేర్చుకొని ప్రజారోగ్యంఎదుర్కోబోతున్నసవాళ్లకు అనుగుణంగా సమయాత్తంకావాల్సిన తరుణమిది.

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.



బర్క్

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

## ప్రజావాక్కు



### చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

**మనపూర్వీకులు** ఎక్కువగా ఖాదీ ధరించడానికి మొగ్గుచూపేవారు. అందుకే చేనేత కార్మికుల జీవితాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిపోయేవి. ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకం ఖాదీ ధరించడాన్ని ఒక హుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీ బట్టలకు ఉన్న ప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారిఉనికే ప్రశ్నార్థకంగామారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది. ఏదిఏమైనాచేనేతరంగానికి తిరిగి పూర్వపు వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రయత్నాలు ప్రారంభించాలి.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### దసరా కానుక

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించింది. కేంద్ర విద్యాశాఖ ఇటీవల చేసిన సర్వేలో 30శాతానికి పైగా విద్యార్థులు పొద్దున ఏమి తినకుండానే బడులకు వెళ్తున్నారని వెల్లడించింది. చాలాగ్రామాల్లో ప్రజలందరూ ఉదయాన్నే వ్యవసాయ పనుల నిమిత్తం వేకువజామునే వెళ్తుంటారు. అందువల్ల పాఠశాలలకు వెళ్లే తమ పిల్లలకివండిపెట్టే వీలుండదు. కావునా వారందరూ మధ్యాహ్న భోజనమే తింటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం అల్పాహారంపేరుతో వచ్చే దసరాపండగ నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి జీవో జారీ చేసింది.

-ఎన్.శ్లోకారెడ్డి, హైదరాబాద్

### నిరుత్సాహపరచిన బిల్లు

**ఎంతోకాలంగా** ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గత కొన్నేళ్లుగా 1094నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### ప్రపంచ దృష్టికి కెనడా ఆగడాలు

**భారత్‌ను** లక్ష్యంగా చేసుకొని కెనడా చేస్తున్న ఆగడాలను మన దేశం ప్రపంచదేశాల దృష్టికి తీసుకువెళ్లాలి. కెనడాలో తలదాచుకుంటూ మనదేశంలో నేరాలకు దిగుతున్న ఖలిస్తానీ మాఫియా ముఠాలకు అడ్డుకట్టవేయాలి. అందుకు కెనడాను దౌత్యపరంగా ఒంటరిని చేయాలి. ఇందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక చొరవ చూపాలి. ఇటీవల కాలంలో ఖలిస్తానీ ఉద్యమకారుల పోకడలు ఆందోళనకరంగా ఉంటున్నాయి. భారతీయ పౌరులు, భారత కార్యాలయాలు, దేవాలయాలను కేంద్రంగా చేసుకొని ఆగడాలు సృష్టిస్తున్నారు. కెనడాలో ఉంటున్న దాదాపు 14 లక్షల మంది భారతీయులు రక్షణ బాధ్యత కెనడా ప్రభుత్వానిదే. కెనడా వెళ్లిన భారతీయుల్లో అధిక శాతం విద్య, ఉపాధికి వెళ్లినవారే. దౌత్యసంబంధాలు మెరుగుపడే వరకు కెనడాలో ఉంటున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రాధాన్యత కల్పించాలి

**గత** దశాబ్దకాలానికిపైగా భారతదేశంలోమహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం ఈబిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడానికి నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఇక ఈ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యి అది చట్టరూపం దాల్చనుంది. దీనివల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు పోటీచేయడానికి అవకాశంలభిస్తుంది. తద్వారా వీరుకూడా రాజకీయాల్లో రాణించవచ్చు. మనదేశ రాజకీయాల్లో ఆడవాళ్ల సంఖ్య కాలక్రమేణా తగ్గుతూ వస్తోంది. దీనివల్ల వీరు ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. కావునా ఈబిల్లు త్వరగా ఆమోదం పొంది వీలైనంత తొందరగా అమలు చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.

-కె.లిఖిత, కొండాపూర్, జనగామ జిల్లా

### వృద్ధులపై దయ చూపాలి

**రాష్ట్రంలో** వృద్ధులకు కలిగే ఇబ్బందులు సచివాలయం సిబ్బంది తొలగించాలి. ఒక వృద్ధునికి వయసు 60 సంవత్సరాలు దాటే ఉంది. అయితే అతనికి ఆధార్ కార్డులో 59 సంవత్సరాలు అని ఉంది. అందుకే నీకు వృద్ధాప్యపింఛన్ రాదని సచివాలయం సిబ్బంది, వాలంటీర్ అంటున్నారు. సచివాలయం, వాలంటీర్లు తప్పుకాదు. ఇటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఆఫీసర్, తహశీల్దార్‌ల వద్ద వయసు నిర్ధారించే పత్రాలు ఇవ్వాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జి.ఓ.ను జారీ చేసి నకళ్లు పంపాలి.

-ఎస్. శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆమోదించినా, మహిళాబిల్లు ఆలస్యమే!

**మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమో దం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేం దుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధి క్యత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రా జ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పు డే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజా తంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి.**

**బొల్లిముంత సాంబశివరావు**

త్వరలో పార్లమెంటుకు జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టింది. బిల్లుపై చర్చ జరుగుతుందని ప్రకటించింది. ఈ బిల్లు ఎన్డీయే ప్రభుత్వానికి మహిళల ఎడల, వారి హక్కుల ఎడల గౌరవానికి నిదర్శనంగా పేర్కొన్నది. ఈ బిల్లు మహిళల కోసమా లేక ఎన్నికల కోసమా అన్నది ప్రజల మనస్సుల్లో ఉన్న అనుమానం. అందుకు ఈ బిల్లు చట్టంగా మారిన వెంటనే అమలుకు నోచుకోకపోవటమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అన్న నినాదం వలస పాలనలోనే ముందుకు వచ్చింది. ఉమెన్స్ ఇండియా అసోసియేషన్, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఇండియా సంఘాలు మహిళల ఓటు హక్కు కోసం డిమాండ్ చేస్తే అదే క్రమంలో కొన్ని సంఘాలు మహిళలకు మాత్రమే కొన్ని సీట్లు ఉండాలని డిమాండ్ చేయగా దాన్ని వ్యతిరేకించాయి. అయినా వలస ప్రభుత్వం 1935లో భారత ప్రభుత్వ చట్టం ప్రొవిన్షియల్ లెజిస్లేచర్లలో 41 రిజర్వు సీట్లు, సెంటర్ లెజిస్లేచర్లలో పరిమిత రిజర్వేషన్లు మహిళలకు కల్పించడం జరిగింది. దీని ద్వారా సంపన్న కుటుంబాలను సంతోషపెట్టి వారి మద్దతు పొందటం కోసం వలస పాలకుల నిర్ణయంగా ఉంది. వీటిలో సంపన్న కుటుంబాల మహిళలే సభ్యులుగా ఉంటారు. అధికార మార్పిడికి ముందు తర్వాత కూడా మహిళలకు చట్టసభల్లో ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. నిరంతరం విప్లవ పార్టీలు, వామపక్ష పార్టీలు మహిళా రిజర్వేషన్ల గురించి డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. 2022 ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం ప్రపంచంలోని లింగ సమానత్వ సూచిలో భారతదేశం 146 దేశాల్లో 135వ స్థానంలో ఉంది. ఇందుకు నాలుగు ప్రధానాంశాలను పేర్కొన్నది. ఆర్థిక భాగస్వామ్యంలో 143వ స్థానంలో, రాజకీయ సాధికారిత అధికారంలో 48వ స్థానం, విద్యాభ్యాసంలో 107వస్థానంలో, వైద్యరంగంలో 146వ స్థానంలో ఉంది. స్త్రీ, పురుష సమానత్వంలోని పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్ భారతదేశం కన్నా ముందు ఉన్నాయి. భారతదేశంలో లోక్‌సభ స్థానాలు 543. ప్రస్తుతం లోక్‌సభలో 81మంది, రాజ్యసభలో 29 మంది మహిళా సభ్యులు ఉన్నారు. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు ఎనిమిది శాతంలోపు ఉన్నారు. 2022 లెక్కల ప్రకారం అమెరికా, ఐరోపా, సహారా ఎడారికి దక్షిణాన ఉండే సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో జాతీయ పార్లమెంట్‌లో, ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా మహిళలు ఎక్కువ ఉన్నారు. నేపాల్‌లో 34 శాతం, బంగ్లాదేశ్ 21 శాతం, పాకిస్థాన్ 20 శాతం, భూటాన్‌లో 17 శాతంతో మహిళా ప్రాతినిధ్యంలో భారతదేశం కన్నా మెరుగ్గా ఉన్నాయి. భారతదేశం జనాభాలో 48 శాతం ఉంటే పార్లమెంట్‌లో వారి శాతం 11కాగా, 52శాతం ఉన్న పురుషుల ప్రాతినిధ్యం 89శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా జాతీయ పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్య విషయంలో 1998లో భారతదేశం 95వ స్థానంలో ఉండగా, 2021 నాటికి 148స్థానానికి దిగజారింది. మార్గరెట్ అల్వా నేతృత్వంలోని కమిటీ 1988లో




మహిళా హక్కుల కోసం నివేదిక రూపొందించింది. అందులో అందరికీ ఒకే చట్టం, మహిళల ఆస్తులు, చట్టసభల్లో సీట్లు, లింగ నిర్ధారణ, వరకట్న వేధింపులు వంటి 353 సూచనలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 73,73 చట్టాల సవరణ ద్వారా గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల మున్సిపల్ కార్పొరేషన్లలో మూడవ వంతు సీట్లు కేటాయింపులు జరిగాయి. మహిళా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, కమ్యూనిస్టులు మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని నిరంతరం ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో 1996లో భారత పార్లమెంట్‌లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు వారి జనాభాను బట్టి సబ్ కోటా ఉండాలని డిమాండ్ చేశాయి. ఫలితంగా బిల్లు ఆమోదం పొందలేదు. 1998, 1999లో కూడా రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభలో మహిళలకు మూడింట ఒకవంతు సీట్లు కేటాయించాలనే ఉద్దేశంతో బిల్లులు ప్రవేశపెట్టబడ్డాయి. 108వ రాజ్యాంగ సవరణ బిల్లులో పార్లమెంట్, అసెంబ్లీలో మూడవంతు సీట్లు మహిళలకు కేటాయించాలని, షెడ్యూల్ కులాలు, తెగలకు కేటాయించిన రిజర్వు స్థానాల్లో కూడా ఆవర్గాలకు చెందిన మహిళలకు మూడవ వంతు సీట్లు కేటాయించాలని ఆ బిల్లులో పేర్కొన్నారు. 2010లో యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. పార్లమెంట్‌లో వ్యతిరేకత వ్యక్తం కావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకత్వాన ఏర్పడిన ఎన్డీయే కూటమి తన ఎన్నికల ప్రణాళికలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు రిజర్వేషన్లు 33 శాతం నుంచి 50 శాతంగా ప్రకటించింది. మోడీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలకుపైగా ఎందరు డిమాండ్ చేసినా మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి నోరు మెదపలేదు. కొద్ది రోజుల క్రితం జరిగిన పార్లమెట్ సమావేశాల్లో బిల్లు గురించిన ఊసేలేదు. సమావేశాలు ముగిసిన తర్వాత హఠాత్తుగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశం జరిపి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడానికి కారణమేమిటి? 1996లో ప్రారంభమైన మహిళా రిజర్వేషన్ ప్రక్రియ 27 సంవత్సరాల తర్వాత పార్లమెంట్ ఆమోదం పొందడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నది. బిల్లులో మైనార్టీలకు, ఒబిసిలకు ప్రత్యేక రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రతిపక్షాలు విమర్శించాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మహిళా బిల్లును తమతమ ఖాతాల్లో వేసుకుని లబ్ధిపొందడానికి పోటీపడ్డాయి. బిల్లు ఆమోదం పొందినా వెంటనే అమలు సాధ్యం కాదని ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికలు అయిన తర్వాతే బిల్లు అమలు ఎప్పటి నుంచి ఎలా అమలు జరిగేది ప్రకటిస్తామని చెప్పింది. అవసరమైతే బిల్లులో మార్పులు చేస్తామని పేర్కొంది. ఈ నిర్ణయం ఆందోళనకరమైంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎన్డీయే కూటమి రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేస్తుందన్న నమ్మకం లేదు. వ్యవసాయ మూడు చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన ఆచరణలో పెడుతున్నది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేందుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధిక్యత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రాజ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పుడే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజాతంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి. ●

# షాపింగ్ మాల్స్‌తో చిరువ్యాపారుల బతుకులు వెలవెల

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

ఇటీవలకాలంలో మహానగరాలతోపాటు జిల్లాస్థాయి పట్టణాలలో కూడా షాపింగ్ మాల్స్ అనేకం వివిధ బ్రాంచీలతో విస్తరిస్తున్నాయి. దీనికితోడు ఇంటర్నెట్ సర్వీస్‌ల విస్తరణ పెరగడంతో బహుళజాతి సంస్థలు రంగప్రవేశం చేశాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో వినియోగదారుల అవసరాలు తీర్చడానికి రీటైల్ రంగంలో అడుగుపెట్టాయి. క్రమంగా నానాటికీ విస్తరిస్తూ లక్షల మిలియన్ చదరపు అడుగులతో ఈ షాపింగ్ మాల్స్ పెద్ద, పెద్ద అడుగులతో విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా షాపింగ్ మాల్స్‌కు ఎనలేని డిమాండ్ పెరుగుతుంది. వీటి పెరుగుదలకు అడ్వర్‌టైజ్‌మెంట్ సంస్థల యాడ్స్, హోర్డింగ్‌లు, టివి ప్రకటనలు, వివిధ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఆన్‌లైన్ వ్యాపార ప్రకటనలు ఇతోధికంగా తోడ్పడుతున్నాయి. మనదేశంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఈ షాపింగ్ మాల్స్ కల్చర్ కూడా బాగా పెరుగుతుంది. వీటిని ఏర్పాటు చేయడానికి జాతీయ, అంతర్జాతీయసంస్థలు పోటీలు పడుతున్నాయి. 2027నాటికి మనదేశంలో ఏడు మెట్రోనగరాల్లో షాపింగ్ మాల్స్‌కు డిమాండ్ 43 శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నదని జోన్స్‌లాంగ్ లా సేల్ (జెఎల్ఎల్) ఇండియా తాజాగా వెల్లడించింది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబాయి, పూణె, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో ప్రస్తుతం 89 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ఉన్నాయి. వచ్చే ఐదేళ్లలో కొత్తగా మరో 38 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి. వీటిలో దేశరాజధాని ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోనే 28 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ప్రస్తుతం అందుబాటులో ఉంది. కాగా 2027 నాటికి కొత్తగా మరో 11.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే బెంగళూరులో 4.97 మిలియన్ చదరపు అడుగులు, చెన్నైలో 6.23 చదరపు అడుగులు, హైదరాబాద్‌లో 5.48 మిలియన్ చదరపు అడుగులు, కోల్‌కతాలో 2.98 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే ఆర్థిక రాజధాని ముంబైలో 2.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ రానున్నాయి. అలాగే పూణేలో కూడా 2.32 మిగిలిన చదరపు అడుగుల్లో ఏర్పాటు చేయబోతున్నారు. ఇలా దేశీయ రిటైల్‌రంగం దినదినాభివృద్ధిని నమోదు చేసుకుంటూ ముఖ్యంగా కస్టమర్లకు నూతన షాపింగ్ అనుభవం కల్పించడానికి యజమానులు ప్రత్యేకదృష్టిని సారిస్తున్నారని జెఎల్ఎల్ పేర్కొన్నారు. అయితే పాశ్చాత్యీకరణ, నగరీకరణ విస్తరణతో ఈ షాపింగ్ మాల్స్ సంఖ్య విపరీతంగా పెరుగుతున్నాయి. మొదట్లో మహానగరాల్లో కార్పొరేట్ నగర పరిధిలో స్థాపించబడి సమాజంలో ఆర్థికంగా, ఉన్నతవర్గాల ప్రజలకు మాత్రమైన అందుబాటులో ఉండేవి. క్రమంగా ఇవి ఎగువ, దిగువ, మధ్యతరగతి ప్రజలను కూడా విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ దాదాపు దొరకని వస్తువు లేదు. అన్ని రకాల వస్తువులు, గృహసామాగ్రి, పరికరాలు, పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, కిరాణం సామాగ్రి ఒకే చోట ప్యాకింగ్ చేసిలభిస్తున్నాయి. ఎసి, రంగురంగు దీపాల వెలుగులో ఆకర్షణీయంగా పరిసరాలు ఉంటాయి. క్యాష్‌క్రెడిట్, డెబిట్‌కార్డులతో వస్తువులు కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పేమెంట్ చేయవచ్చు. ఒకే వస్తువు అనేక రంగుల్లో, సైజుల్లో, వివిధ మోడల్స్‌లో వివిధ బ్రాండ్ కంపెనీల ఉత్పత్తులు విరివిగా దొరుకుతాయి. ప్రతి వస్తువుపై నిర్ణీతధర ఉంటుంది. కొన్నింటిపై డిస్కౌంట్‌లు కంపెనీలు ప్రకటించేవి పరిమితకాలానికి లభిస్తాయి. ధరలవిషయంలో వినియోగదారుడి బేరసారాలకు అవకాశం లేదు. ఒక వస్తువు కొనడానికి పోయిన వినియోగదారులు షాపింగ్ మాల్ మాయాజాలంలో చిక్కుకొని ఏదోఒకవస్తువును తనకు ప్రస్తుతం అవసరం లేకున్నా భవిష్యత్తులో అవసరంరాబోతుందా అన్నభ్రమలోపడి కొనేస్తాడు.



ఒకప్పుడు షాపుయజమానితో వినియోగదారునికి మానవసంబంధాలు ఉండేవి. పరస్పర నమ్మకం, రుణసౌకర్యం ఉండేవి. పల్లెల నుండి పట్టణాల ఇరతరాష్ట్రాలలో పలుపేర్లతో పిలవబడే వ్యాపారులు ఉండేవారు. వారు తరతరాలుగా ఒకే కులం వారు వ్యాపారాలు చేసేవారు. కొద్దిపాటి లాభాలతో నాణ్యమైన సరుకును అమ్మేవారు. వ్యాపారికి, వినియోగదారునికి శాశ్వతమానవ సంబంధాల బంధం ఉండేది. ఈషాపింగ్ మాల్స్‌వల్ల ఆన్‌లైన్ కొనుగోళ్ల వల్ల మనదేశంలో సంప్రదాయబద్ధంగా తమ దుకాణాలకు కిరాయిలుచెల్లించి వ్యాపారంచేసుకొనే కోట్లాది మంది పేద, మధ్యతరగతి, చిన్న కిరాణం వ్యాపారులు నష్టపోతున్నారు. వారిపై ఆధారపడిన చిరుఉద్యోగులు ఎకౌంటెంట్లు గుమస్తాలు, ఇతర చిన్నపాటి ఉద్యోగులు ఇప్పుడు వ్యాపారాలు లేక వీధినపడ్డారు. ఈ జిఎస్టీ వంటి పన్నుల విధానంకూడా జిల్లా, మండల, గ్రామాలలో ఉండే చిరు వ్యాపారులను బాగా కృంగదీసింది. కొనుగోళ్లు బాగాదెబ్బతిన్నాయి. షాపులకిరాయి పెరిగింది. గుమస్తాల కనీస వేతనాలు కూడా వ్యాపారులకు భారమైంది. దానితో నలుగురు గుమస్తాలతో నడిచేషాపులు ఒకరితో సరిపెట్టుకునే స్థితివచ్చింది. ఇలా ఎన్నోకోట్ల మందిని, వారి కుటుంబాలను పోషించిన వ్యాపారసంస్థలు ఈ విదేశీ, స్వదేశీ షాపింగ్ మాల్స్‌ల విస్తరణ పెను తుఫాన్ హోరులో కొట్టుకుపోతున్నాయి. మనదేశ ఆర్థిక వ్యవస్థకు మూలమైన ఈ సంప్రదాయ వ్యాపారులను కాపాడే బాధ్యత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●

# రైతుల జీవితాలతో ఆటలాడొద్దు!

**డా.యం.సురేష్ బాబు**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత రెండు రోజుల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత జనవరి నెల నుండి సుమారు 76 మంది రైతులు అప్పుల ఊబిలో చిక్కి, బలవన్మరణాలకు పాల్పడ్డారు. లక్షలలో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని సతమతమవుతున్నారు. వ్యవసాయం దండగ అని భావించి పొలాలను బీడుపెట్టి కూలీ పనులకు, బేల్దార్ పనులకు వెళ్తున్నారు. ఆలస్యమైన వర్షాలు, అలాగే తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా నిరాశకు గురయ్యారు. దీనివల్ల రైతు ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. రైతు ఆత్మహత్యలు పత్తి, వేరుశనగ, వరి వంటి కొన్ని నిర్దిష్ట పంటలకు లేదా కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాదు. అన్ని జిల్లాల్లో వ్యాపించి, అన్ని రకాల పంటలు పండించే రైతులు ఏదో ఒక ఆర్థిక ఇబ్బంది కారణం చేత ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతులు, రైతుకూలీల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర 4064 బలవన్మరణాలతో మొదటిస్థానంలో ఉంది. ఈ జాబితాలో 1065 ఆత్మహత్యలతో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో, 889 ఆత్మహత్యలతో తెలంగాణ నాలుగోస్థానంలో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వందలాది మంది రైతుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. రైతు చనిపోతే రూ.7 లక్షలు అన్న జగన్ సర్కారు బతికి ఉండగా ఎందుకు పట్టించుకోరు? గత కొన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉంటున్నాయి. వాటిని నివారించేందుకే తెలంగాణలో 2018లో కెసిఆర్ ప్రభుత్వం రైతుబంధు పథకం ప్రవేశపెట్టింది. 2019లో ఆంధ్రప్రదేశ్ రైతు భరోసా పథకం ప్రవేశపెట్టింది. ప్రభుత్వ చర్యల కారణంగా గత యేడాది రైతుల ఆత్మహత్యలు తగ్గాయని తెలంగాణ మంత్రులు చెబుతున్నా వాస్తవ పరిస్థితి వేరుగా ఉంది. రైతుబంధు, బీమా పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడం, సకాలంలో విత్తనాల సరఫరా, మద్దతు ధరకే పంటలను కొనుగోలు చేయడం, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించని కారణంగా రైతుల ఆత్మహత్యలు తగ్గాయి. ఆంధ్రప్రదేశ్‌లోరైతులకు ప్రతికూల పరిస్థితి కొనసాగుతోంది. గత నాలుగు సంవత్సరాలుగా సూక్ష్మ బిందు సేద్యానికి, డ్రిప్, స్ప్రింక్లర్, మల్చింగ్ షీట్ ఇతర ఉపకరణాలకు నయాపైసా కేటాయించలేదు. లక్ష లోపు రుణాలకు వడ్డీ మాఫీ చేశారు. దీనికితోడు కేంద్రం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక పథకాలకు మద్దతు తెలుపుతున్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు



బిగిస్తున్నారు. భూమి లేని కౌలు రైతులకు, ఆదివాసీ ప్రాంతాల రైతులకు రైతుబంధు, రైతుబీమా అమలు కావడం లేదు. మహిళా రైతులను రైతులుగా గుర్తించడం లేదు. కౌలురైతులు, పోడు రైతులను గుర్తించి వారికి రైతుబంధు, రైతుభరోసా ఇవ్వగలిగి, బీమా పథకం వర్తింపచేస్తే రైతు ఆత్మహత్యలు మరింత తగ్గుతాయని ప్రజాసంఘాలు అభిప్రాయపడుతున్నాయి. వ్యవసాయ కూలీలకు సమగ్ర సాంఘిక సంక్షేమ పథకం అమలు చేయాలి. ఈ కుటుంబాలకు కూడా బీమా పథకం అమలు చేయాలి. నూతన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం మూలాధారం. వ్యవసాయరంగంలో పరిశోధనలు, అభివృద్ధిలో పెట్టుబడులు పెంచడం, వ్యవసాయవిస్తరణకు ఆ వ్యవస్థ బలోపేతం చేయడం, పండించిన పంటకు మద్దతు ధర కల్పించడం, నిల్వసామర్థ్యం పెంచడం వంటి చర్యలు తీసుకోవాలి. రైతుకు మెరుగైన జీవితం గడపడానికి అవసరమైన ద్రవ్యాన్ని ఇచ్చేది గిట్టుబాటు ధర కానీ మార్కెట్లో ధరలు పడిపోయి రైతుతీవ్రంగా నష్టపోయే పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు కొంత సహాయం లేదా వెసులుబాటు కల్పించే నిమిత్తం మద్దతు ధరను ప్రకటిస్తుంది. ఇది గిట్టుబాటు ధరకాదు. ప్రజలకు ఆహారాన్ని అందించడానికి రైతులు శ్రమపడుతున్నారు. రైతు శ్రమను, కష్టాన్ని ప్రభుత్వం, సమాజం గుర్తించాలి. వ్యవసాయం రైతుకు గిట్టుబాటు కావాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయరంగానికి పెద్దఎత్తున ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ఇస్తున్నాయి. దేశంలో అన్ని రకాలుగా వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులు అష్టకష్టాలు పడుతున్న వారిని అన్ని రంగాల్లోనూ సంపూర్ణంగా ఆదుకోవడానికి ప్రభుత్వ విధానాలు, చట్టాలు సవరణలు చేయాల్సిన అవసరం ఉంది. సాగు వ్యయం భారీగా పెరిగింది. పోషకాహార ఆధారిత సబ్సిడీపథకం ప్రవేశపెట్టిన తర్వాత ఎరువుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గత యేడాది కాలంలో డిఎపి ఎరువుల ధర రెండింతలు పెరిగింది. అంతేకాకుండా గత ఐదేళ్లలో విత్తనాల ధరలు వందశాతం పెరిగాయి. వర్షాధార ప్రాంతాల్లో రైతులు మునిగిపోతున్న బోర్‌వెల్‌ల కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేశారు. అన్ని పంటల సాగు ఖర్చు పెరగడం, నాన్-రిమ్యునరేటివ్ ధరలు, నిలకడలేని పంట విధానాలు, ఉత్పత్తి పద్ధతులు, వర్షాధార ప్రాంతాల్లో పత్తి, ఇతర వాణిజ్య పంటల మోనో-క్రాపింగ్ ఆధారపడడం, సంస్థాగత రుణం వంటి రైతులకు మద్దతు వ్యవస్థలు లేకపోవడం, కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యగా కనీసం గత మూడేళ్లలో పంటనష్టపోయిన రైతులందరినీ గుర్తించి, కౌలు రైతులను కలుపుకుని ఎకరాకు కనీసం రూ.15వేలు పరిహారం అందించాలి. ప్రభుత్వం వెంటనే పంటనష్టాన్ని అంచనా వేసి ఎలాంటి జాప్యం లేకుండా అందచేయాలి. ●

22-09Pg5fVS:Layout 1 1/1/02 6:44 AM Page 1



# తీవ్రవాదులకు స్వర్గధామంగా కెనడా



భారత విదేశాంగ శాఖ ధ్వజం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంపై కెనడా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి తీవ్రంగా తప్పుబట్టింది. ఆ దేశం తీవ్రవాదులు, అతి వాదు లకు స్వర్గధామంగా మారిందని ధ్వజ మెత్తింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కేంద్ర విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఈ వ్యవహారంపై మీడి యాతో మాట్లాడారు. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండవచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు, రాజకీయ ప్రేరేపితమేనని దుయ్య బట్టారు. ఇక భద్రతాపరమైన పరిస్థితుల కారణంగానే కెనడియన్లకు వీసా సర్వీసులను నిలిపివేసినట్లు ధృవీకరించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనని అనిపిస్తోంది. హర్‌దీప్ సింగ్ నిజ్జర్ ఘటన గురించి ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. కానీ కెనడా గడ్డపై జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చాం. గత కొన్నేళ్లుగా దాదాపు 20,25 మంది వ్యక్తులను మనదేశానికి అప్పగించాలని కెనడాను కోరాం. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మన డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్ట లేదు. ఆ దేశం వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోంది. తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోంది. అంతర్జాతీయంగా పోతున్న పరువు గురించి కెనడా ఆలోచించుకోవాలి అని బాగ్చి దుయ్యబట్టారు. ఆ దేశంలో మన హైకమిషన్లు, కాన్సు లేట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు సాధారణ కార్య కలాపాలకు ఆటంకం కలి గిస్తున్నాయి. భద్రతా పరమైన ఉద్రిక్తతల కార ణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తులను ప్రక్రియలను హైకమిషన్లు, కాన్సులేట్లు పూర్తిచేయ లేకపోతున్నాయి. అందుకే అన్ని రకాల వీసాల జారీలను నిలిపివేశాం. ఇతర దేశాల నుంచి దరఖాస్తులు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేం. కెనడియన్లు భారత్‌కు రాకుండా అడ్డుకోవాలనేది మా విధానం కాదు. సరైన వీసాలతో వారు ఎప్పుడైనా ఇండియాకు రావచ్చు. కానీ ఆ దేశంలోని పరిస్థితులు మన హైకమిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి అని బాగ్చి వివరించారు. కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే భారత్‌లో ఆ దేశ దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువ. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య సమానత్వం ఉండాలి. అంతేగాక భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్య వేత్తలు జోక్యం చేసుకుం టున్నారు. కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించు కోవాల్సిన అవసరం ఉం ది. ఇక మనదేశంలో ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పి స్తున్నాం. కెనడా కూడా మన దౌత్య వేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని మేం కోరు తున్నాం అని బాగ్చి వెల్లడించారు. ఇక ట్రూడో ఆరోపణ లను ప్రధాని దృష్టికి తీసుకెళ్లామని, ఆయన తోసి పుచ్చారన్నా

# చర్చించే ధైర్యం మాకుంది! చైనా సరిహద్దు వివాదంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చైనా నుంచి ఎదురవుతున్న సరిహద్దు సవాళ్లపై పార్లమెంటులో చర్చకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరాకరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతరిక్ష రంగంలో భారత విజయాలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించగా ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి కల్పించుకుని చైనాతో సరిహద్దు ప్రతిష్టంభనను ప్రస్తావించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ చైనాతో సరిహద్దు వివాదంపై చర్చించే ధైర్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు. చంద్రయాన్ 3 సహా భారత్ సాధించిన ఆయా అంతరిక్ష విజ యాలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రత, దేశ సరిహద్దును రక్షించడంలో సైన్స్ పాత్రను ప్రస్తావించారు. ఈ సందర్భంలో లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి జోక్యం చేసుకుంటూ చైనాతో సరిహద్దు వివాదాన్ని లేవ నెత్తారు.



ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ నాకు ధైర్యం ఉంది. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా 2020లో గల్వాన్ ఘర్షణల అనంతరం భారత్, చైనాల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇరుదేశాల సైనిక అధికారుల మధ్య విడ తలవారీ చర్చలతో సరిహద్దులోని కొన్నిచోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే ఇప్పటికీ అయి దారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల విదేశీ వ్యవహారాలమంత్రి జైశంకర్ వెల్లడించారు.

# కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్‌ఫోన్లకు 'అలర్ట్ మెసేజ్'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఎమర్జెన్సీ అలర్ట్ పేరుతో ఒక మెసేజ్ వస్తుంది. పెద్ద సౌండ్‌తో ఒక ఫ్లాష్ మెసేజ్ వస్తోంది. ఎమర్జెన్సీ అలర్ట్ సర్వ్ పేరుతో వస్తున్న ఈ మెసేజ్ చూసి చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఆందోళన పడుతున్నారు. జులై 20, ఆగస్టు 17వ తేదీల్లో కొంతమంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఈ మెసేజ్ రాగా, ఇప్పుడు మళ్లీ వస్తోంది. ఈ మెసేజ్ ఎవరు పంపారనేది తెలియక స్మార్ట్‌ఫోన్ యూజర్లు గందరగోళానికి గురవుతున్నారు. కానీ ఈ మెసేజ్ గురించి తాజాగా అసలు విషయం బయటపడింది. కేంద్ర ప్రభుత్వమే ఈ మెసేజ్ పంపిస్తుంది. భూకంపాలు, వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకుగాను టెస్టింగ్‌లో భాగంగా ఇలా మెసేజ్‌లు పంపుతున్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ అలర్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించింది. ఇది పనిచేస్తుందా? లేదా అనేది తెలుసుకునేందుకు పరీక్షించేందుకు ఇలా మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను టెస్టింగ్ చేసేందుకు ఈ మెసేజ్ పంపుతున్నామని, దీనిని పట్టించుకోవద్దని మెసేజ్‌లో ఉంది. వరదలు, భూకంపాల సమయంలో అలర్ట్ చేసేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని రాసి ఉంది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దీనిని రూపొందించిందని ఆ మెసేజ్‌లో ఉంది. కొంతమందికి దీని గురించి తెలియక ఎమర్జెన్సీ అలర్ట్ అని రాగానే భయపడుతున్నారు. తమ ఫోన్‌కు ఏదో అయిందని ఆందోళనకు గురవుతున్నారు. కానీ ఆ తర్వాత అసలు విషయం తెలయడంతో ఊపిరిపీల్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా దశలవారీగా కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థను టెస్టింగ్ చేస్తోంది. అందులో భాగంగా గురువారం ఉదయం కొంతమందికి మెసేజ్‌లు వచ్చాయి.

# హిందువులు కెనడాను వీడండి వేర్పాటువాది బెదిరింపు



**ఒట్టావా, సెప్టెంబరు 21:** కెనడా- భారత్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేల నిషేధిత సంస్థలకు చెందిన నేతల బెదిరింపు ప్రకటనలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న సిక్కు వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కెనడాలో నివసిస్తున్న హిందువులు దేశం విడిచి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇవ్వడం కలకలం రేపుతోంది. 'కెనడా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోన్న కొంతమంది ఇండో-హిందువులు కెనడా పట్ల నిబద్ధతను చాటడం లేదు. కెనడా నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నప్పటికీ, భారత్‌కు మద్దతు పలుకుతున్నారు. ఏ దేశ ప్రయోజనాలు, రక్షణ కోసం ఆసక్తి చూపుతున్నారో అటువంటి వారు తిరిగి భాతర్‌కు వెళ్లాలి' అని గురుపత్వంతన పన్నూ చెబుతున్నట్లు ఓ విడియో వైరల్‌గా మారింది. హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ మృతిని కొందరు వేడుక చేసుకున్నారని ఆరోపించిన అతడు, ఖలిస్థానీ వ్యతిరేక శక్తులకు కెనడాలో చోటు లేదన్నాడు. ఇలా పన్నూ బెదిరింపులపై కెనడాలో హిందూ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సిఖ్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా, వ్యవస్థాపకుల్లో గురుపత్వంతన సింగ్ పన్నూ కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత్ ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. తాజాగా కెనడాలో జరుగుతోన్న పరిణామాలపై పన్నూ సందించాడు., కెనడా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇండో-కెనడియన్ హిందువులు వ్యవహరిస్తున్నారని ఆరోపించిన అతడు, అటువంటి వారు తిరిగి భారత్ వెళ్లిపోవాలని బెదిరించాడు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న వేళ, హిందువులపై బెదిరింపులకు పాల్పడడంపై అధికార పార్టీ సభ్యులే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో దేశంలోని హిందువులను లక్ష్యంగా చేసుకోవడంపై అధికారపార్టీ చట్టసభ సభ్యుడు చంద్రఆర్య విస్మయం వ్యక్తంచేశారు.

# సొమ్ముల ప్రలోభాలతోనే చట్టసభల్లోకి కోటీశ్వరులు

## అవినీతి వ్యతిరేక ప్రచారంలో అరుణాచల్ సిఎం పెమా ఖండూ

**ఇటానగర్, సెప్టెంబరు 21:** ఎన్నికల్లో సొమ్ముల సంస్కృతిని వీడాలని అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండూ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఎన్నికల్లో సొమ్ములు ఎరవేసే ఓటుబ్యాంకు రాజకీయాలపై తాను రాష్ట్రంలో విస్తృతప్రచారం నిర్వహిస్తున్నట్లు పెమా ఖండు చెపుతూ ప్రజలు తన ప్రజారంలో కలిసిరావాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని దిగువ శుభాన్‌శ్రీ జిల్లాలోని యాచలిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ పనితీరు ఆధారంగానే నాయకులను ఎన్నుకోవాలని, డబ్బులతో కాదని, సొమ్ము సంస్కృతిని వీడాలని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిభకలిగిన పనితీరు మెండుగా ఉన్నవారికే పట్టం కట్టాలని కోరారు. అరుణాచల్‌ప్రదేశ్ ఎన్నికలు వచ్చే ఏడాదిజరగనున్నాయి. అవినీతిపై మనం తరచూ ఫిర్యాదులుచేస్తుంటామని, అ యితే అవినీతి ఎక్కడప్రారంభం అవుతున్నదనేది మాత్రం ఆలోచించడంలేదని, ఓటరు తన ఓటుహక్కును డబ్బుకు అమ్ముడుపోయిన చోటనే అవినీతి ప్రారంభం అవుతున్నదని ఆయన గుర్తుచేసారు. దురదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో సొమ్ములు విరజమ్మినవారే ఎన్నికవుతూ వస్తున్నారని అన్నారు. ఈ వ్యవస్థను ఇకపై నిలిపివేయాలని ఆయన కోరారు.

Ref.D/296/2022, dt. 20-09-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

## ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు అంధ్ర ప్రదేశ్ నియమావళి 2014లో రూల్ -25, సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం **తూర్పు గోదావరి జిల్లా, కూనవరం మండలం, కొండరాజుపేట** గ్రామంనకు సంబంధించిన కట్టడములు మరియు చెట్లు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంనను సరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూ సేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూల్

జిల్లా : **తూర్పు గోదావరి** మండలం : **కూనవరం** గ్రామం : **కొండరాజుపేట**

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం: కూనవరం | గ్రామం: కొండరాజుపేట

| వ. నెం. | సర్వే నెం. | భూ వివరములు | డోర్. నెం. | ప్లాటు నెం. | పట్టాదారుని యొక్క పేరు | ఇంటి స్వభావం | సరిహద్దులు తూ | ప | ఉ | ద | చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 8/2 | ప్రభుత్వ మెరక | 1-44A | 1 | గుజ్జ అంజమ్మ భర్త కమలేష్ | తాటాకుల ఇల్లు | సోడి దుర్గప్రసాద్ | ఖాళీ | యస్.కృష్ణ | ఖాళీ | .. |
| 2 | 8/19 | ప్రభుత్వ మెరక | 2-57 | 2 | సోడి దుర్గప్రసాద్ తండ్రి సుబ్బరావు | తాటాకుల ఇల్లు | జి రాజు | జి అంజమ్మ | ఖాళీ | ఖాళీ | .. |
| 3 | 8/2 | ప్రభుత్వ మెరక | 1-40 | 3 | సోడి కృష్ణ తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పందిరి (చావిటి మిద్దె)<br>బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | ఖాళీ | జి అంజమ్మ | మామిడి-1<br>పనస-1<br>జామ-6<br>సీతాఫలం-3<br>తాటి-3 |
| 4 | 8/19 | ప్రభుత్వ మెరక | 1-41 | 4 | గుజ్జ రాజులు తండ్రి ముత్తయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు<br>సిమెంటురేకుల రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల కోళ్ల షెడ్<br>మోటర్ బోర్ | రోడ్డు | సోడి దుర్గప్రసాద్ | ఖాళీ | రోడ్డు | మామిడి-5<br>సపోటా-1<br>కొబ్బరి-1<br>నిమ్మ-1<br>జామ-1<br>సీతాఫలం-1<br>చింత-1<br>వేప-1 |
| 5 | 7/1 | ప్రభుత్వ మెరక | 1-44/B | 9 | గుజ్జ శేషమ్మ భర్త శ్రీరాములు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>తాటాకుల వంటపాక<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | ఖాళీ | ఖాళీ | జామ-1<br>మామిడి-1<br>సీతాఫలం-1 |
| 6 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-38/1 | 10 | పాయం ఆదినారయణ తండ్రి పెద అప్పారావు | పెంకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | రోడ్డు | ఖాళీ | .. |
| 7 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-38 | 11 | పాయం రంగమ్మ భర్త పెద పాపారావు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల గోడౌన్<br>మోటర్ | రోడ్డు | ఖాళీ | పి. ఆదినారాయణ | జి కన్నయ్య | జామ-7<br>సీతాఫలం-3<br>దానిమ్మ-2<br>బత్తాయి-2<br>నిమ్మ-3<br>కొబ్బరి-2<br>మామిడి-8<br>వేప-2<br>బాదం-1 |
| 8 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-37<br>1-36 | 12 | గుజ్జ కన్నయ్య తండ్రి సాయిబు<br>గుజ్జ వెంకమ్మ భర్త సాయిబు | ఆర్‌సిసి రూఫ్,<br>సిమెంటు రేకుల రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంట పాక,<br>తాటాకుల పందిరి (పవిటి మిద్దె) | రోడ్డు | ఖాళీ | పి.రంగమ్మ | జి సత్యం | జామ-1<br>సీతాఫలం-1<br>చింత-1 |
| 9 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-35 | 13 | గుజ్జ సత్యం తండ్రి సాయిబు | సిమెంటు రేకుల రూఫ్,<br>తాటాకుల పందిరి,<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | జి.వెంకమ్మ | జి బుబమ్మ | మామిడి-1<br>కొబ్బరి-2<br>సీతాఫలం-1<br>జామ-1 |
| 10 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-34 | 14 | గుజ్జ బుబమ్మ భర్త బాబు | సిమెంటు రేకుల రూఫ్,<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | జి.సత్యం | రోడ్డు | జామ-1<br>సీతాఫలం-3<br>దానిమ్మ-1<br>చింత-1 |
| 11 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-31 | 15 | సోడి శాంతమ్మ భర్త ముద్దయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు,<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సోలర్ | ఖాళీ | ఖాళీ | ఖాళీ | .. |
| 12 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | .. | 16 | సోలర్ వాటర్ ట్యాంక్ | సోలార్ వాటర్ ట్యాంక్ | జి బుబమ్మ | యస్ శాంతమ్మ | ఖాళీ | ఖాళీ | .. |
| 13 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-29<br>1-30 | 17 | సోడి శాంతమ్మ భర్త రామయ్య<br>సోడి సమత తండ్రి భీమయ్య | సిమెంటు రేకుల రూఫ్,<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల పందిరి | పిసి రోడ్డు | ఖాళీ | రోడ్డు | యస్ లక్ష్మి | సీతాఫలం-2 |
| 14 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-28 | 18 | సోడి లక్ష్మి తండ్రి మల్లయ్య | పెంకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పిసి రోడ్డు | ఖాళీ | యస్.సమత | యమ్. కన్నయ్య | మామిడి-1<br>బత్తాయి-1<br>సీతాఫలం-3<br>జామ-2<br>కొబ్బరి-1 |
| 15 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-27A | 19 | సోడి కన్నరావు తండ్రి లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>మోటర్ బోర్ | రోడ్డు | యమ్ వెంకమ్మ | యస్.లక్ష్మి | యస్ మంగమ్మ | నిమ్మ-1<br>కొబ్బరి-1 |
| 16 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-27 | 20 | మడకం వెంకమ్మ తండ్రి కన్నయ్య | సిమెంటు రేకుల ఇల్లు | యస్ కన్నరావు | ఖాళీ | ఖాళీ | ఖాళీ | మామిడి-1<br>సీతాఫలం-1 |
| 17 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-24 | 21 | సోడి మంగమ్మ తండ్రి మల్లయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | యస్.కన్నారావు | యస్ నాగయ్య | కొబ్బరి-2<br>నిమ్మ-3<br>జామ-1<br>మామిడి-1 |
| 18 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-25 | 22 | సోడి లక్ష్మి భర్త నాగయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్<br>మలార్ షెడ్ | రోడ్డు | ఖాళీ | యస్.మంగమ్మ | ఖాళీ | .. |
| 19 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-22.<br>1-22/1<br>122/2 | 23 | సోడి కృష్ణ తండ్రి సీతయ్య<br>సోడి అజయ్ కుమార్ తండ్రి కృష్ణ<br>సోడి ఆనంద్ రావు తండ్రి కృష్ణ | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు<br>జి ఐ పొగాకు గోడౌన్<br>పెంకుటిల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల షెడ<br>మోటర్ బోర్ | ఖాళీ | యస్ ఆనంద్ రావు | ఖాళీ | ఖాళీ | జామ-2<br>దానిమ్మ-1<br>సీతాఫలం-2<br>సపోట-1<br>మామిడి-3<br>నిమ్మ-2<br>..<br>చింత-1<br>నేరేడు-1 |
| 20 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-23 | 24 | సోడి నారయణ తండ్రి మల్లయ్య | మంగలూరు పెంకుటిల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | యస్.రమేష్ | ఖాళీ | నిమ్మ-1<br>టేకు-1 |
| 21 | 8/13 | పోరంబోకు (ఇల్లు) | 1-46/1 | 25 | సోడి రమేష్ తండ్రి నారాయణ | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | యమ్.సౌభాగ్యరావు | ఖాళీ | .. |
| 22 | 8/12 | పోరంబోకు (ఇల్లు) | 1-26<br>1-26/1 | 26 | మైసా సౌభాగ్యరావు తండ్రి రాజారావు<br>మైసా మహేష్ తండ్రి సౌభాగ్యరావు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | పిసి రోడ్ | యస్ రమేష్ | చింత-1 |
| 23 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-32/1 | 27 | పాయం వీరబాబు తండ్రి శ్రీరాములు | ఆర్‌సిసి బిల్డింగ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | పి శ్రీరాములు | ఖాళీ | ఖాళీ | జామ-1<br>చింత-1 |
| 24 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-32 | 28 | పాయం శ్రీరాములు తండ్రి నాగయ్య | మంగలూరు పెంకుటిల్లు<br>సిమెంటు రేకుల రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>పొగాకు (గోడౌన్)<br>వంటపాక | పి వీరబాబు | రోడ్డు | పి.పద్మారాణి | రోడ్డు | కొబ్బరి-1<br>నిమ్మ-1, జామ 1 |
| 25 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-33 | 29 | పాయం పద్మరాణి భర్త కన్నయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | పి.శ్రీరాములు | యస్ లక్ష్మి | జామ-1<br>నిమ్మ-1,<br>సుబాబుల్ 3 |
| 26 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-47/1 | 30 | సోడి లక్ష్మి భర్త వీర భద్రం | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | పి.పద్మారాణి | పి.నాంచారి | .. |
| 27 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-47 | 31 | పాయం నాంచరమ్మ భర్త బజారు | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | యస్.నారాయణ | యస్ లక్ష్మి | మామిడి-1<br>జామ-3<br>సీతాఫలం-3<br>కొబ్బరి-2<br>నిమ్మ-1<br>సుబాబుల్-3 |
| 28 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | | 32 | సోడి వెంకటేశ్వర్లు తండ్రి నారాయణ | తాటాకుల రూఫ్ ఇల్లు<br>(సిమెంటు గోడలు)<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యస్ నారాయణ | పి.కాంతమ్మ | పి నాంచారమ్మ | కొబ్బరి-1<br>జామ-2<br>దానిమ్మ-1<br>సీతాఫలం-1 |
| 29 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-46 | 33 | సోడి నారాయణ తండ్రి రామయ్య | తాటాకుల రూఫ్ | యస్ వెంకటేశ్వర్లు | రోడ్డు | పి.కాంతమ్మ | పి నాంచారమ్మ | జామ-1<br>మామిడి-1<br>సీతాఫలం-2 |
| 30 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-45 | 34 | పాయం కాంతమ్మ భర్త కామయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>మోటర్‌బోర్ | ఖాళీ | రోడ్డు | జి.బాబు | యస్ నారాయణ | మామిడి-2,<br>జామ 4,<br>సపోటా-1<br>సీతాఫలం-2<br>కొబ్బరి-2<br>మునగ-1<br>నేరేడు-1 |
| 31 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-44 | 35 | గుజ్జ బాబు తండ్రి తమ్మయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పాక | ఖాళీ | రోడ్డు | యమ్.వెంకమ్మ | పి కాంతమ్మ | జామ-4<br>నిమ్మ-1<br>సీతాఫలం-1<br>మామిడి-1<br>చింత-1 |
| 32 | 8/3 | పోరంబోకు (ఇల్లు) | 1-42 | 36 | పాయం శ్రీరాములు తండ్రి కన్నయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్ వెంకమ్మ | రోడ్డు | ఖాళీ | ఖాళీ | చింత-1 |
| 33 | 8/19 | ప్రభుత్వ మెరక | 1-43 | 37 | మడివి వెంకమ్మ భర్త తమ్మయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | పి శ్రీరాములు | ఖాళీ | జి బాబు | చింత-1<br>జామాయిల్-1<br>సుబాబుల్-1 |
| 34 | 8/17 | ప్రభుత్వ మెరక | | 38 | రచ్చబండ | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీ | ఖాళీ | అంగన్‌వాడి | .. |
| 35 | 8/17 | ప్రభుత్వ మెరక | | 39 | అంగన్‌వాడి సెంటర్ | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | రచ్చబండ | వాటర్‌ట్యాంక్ | .. |
| 36 | 8/17 | ప్రభుత్వ మెరక | | 40 | వాటర్ ట్యాంక్ | | రోడ్డు | ఖాళీ | అంగన్‌వాడి సెంటర | యస్ బుచ్చయ్య | .. |
| 37 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-20 | 41 | సోడి బుచ్చయ్య తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>ఆర్‌సిసి రూఫ్ | రోడ్డు | ఖాళీ | వాటర్ ట్యాంక్ | పి రాజు | దానిమ్మ-1 |
| 38 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-19A<br>1-19/2<br>1-19. | 42 | పట్నాల సూర్య ప్రమీల భర్త వీర వెంకట సత్యనారాయణ<br>పట్నాల రాజేంద్రప్రసాద్ భర్త వీర వెంకట సత్యనారాయణ<br>పట్నాల మోహన్ కృష్ణ భర్త వీర వెంకట సత్యనారాయణ | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల ఇల్లు<br>పెంకుటిల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>మోటర్ | రోడ్డు | ఖాళీ | యస్.బుచ్చయ్య | యస్ రాంబాబు | జామ-4<br>కొబ్బరి-1<br>సీతాఫలం-4<br>..<br>.. |
| 39 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-18 | 43 | సోడి రాంబాబు తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>ప్రహరీ గోడ | రోడ్డు | ఖాళీ | పి.రాజేంద్రప్రసాద్ | యస్ నాగరాజు | సీతాఫలం-2 |
| 40 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-17/2<br>1-17/<br>1-17. | 44 | సోడి శ్యామలక్ష్మి భర్త నాగరాజు<br>సోడి ముత్తమ్మ భర్త రామయ్య<br>కట్టి రాజమ్మ భర్త లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | రోడ్డు | ఖాళీ | యస్. రాంబాబు | యస్ సీతయ్య | ద్రాక్ష-1<br>జామ-1<br>మామిడి-1<br>నిమ్మ-1<br>వేప-1<br>సీతాఫలం-1 |
| 41 | 15/10 | పోరంబోకు (ఇల్లు) | 1-17. | 45 | మోట్టుం సీతయ్య తండ్రి బ్రహ్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>ప్రహరీగోడ | రోడ్డు | ఖాళీ | క.రాజమ్మ | యమ్.శ్రీరామమూర్తి | మామిడి-1<br>జామ-1<br>వేప-1 |

5వ పేజీ తరువాయి...

# తాడికొండలో దీక్షాశిబిరంపై వైఎస్సార్సీ రౌడీమూకల రాళ్లదాడి దుర్మార్గం

## - వైఎస్సార్సీబంగాళాఖాతంలో నిమజ్జనం ఖాయం
## - టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడికొండలో తెదేపా దీక్షా శిబిరంలో వైకాపా రౌడీమూకల రాళ్లదాడి దుర్మార్గం అని వినాయక నిమజ్జనానికి వెళ్తూ దీక్షా శిబిరం దాడి చేయటానికి సిగ్గులేదా? అని ఎపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెదేపా కార్యకర్తలపై దాడి చేసి దేవుడిని నిమజ్జనం చేశారని,ప్రజలు త్వరలోనే వైకాపాను బంగాళాఖాతంలో నిమజ్జనం చేస్తారని అన్నారు. ఎమ్మెల్యేనంబూరు శంకరరావు అనుచరులే దాడికి పాల ్పడ్డారని అన్నారు.. దీనికి శంకరరావు బాధ్యత వహించాలని అన్నారు. దాఇచేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# చంద్రబాబు అరెస్టు తర్వాత.. జగన్‌కి ఎందుకు జ్వరం వచ్చింది

## - రానున్న రోజుల్లో మీరంతా ఊచలు లెక్కించక తప్పదు
## - పేరూరు రిలే దీక్షల్లో మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరికలు

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత వైసిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రామగిరి మండలం పేరూరులో రాప్తాడు నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలోరిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత కూడా దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబును అనవసరంగా అరెస్టు చేయించామన్న భయం వైసీపీ నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం జగన్‌కు ఏకంగా జ్వరం వచ్చిందని కామెంట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అంటూ పరిటాల సునీత ప్రశ్నించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో ఉన్నవారు చంద్రబాబు వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామంటూ సంఘీభావ నిరసనలు చేస్తుండటం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు. నాలుగేళ్లుగా చంద్రబాబుపై ఏం కేసు పెట్టాలో తెలియక చివరకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అంటూ అరెస్టులు చేశారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేరూరు జలాశయానికి నీరు ఇస్తానని ప్రగల్బాలు పలికారని, కానీ ఆయన చేసింది ఏమి లేదని సునీత అన్నారు. తాము గతంలో తీసుకొచ్చిన ప్రాజెక్టులను రద్దు చేసి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే సోదరులు చేసిన అక్రమాలపై ఖచ్చితంగా విచారణ జరుగుతుందన్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఆయన కచ్చితంగా బయటకు వస్తారని అప్పటి వరకు మన పోరాటం ఆప కూడదని పరిటాల సునీత సూచించారు.

# దేవుని సాక్షిగా చెబుతున్నా నిజాయితీ గెలుస్తుంది

## మీ దీక్షలకు ఫలితం వస్తుంది - టిడిపి నేతలకు సోదెమ్మ జోస్యం



**తిరుపతి,సెప్టెంబర్ 21 ప్రభాత వార్త ప్రతినిధి:** కుట్రలు, కక్షతో ఓర్వలేకుండా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసులు నిలబడవని, నిజాయితీ గెలుస్తుందని దేవుని సాక్షిగా చెబుతున్నానంటూ టిడిపి నాయకులకు సోదెమ్మ జోస్యం చెప్పింది. ఈ వినూత్నసంఘటన గురువారం ఉదయం తిరుపతి నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద తిరుపతి టిడిపి నేతలు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో భాగంగా దీక్షలో ఉన్న ఇన్‌ఛార్జి సుగుణమ్మ వద్దకు వచ్చిన సోదెమ్మ సోదిచెప్పి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. చంద్రబాబు ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని,త్వరలో విముక్తి కలగాలని దేవుళ్ళను ప్రార్థిస్తూ చేపట్టిన దీక్ష గురువారం కూడా కొనసాగింది. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలని, అవినీతి వైసిపి పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమని నాయకులు ఎం.సుగుణమ్మ, నరసింహయాదవ్, వి.పుష్పావతియాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, దంపూరి భాస్కర్, పులిగోరు మురళి, ఊకా విజయకుమార్, వట్టికుంట చిన్నబాబు. మహేవ్‌యాదవ్, బ్యాంకు శాంతమ్మ, కుమారమ్మ, ,కంకణాల రజినీకాంత్‌నాయుడు, బుల్లెట్‌రమణ తదితరులు పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లండన్‌లో మృతిచెందిన ప్రకాశంవాసి

## - జమ్మి సుబ్బారావు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు రావాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు



**యర్రగొండపాలెం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** య ర్రగొండపాలెం మండలంలోని అమానిగుడిపాడు గ్రామానికి చెందిన జమ్మిసుబ్బారావు యూకేలో గుండెపోటుతో మృతి చెందిన సంఘటన గురువారం తెలిసింది. ఎమ్మెస్సీ పూర్తి చేసిన సుబ్బారావు యూకేలోని కార్డిఫ్‌లో ఎం.యస్ చేయడానికి ఈనెల 7వ తేదిన అమానిగుడిపాడు నుంచి చెన్నై బయలుదేరి వెళ్లాడు. 8వ తేదిన చెన్నైలో లండన్ ఫ్లైట్ ఎక్కి కార్డిఫ్ చేరుకున్నాడు. 16వ తేదిన కళాశాలలో చేరేందుకు మెట్రోపాలిటిన్ యూనివర్శిటీకి అక్కడ పరిచయమైన స్నేహితులతో బస్సులో బయలు దేరాడు. కార్డిఫ్ యూనివర్శిటీకి చేరేందుకు రెండు బస్సులు మారాల్సి ఉంది. సుబ్బారావు రెండవ బస్సు ఎక్కటానికి సిద్ధమవుతున్న సమయంలో అస్వస్థతకు గురయ్యాడు. ఈ సమయంలో సమీపంలోని షాపులో షోడా తీసుకొని తాగి అక్కడే కుప్పకూలిపోయాడని ఆ విద్యార్ధి బంధువులకు తెలిపారు. ఈ సంఘటన జరిగిన తరువాత అక్కడి పోలీసులు ఇంటికి ఫోన్‌చేసి సమాచారం ఇవ్వడానికి ప్రయతి ్నంచారు. అయితే వాళ్లు ఇంగ్లీష్‌లో మాట్లాడుతుండటం వలన సుబ్బారావు తల్లిదండ్రులు జమ్మి శేఖర్, కోటమ్మలు ఏవో కంపెనీకాల్స్ అని వాటిని పట్టించుకోలేదు. బుధవారం కన్సల్టెన్స్ నుంచి సమాచారం అందుకున్న తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. వ్యవసాయంపై జీవించే ఆ కుటుంబం ఒక్కగానొక్క కుమారుడిని ఉన్నత చదువులు చదివించేందుకు సుబ్బారావును యూకేకు పంపారు. సుబ్బారావుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారు ఇక తమ కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లాడని తెలిసి వారు గుండెలవిసెలా విలపిస్తున్నారు. సుబ్బారావు మృతి అమానిగుడిపాడు గ్రామంలో విషాదాన్ని నింపింది.

# గణపయ్యకు శ్రీశైలం మల్లన్న పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రసాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న శ్రీశైలం దేవస్థానం ఈఓ లవన్న, బోర్డు సభ్యులు అధికారులు

**కాణిపాకం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సిద్ధి, బుద్ధి సమేత స్వామి,అమ్మవార్లకు శ్రీశైలం భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీశైలం దేవస్థానం తరపున ఆలయ ఈఓ లవన్న, బోర్డు సభ్యులు జగదీశ్వరరెడ్డి, విజయలక్ష్మి, అర్చకులు గురువారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమ ర్పించారు. వారికి ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, బోర్డు సభ్యులకు స్వామివారి దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన శ్రీశైలం ఆలయ ఈఓ లవన్న, బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బందిని దేవస్థానం సత్కరించారు.

# నేటి నుంచి సీమ మీదుగా పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైళ్ల నిర్వహణకు సంబంధించిన పనులు/కారణాలవల్ల ఈ నెల ఆఖరు వరకు పలు రైళ్లను రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. ఆర్కోణం-కడప-ఆర్కోణంల మధ్య తిరిగే ల మధ్య తిరిగే 06401/02 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులతోపాటు తిరుపతి నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07657 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 30 వరకు రద్దు చేశారు.

అలాగే హుబ్లీ నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 07658 ప్రత్యేక ఎక్స్‌ ప్రెస్ రైలును ఈ నెల 23 నుంచి అక్టోబర్ 1 వరకు రద్దు చేశామన్నారు.


| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 42 | 15/11 | ప్రభుత్వ మెరక | 1-16 | 46 | మోట్టుం శ్రీరామమూర్తి తండ్రి సీతయ్య | సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల రూఫ్ షెడ్<br>తాటాకుల పందిరి<br>ప్రహరిగోడ | రోడ్డు | ఖాళీ | యమ్.సీతయ్య | జి.మోహన్‌రావు | మామిడి-1<br>నిమ్మ-1 |
| 43 | 15/11 | ప్రభుత్వ మెరక | 1-15/1<br>1-15 | 47 | గుజ్జ వెంకటమ్మ భర్త తమ్మయ్య<br>గుజ్జ మోహన్ రావు తండ్రి తమ్మయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>జి. ఐ పొగాకు గోడౌన్<br>తాటాకుల ఓపెన్ షెడ్ | రోడ్డు | ఖాళీ | యమ్.శ్రీరామమూర్తి | జి.మోహన్‌రావు | మామిడి-1<br>జామ-1<br>సపోటా-1<br>మునగ-1<br>సీతాఫలం-3<br>కొబ్బరి-3<br>వేప-1<br>నేరేడు-1<br>ఉసిరి-1 |
| 44 | 15/11 | ప్రభుత్వ మెరక | 1-14/1<br>1-14. | 48 | గుజ్జ మోహన్ బాబు తండ్రి కన్నయ్య<br>గుజ్జ వెంకమ్మ భర్త కన్నయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | రోడ్డు | ఖాళీ | జి.మోహన్‌రావు | పి.విజయలక్ష్మి | జామ-2<br>మామిడి-1<br>సీతాఫలం-1<br>కొబ్బరి-2<br>ఖర్జూరం-1 |
| 45 | 15/11 | ప్రభుత్వ మెరక | 1-14/2 | 49 | పెట్టి విజయలక్ష్మి భర్త లక్ష్మణ్ | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల జనరల్ స్టోర్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | రోడ్డు | ఖాళీ | జి.వెంకమ్మ | వాటర్‌ట్యాంక్ | తాటి-1 |
| 46 | 15/11 | ప్రభుత్వ మెరక | | 50 | వాటర్ ట్యాంక్ | | రోడ్డు | ఖాళీ | పి.విజయలక్ష్మి | రోడ్డు | .. |
| 47 | 18/2 | ప్రభుత్వ మెరక | | 51 | గ్రేస్ చర్చి | సిమెంటు రేకుల ఇల్లు | యస్.ముత్తమ్మ | ఖాళీ | రోడ్డు | ఖాళీ | .. |
| 48 | 18/2 | ప్రభుత్వ మెరక | 1-13/A | 52 | సోడే కన్నయ్య తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | రోడ్డు | కె.ముత్తమ్మ | జామ-2<br>సీతాఫలం-1<br>నిమ్మ-2<br>కొబ్బరి-1<br>తాటి-1 |
| 49 | 18/2 | ప్రభుత్వ మెరక | 1-12. | 53 | కట్టం ముత్తమ్మ భర్త తమ్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | కె.పాపారావు | వర్రి | యస్.కన్నయ్య | యస్.దుర్గమ్మ | గానుగ-1 |
| 50 | 18/2 | ప్రభుత్వ మెరక | 1-12/1 | 54 | కట్టం పాపారావు తండ్రి తమ్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | కె.ముత్తయ్య | యస్.కన్నయ్య | యస్.దుర్గమ్మ | .. |
| 51 | 18/2 | ప్రభుత్వ మెరక | 1-11. | 55 | సోడె దుర్గమ్మ భర్త లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | రోడ్డు | ఖాళీ | కె.ముత్తమ్మ | యస్.సీతమ్మ | జామ-2<br>నిమ్మ-1<br>ఉసిరి-1 |
| 52 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-10. | 56 | సోడే సీతమ్మ భర్త సత్యం | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పాక | రోడ్డు | ఖాళీ | యస్.దుర్గమ్మ | యస్.భీమయ్య | జామ-3 |
| 53 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-9. | 57 | సోడే బాలరాజు తండ్రి శంకురు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.భీమమ్మ | ఖాళీ | యస్.సీతమ్మ | ఖాళీ | సీతాఫలం-4<br>మామిడి-4<br>జామ-2 |
| 54 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-9A | 58 | సోడే భీమమ్మ భర్త నాగరాజు | సిమెంటు రేకుల ఇల్లు<br>ఐహెచ్‌యస్‌యల్ బాత్‌రూమ్ | రోడ్డు | యస్.బాలరాజు | యస్.సీతమ్మ | యస్.తమ్మయ్య | జామ-1<br>వేప-1 |
| 55 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-8. | 59 | సోడే తమ్మయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు<br>ఐహెచ్‌యస్‌యల్ బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | రోడ్డు | ఖాళీ | యస్.భీమయ్య | యస్.వెంకటేశ్వర్లు | మామిడి-1<br>జామ-1 |
| 56 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-7. | 60 | సోడే వెంకటేశ్వర్లు తండ్రి వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | యస్.తమ్మయ్య | యస్.నాగమ్మ | మామిడి-1<br>జామ-2<br>నిమ్మ-1 |
| 57 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-6. | 61 | సోడే నాగమ్మ భర్త కన్నయ్య | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | రోడ్డు | ఖాళీ | యస్.వెంకటేశ్వర్లు | వర్రి | సీతాఫలం-3<br>కొబ్బరి-1<br>జామ-2<br>వేప -1 |
| 58 | 18/6 | ప్రభుత్వ మెరక | | 62 | వర్రి | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్డు | ఖాళీ | యస్.నాగులు | కె.రామారావు | .. |
| 59 | 18/6 | ప్రభుత్వ మెరక | 1-5. | 63 | కట్టి రామారావు తండ్రి తమ్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.ముత్తమ్మ | ఖాళీ | వర్రి | యస్.నారాయణ | జామ-1 |
| 60 | 18/6 | ప్రభుత్వ మెరక | 1-5A | 64 | సోడే ముత్తమ్మ భర్త వెంకటేశ్వర్లు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | యస్.రామారావు | ఖాళీ | యస్.రాము | .. |
| 61 | 18/6 | ప్రభుత్వ మెరక | 1-3. | 65 | సోడే నారాయణ తండ్రి నాగులు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.రాము | ఖాళీ | కె.రామారావు | యస్.వెంకమ్మ | నిమ్మ-1<br>జామ-4<br>తాటి-8 |
| 62 | 18/6 | ప్రభుత్వ మెరక | 1-4. | 66 | సోడే రాము తండ్రి వెంకటేశ్వర్లు | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | యస్.నారాయణ | యస్.ముత్తమ్మ | యస్.వెంకమ్మ | జామ-3<br>తాటి-1 |
| 63 | 25/6 | ప్రభుత్వ మెరక | 1-2. | 67 | సోడే వెంకమ్మ భర్త కృష్ణ | సిమెంటు రేకుల ఇల్లు<br>ఆర్‌సిసి బాత్‌రూమ్<br>తాటాకుల రూఫ్ షెడ్<br>మోటర్ బోర్ | రోడ్డు | ఖాళీ | యస్.నారాయణ | కె.ముత్తయ్య | మామిడి-1<br>జామ-1<br>నిమ్మ-1<br>సపోటా-2<br>సీతాఫలం-3<br>తాటి-1<br>చింత-1<br>గానుగ-1<br>వేప-1 |
| 64 | 25/6 | ప్రభుత్వ మెరక | 1-1 | 68 | కట్టం ముత్తయ్య తండ్రి తమ్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్డు | ఖాళీ | యస్.వెంకమ్మ | ఖాళీ | జామ-1<br>నిమ్మ-1 |
| 65 | 23/5 | ప్రభుత్వ మెరక | | 69 | స్వతంత్ర మహా సంఘం | ఆర్‌సిసి రూఫ్ | ఖాళీ | రోడ్డు | ఖాళీ | ఖాళీ | .. |
| 66 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-2/2 | 70 | నేరుడుమిల్లి వెంకట లక్ష్మి భర్త శ్రీనివాస్ | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | బి.నాగేశ్వరరావు | స్వతంత్ర మహా సంఘం | జామ-2<br>వేప-3 |
| 67 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-2.<br>2-2/1 | 71 | బొగ్గ నాగేశ్వర రావు తండ్రి రాజులు<br>బొగ్గ జయమ్మ తండ్రి రాజులు | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల షెడ్<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>తాటాకుల పశువుల పాక | ఖాళీ | రోడ్డు | ఖాళీ | యస్.వెంకటలక్ష్మి | జామ-2<br>మామిడి-3<br>నిమ్మ-1<br>చింత-1<br>వేప-1<br>జామ-1<br>మామిడి-1<br>సీతాఫలం-1 |
| 68 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-3. | 72 | సోడె రాము తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | ఖాళీ | రోడ్డు | బి.వెంకటేశ్వర్లు | బి.జయమ్మ | జామ-2<br>వేప-1 |
| 69 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-4 | 73 | ధనుసరి వెంకటేశ్వర్లు తండ్రి వీరస్వామి | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>ప్రహరిగోడ | ఖాళీ | రోడ్డు | యమ్.రామారావు | యస్.శ్రీను | సీతాఫలం-1<br>జామ-1 |
| 70 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-5. | 74 | మోట్టుం రామారావు తండ్రి సీతయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల ఓపెన్ షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>మరియు ప్రహరిగోడ | ఖాళీ | రోడ్డు | యమ్.కనకమ్మ | యమ్.వెంకటేశ్వర్లు | నిమ్మ-1 |
| 71 | 23/5 | ప్రభుత్వ మెరక | 2-80 | 75 | మడకం కనకమ్మ తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | యమ్‌పిపి స్కూల్ | యమ్.రామారావు | .. |
| 72 | 18/8 | ప్రభుత్వ మెరక | 1-9A | 76 | సోడె ముత్తమ్మ భర్త సంకురు | తాటాకుల ఇల్లు | యస్.భీమమ్మ | యస్.బాలరాజు | ఖాళీ | ఖాళీ | .. |
| 73 | 20/2 | పోరంబోకు ( ఇల్లు) | | 77 | యమ్ పిపి స్కూల్ | ఆర్‌సిసి రూఫ్<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>ప్రహరిగోడ | ఖాళీ | రోడ్డు | రోడ్డు | యమ్.కనకమ్మ | సీతాఫలం-5 |
| 74 | 20/3 | ప్రభుత్వ మెరక | 2-8/2 | 78 | సోడే బుచ్చయ్య తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.దుర్గయ్య | ఖాళీ | రోడ్డు | ఖాళీ | .. |
| 75 | 20/3 | ప్రభుత్వ మెరక | 2-9 | 79 | సోడే దుర్గయ్య తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | జి.కన్నయ్య | యస్.బుచ్చయ్య | రోడ్డు | ఖాళీ | .. |
| 76 | 20/3 | ప్రభుత్వ మెరక | 2-10. | 80 | గుజ్జ కన్నయ్య భర్త ముత్తయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యస్.దుర్గయ్య | రోడ్డు | బి.భద్రయ్య | .. |
| 77 | 20/3 | ప్రభుత్వ మెరక | 2-11 | 81 | పూనెం భద్రయ్య తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | ఖాళీ | బి.కన్నమ్మ | ఖాళీ | జామ-2<br>వేప-2 |
| 78 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-12. | 82 | సోడే నరసయ్య తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యస్.మల్లయ్య | ఖాళీ | రోడ్డు | జామ-2 |
| 79 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-12/2 | 83 | సోడెకన్నయ్య తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యమ్.శేషమ్మ | ఖాళీ | యస్.మల్లయ్య | సుబాబుల్-1 |
| 80 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-12/1 | 84 | సోడె మల్లయ్య తండ్రి చిన్నబ్బి | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.నర్సయ్య | యమ్.శేషమ్మ | యస్.కన్నయ్య | రోడ్డు | చింత-1 |
| 81 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-13/2<br>2-13/1 | 85 | మడకం మహేష్ తండ్రి సత్యం<br>మడకం శేషమ్మ భర్త సత్యం | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల ఇల్లు | యస్.మల్లయ్య | యమ్.వీరబాబు | యమ్.పెంటయ్య | రోడ్డు | జామ-4<br>నిమ్మ-1<br>తాటి-1<br>చింత-1 |
| 82 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-14. | 86 | మడకం పెంటయ్య తండ్రి పెద కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యమ్.చిన్నక్క | ఖాళీ | యస్.మహేష్ | జామ-1<br>తాటి-2 |
| 83 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-15. | 87 | మడకం చిన్నక్క భర్త వెంకయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.పెంటయ్య | యస్.రాజమ్మ | యమ్.లక్ష్మణరావు | యమ్.శేషమ్మ | మామిడి-1<br>జామ-1<br>తాటి-1 |
| 84 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-22/1 | 88 | మడకం లక్ష్మణ రావు తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు<br>బాత్‌రూమ్ | ఖాళీ | యమ్.రాజమ్మ | ఖాళీ | యమ్.చిన్నక్క | మామిడి-1 |
| 85 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-16 | 89 | మడకం రాజమ్మ భర్త పాపయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | యమ్.లక్ష్మణరావు | యమ్.బజారు | ఖాళీ | యమ్.కన్నయ్య | మామిడి-2 |
| 86 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-20. | 90 | మడకం కన్నయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్.చిన్నక్క | యస్.వెంకమ్మ | యమ్.రాజమ్మ | యమ్.మంగమ్మ | .. |
| 87 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-13. | 91 | మడకం మంగమ్మ భర్త ప్రభాకర్ | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | యమ్.నాగమ్మ | యమ్.చిన్నక్క | యమ్.వీరబాబు | .. |
| 88 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-17. | 92 | మడకం వీరబాబు తండ్రి సింగయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | రోడ్డు | కె.కన్నమ్మ | యమ్.మంగమ్మ | రోడ్డు | .. |
| 89 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-18. | 93 | కోమరం కన్నమ్మ భర్త భూపతి | పెంకుల ఇల్లు<br>సిమెంటు రేకుల రూఫ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్.వీరబాబు | రోడ్డు | యమ్.నాగమ్మ | రోడ్డు | మామిడి-1<br>దానిమ్మ-1<br>జామ-1 |
| 90 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-19. | 94 | మడకం సింగయ్య తండ్రి పిచ్చయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | యమ్.మంగమ్మ | రోడ్డు | యస్.వెంకమ్మ | కె.కన్నమ్మ | సీతాఫలం-1 |

6వ పేజీ తరువాయి...

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 22 సెప్టెంబర్, 2023







## శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో
# లడ్డుకప్రీతి గణపతిగా దర్శనం

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఆసీలమెట్టలో వేంచేసియున్న శ్రీ సంపత్ వినాయగర్ స్వామి వారకి వినాయకచవితి నవరాత్రి ఉత్సవంలు అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవములలో భాగంగా నాల్గవరోజు ఉదయం నాలుగు గంటలకు హోమం అభిషేకాములు ఆరుగంటలకు అలంకరణ మంగళహారతి ప్రసాదం స్వీకారం తదుపరి ఉభయదాతలుచే ప్రత్యేక అభిషేకాలు ఉదయం 7గంటల నుంచి 12గంటల వరకు అభిషేకం బకింగ్ లేని వారికి సర్వదర్శనం ఉదయం ఆరుగంటల నుంచి 12గంటల వరకు కలదు 12.30గంటల నుంచి నారాయణ సేవా రెండువేలమందికి భక్తులకు అన్నదానం జరుగుతుంది. సాయంకాలం విశేషాలంకారంతో లడ్డుకప్రతీ గణపతిగా దర్శనమిస్తారు అయిదు గంటలకు మంగళధ్వని ఆరుగంటలకు నృత్యకార్యక్రమం, సంపత్వినాయక స్వామికి వెయ్యిపద్దులతో సహస్రనామార్చన తదుపరి మంగళహారితి ప్రసాదస్వీకరం సర్వదర్శనము రాత్రి పదిగంటలు వరకు కలదు అనివ్యవస్థాపక ధర్మకర్త, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు టి ఎస్ చోళన్ తెలిపారు.

## రాజ్యసభ, కౌన్సిళ్లలో
# మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

### మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో విజయసాయి రెడ్డి విజ్ఞప్తి



విశాఖపట్నం, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త ప్రతినిధి

రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండళ్లలో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ కలి ్పంచాలని వైఎస్సార్సీపి సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజఇప్తి చేశారు. రాజ్యసభలో గురువారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఈ బిల్లుకు విస్పష్టంగా మద్ధతు తెలుపుతోందన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండల్లలో మహిళల రిజర్వేషన్‌ను విస్మరించడం తగదని అన్నారు. రాజ్యసభ, శాసన మండలిల్లో మిగతా 11లో

# వైవి సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నగర మేయర్





విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

యాదవ కుల సంక్షేమ సంఘానికి అరెకరం స్థలం కేటాయించినందుకు సహకరించిన ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డికి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి యాదవ కులాలనికి చెందిన కార్పొరేటర్లు, పలు యాదవ కుల సంఘాల సభ్యులు ప్రభుత్వ అతిధి గృహంలో గురువారం కృతజ్ఞతలు తెలియజేస్తూ సాల్వతో సత్కరించారు ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి యాదవుల సంక్షేమ భవనం నిర్మించుకునేందుకు స్థలం లేనందున స్థలం ఏర్పాటు చేయాలని ఆర్జీ సమర్పించిన వెంటనే క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించి ఎండాడ వద్ద అరెకరం స్థలం కేటాయించారని స్థలం కేటాయింపు కొరకు వైవి సుబ్బారెడ్డి సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు వైవి సుబ్బారెడ్డి యాదవ కులానికి చెందిన కార్పొరేటర్లు, యాదవ కుల సంఘాల పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. యాదవకులం వైఎస్సార్ పార్టీకి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందన్నారు.

# టావర్-సి అపార్ట్‌మెంట్ నందు అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు







విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక సీతమ్మధార ఎమ్‌జి హాస్పిటల్ వెనుక గల టవర్-సి-అపార్ట్‌మెంట్ నందు 4వ వార్షికోత్సవ వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి విగ్రహమునకు 1రూపాయి నోట్లు 10రూపాయలు నోట్లు మరియు20రూపాయల నోట్లతో అందంగా అలంకరించారు. అలాగే ఈ వేడుకలలో భాగంగా చిన్నారులకు వినాయకుని గురించి వ్యాసరచన పెయింటింగ్ పోటీలు పాటలు పోటీలు, వినాయకుని ప్రతిమల తయారీ పోటీలను నిర్వహించడమైనది విజేతలైన చిన్నారులకు బహుమతుల ప్రధాన కమిటీ వారు చేశారు. అలాగే పూజలలో భాగంగా మహిళలకు కుంకుమ పూజ, దీపారాధన, గరిక పూజ లక్ష్మీగణపతి హోమం అన్నసంతర్పణకార్యక్రమం చివరిగా లడ్డు వేలం, కరెన్సీ వేలం నిర్వమించారు. తదుపరి స్వామి వారిని సాగర తీరాన నిమజ్జన కార్యక్రమం నిర్వహించామని అపార్ ్మఎంట్ కల్చరల్ కమిటీ తెలియజేశారు.

## నేడు విశాఖ రూరల్ మండల స్థాయి
# జగనన్నకు చెబుదాం కార్యక్రమం

### ఉన్నతాధికారులందరూ తప్పక హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ప్రజా సమస్యల సరిష్కారానికి నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈనెల 22న శుక్రవారం విశాఖ రూరల్ మండలం లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికారుజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి పోతునమల్లయ్యపాలెం అవంతి ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిలో భాగంగా ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటల నుంచి విశిఖ రురల్ మండలం పోతునమల్ ్లయ్యపాలెం అవంతి ఫంక్షన్ హాల్ నందు జగనన్నకు చెబుదాం మిగతా 11లో

# ప్రధాన గెడ్డలోని పూడికలు తొలగించండి

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



11లో

# డిఎంఎసి సమావేశంలో 44 మందికి అక్రిడేషన్లు

### జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 278 మందికి అక్రిడేషన్లు మంజూరు : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో కొత్తగా 44 మంది విలేకరులకుప్రెస్ అక్రిడేషన్ మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ మిగతా 11లో

## కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌పై
# సీబీఐ కేసు నమోదు

### నకిలీ సర్టిఫికేట్లతో విద్యార్థులకు ప్రవేశం




11లో

# 2024 సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి

### గాజువాక వైకాపా ఇన్‌చార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి





11లో

# పిఆర్ఓగా ప్రసాద్



విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా పిఆర్ఓగా (ఓఎస్)గా సత్యప్రసాద్‌ను నియమితులయ్యారు. సత్య ప్రసాద్ గురువారం బాధ్యతలను జిల్లా పౌర సంబంధాలు, సమాచారశాఖలో చేపట్టారు. ఈసందర్భంగా జిల్లాలో పలువురు పాత్రి కేయులు అభినందనలు తెలియజేశారు.

# ప్రతి వార్డు అభివృద్ధి చేస్తాం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

నగరంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రెండువ జోన్ 11వ వార్డు పరిధిలోని అన్నా నగర్‌లో సుమారు రూ. 45.3లక్షల వ్యయంతో సీసీ రోడ్లు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డును ఆదర్శంగా తీసుకొని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఇప్పటికే కొట్లాది రూపాయలు వెచ్చించి నగరంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేసామన్నారు. అన్నా మిగతా 11లో

## మత్స్యకార కుటుంబానికి రూ.1,65,000
# పరిహారం అందజేసిన వాసుపల్లి జానకిరామ్



11లో

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో
# యువత చురుకుగా పాల్గొనాలి

### గాజువాక వైకాపా ఇన్‌చార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి



11లో

## ఎమ్మెల్యేగారు.. అక్రమార్కుల్ని ప్రోత్సహించడం తగదు!

**ఆదివాసీ జెఎసి రాష్ట్ర వైస్‌చైర్మన్, కార్యదర్శి, జిల్లా కన్వీనర్ హితవు**



కొయ్యూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త

అక్రమార్కుల్ని ప్రోత్సహించడం ఎమ్మెల్యేభాగ్యలక్ష్మికి తగదని ఆదివాసీజెఎసి రాష్ట్రవైస్‌చైర్మన్ మొట్టదంరాజుబాబు, కార్యదర్శి సానియ గంగరాజు, జిల్లా కన్వీనర్ రామారావుదొర హితవుపలికారు. గురువారం స్థానిక విలేకరులకు పంపించిన ఒకప్రకటనలో ఇలా ఎద్దేవాచేసారు. అనకాపల్లిజిల్లా, రోలుగుంటమండలం, ఛటర్జీపురం గ్రామానికిచెందిన గిరిజనులకు, జెడ్పీటిసి వారానూకరాజుకు జరిగిన ఘర్షణలో వారానూకరాజు బృందానికి గాయాలైన విషయం తెలిసిందేనన్నారు. ఈ నేపధ్యంలో వారానూకరాజును పరామర్శించిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అండగా ఉంటానంటూ హామీఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. గతకొంతకాలంగా ఛటర్జీపురం గ్రామస్థులకు, జెడ్పీటిసి నూకరాజుకు మధ్య గొడవలు జరుగుతున్నా, ఏనాడూ ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు. ఒక్క ఛటర్జీపురంలోనేకాక కొయ్యూరుమండలంలోనే చాలాగ్రామాల్లో జెడ్పీటిసి నూకరాజు భూములను ఆక్రమిస్తున్నాడని, భూఅక్రమదారులకు అండగా ఉంటున్నాడని, మీడియా, సోషల్‌మీడియాల్లో కథనాలు వస్తున్నాసరే తన ముఖ్యఅనుచరుడుగా ఉన్నందువల్ల జెడ్పీటిసి నూకరాజును ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఏనాడూ మందలించలేదన్నారు. దీనితో వారానూకరాజు ఆగడాలు మరింత పెరిగిపోయాయన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా ఆదివాసీలు భూమికోసమే పోరాటం చేస్తారని, ఆ పోరాటంలో ఆదివాసీలు చావడానికైనా, చంపడానికైనా సిద్ధపడతారని అన్నారు. ఇప్పటికైనా నూకరాజు తన బుద్ధి మార్చుకోవాలని, జెడ్పీచైర్‌పర్సన్‌గా ఉన్నప్పటినుండి ఎంపి, ఎమ్మెల్యేలను, అధికారులను మంచిచేసుకుని భూబకాసురుడుగా మారాడన్నారు. ఇలాంటివారికి ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాని ప్రోత్సహించకుండా ఉంటేమంచిదని వారు పాడేరుఎమ్మెల్యేభాగ్యలక్ష్మికి హితవుపలికారు.

## రాష్ట్రంలో రాక్షసపాలన.. చంద్రబాబుకు ప్రాణహాని

**కొయ్యూరు మండల టిడిపి నేతల ఆవేదన**



కొయ్యూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త

ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోందని, టిడిపిఅధినేత చంద్రబాబుపై అక్రమకేసులు పెట్టడమేకాకుండా, బెయిల్ మంజూరుచేయకుండా, కోర్టులు వాయిదాలు, వాయిదాలువేయడం చూస్తుంటే చంద్రబాబుకు ప్రాణహాని ఉందేమోనన్న అనుమానం కలుగుతోందని మండలటిడిపి అధ్యక్షులు గొలిసింగిసత్యనారాయణ, నేతలు కొర్రురామమూర్తి, వై.వరహాలబాబు, పోటుకూరిసన్యాసిరావు, కొర్రుపుల్లయ్య ఒకప్రకటనలో ఆవేదన వ్యక్తంచేసారు. వైసిపిఅధినేత జగన్ పాలనలో ప్రజాస్వామ్యం కరువైందని, చంద్రబాబును ప్రత్యక్షంగా ఎదుర్కోలేక ఇటువంటి తప్పుడు కేసులు బనాయించి రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారని టిడిపి నేతలు ఆరోపించారు. ఎటువంటి సాక్ష్యంలేకుండా చంద్రబాబును జైల్లో పెట్టడంపై యావత్‌దేశమే ముక్తకంఠంతో ఖండిస్తున్నా వైసిపిసర్కారు పట్టనట్టు వ్యవహరిస్తోందన్నారు. దర్యాప్తుసంస్థలు కూడా సిఎంజగన్‌కు తొత్తుగా వ్యవహరిస్తున్నాయన్నారు. బయట దొంగలు తిరుగుతుంటే, జైళ్లల్లో నిజాయితీపరులు ఉండటం ఈ సర్కారులో ప్రత్యేకతగా మారిందన్నారు. ఏదిఏమైనా ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపిగట్టిబుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారని టిడిపినేతలు ధీమావ్యక్తంచేసారు.

## రేపు కించిలిలో సిపిఐ మండలసమితి సమావేశం

**మండల సిపిఐ కార్యదర్శి ఇరువాడ దేవుడు, వియ్యపు నానాజి**



కొయ్యూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త

ఈనెల23న మండలంలోని కించిలిలో సిపిఐ మండలసమితి సమావేశం నిర్వహించనున్నట్టు సిపిఐ మండలకార్యదర్శి ఇరువాడదేవుడు, నేత వియ్యపునానాజి ఒకప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా సిపిఐ రాష్ట్రసహాయకార్యదర్శి జెవిసత్యనారాయణమూర్తి, అల్లూరిజిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ, రాష్ట్రకార్యవర్గసభ్యులు, అనకాపల్లిజిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పాల్గొననున్నట్టు వారు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలనేతలు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాల్గొనాలని వారు కోరారు.

## జెడ్పీటిసి నూకరాజును పరామర్శించిన వైసిపి నేతలు



కొయ్యూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త

భూవివాదంలో నెలకొన్న ఘర్షణలో తీవ్రంగా గాయడి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికితనస పొందుతున్న జెడ్పీటిసి వారానూకరాజును గురువారం మండలానికి చెందిన పలువురు వైసిపిప్రజాప్రతినిధులు, నేతలు పరామర్శించారు. ఆరోగ్యస్థితిపై, అందుతున్న చికిత్స పై ఆరాతీసారు. ఈ కార్యక్రమంలో నేతలు చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, జిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబర్ రేమెలగంగాధర్, కినపర్తి సర్పంచ్ రేమెలశ్రీను, ఎం.మాకవరం సర్పంచ్‌భర్త కోడారాజు, నల్లగొండసర్పంచ్ జంపా రాజకుమారి, వైసిపినేతలు మహేష్, బకులూరు ఉపసర్పంచ్, పలువురునేతలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## జనసేన పార్టీలో పలువురి చేరిక



పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

జనసేనపార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన సుమారు 20మంది యువకులు పార్టీలో చేరినట్లు జనసేన పార్టీ రాష్ట్రసీనియర్ నాయకులు ఆపార్టీ రధసారధి గెద్దంబుజ్జి అన్నారు. గురువారం గెద్దంబుజ్జి ఆధ్వర్యంలో నక్కపల్లి డిఎల్‌పురం గ్రామానికి చెందిన ప్రజాసేవా సంఘం మత్స్యకారయువత జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ గెద్దంబుజ్జి పార్టీచిహ్నంగల కండువాలను వేసి పార్టీలోనికి సాధరంగా ఆహ్వానించారు. ఇంకా ప్రజాసేవా సంఘం మత్స్యకారయువత సుమారుగా మరో 40మంది జనసేనపార్టీలో చేరనున్నట్లు బంగారి, పవన్‌కుమార్, రాంబాబు, సింహాద్రి తదితరులు తెలిపారు. జనసేనపార్టీ కార్యకర్తలకు ఆపార్టీ కష్టకాలంలో కూడా అండగా ఉంటుందని గెద్దంబుజ్జి తెలియచేసారు. ఈకార్యక్రమంలో నాయకులు జగ్గన్నదొర, నల్లలరత్నాజీ, చరణ్, శివ, సతీష్, నాని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హోంమంత్రి దృష్టికి అల్లూరి జిల్లా మాదిగల సమస్యలు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్నటువంటి మాదిగ కులస్థులు ఓటు హక్కుగా ఉంటున్నారని కనీసం ఎస్సీలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే రాయితీలు వారి లేవని ఇన్‌పామ్ ఇంటర్నేషనల్ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రెసిడెంట్ వేమగిరి ముసిలిబాబు ( ముసలయ్య) తమ ప్రతినిధులుతో కలిసి కొవ్వూరులో హోంమంత్రి తానేటి వనిత ఆమె నివాసంలో కలిసిఅర్జీని ఇచ్చి వివరించామని ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ముసిలిబాబు అన్నారు. ఈకార్యక్రమంలో ముసిలిబాబుతో ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండు పిహెచ్‌సిలను అడిషినల్ డిఎం అండ్ హెచ్‌ఓ ఆకస్మిక తనిఖీలు

**(మందులు కొరత.. వైద్య సమస్యలు ఆరా..)**



రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడిషినల్ డియంఅండ్‌హెచ్‌ఓ డా.జి. ప్రకాశం గురువారం రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి, రాజవొమ్మంగి పిహెచ్‌సిలను ఆకస్మిక తనికీలను నిర్వహించారు, జెడ్డంగి పిహెచ్‌సిలో ఓపి, ల్యాబ్ రూమ్, లేబర్‌రూమ్ (డెలవరీ చేసే గది), వాక్సిన్ గది, రోగుల వార్డులు పరిశీలించారు. డెలవరీ గదిలో గ్రీజర్ (వేడినీటి ) ఏర్పాటు చేయించాలని డా.సుజికి సూచించారు. ప్రతీ ఒక్కరి విధులు వారి రికార్డులను చూసారు. స్టాఫ్‌నర్స్ కొరత, అంబులెన్స్ మరమ్మత్తులకు తీసుకుని వెళ్ళారని, లోదొడ్డి సచివాలయ యం.యల్.హెచ్.పికి మందులు రావడం లేదని అడిషినల్ దృష్టికి డా.సుజి, డా.యామిని ప్రియ సమస్యలను తెలిపారు. సమస్యలను ఐటిడిఏ పిఒకు తెలుపుతామన్నారు. లాగరాయి పిహెచ్‌సిలో ఉంటే రెండో వైద్యాధికారిణిని డిప్యూటేషన్ వేయడం వలన ఒకే వైద్యాధికారితో ఉన్నారని వైసిపి నేత బొద్దు వెంకటరమణ అడిషినల్ దృష్టికి తెచ్చారు. అనంతరం అడిషినల్ డియం.అండ్ హెచ్‌ఓ డా.జి.ప్రకాశం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తానుఇటీవల వచ్చానని అన్నారు. మందులు, సిబ్బంది కొరత వంటి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. 19 పిహెచ్‌సిల్లో 38 మంది వైద్యులకు ఇద్దరు కొరత ఉందన్నారు. యం.యల్.హెచ్.పిలు 78 మందికి 77 మంది ఉన్నారని వివరించారు. తదుపరి రాజవొమ్మంగి పిహెచ్‌సిలో అన్ని విభాగాలను తనిఖీ చేసారు. వైద్యులు డా.లిఖిత, డా.ఉష్శ్రీ, లాగరాయి డా.రవీంద్రల ను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసరమైతే తమకు తెలిపి సెలవుపై వెళ్ళవచ్చునని సూచించారు. బెర్త్‌వెయింటింగ్ హాలును చూసారు. రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డా.సుజి, డా.యామిని ప్రియ, డా.లిఖిత, డా.ఉష్శ్రీ, డా.రవీంద్ర, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, యం.టి.యస్.పి.సోమరాజురెడ్డి, పి.సత్యనారాయణ, యం.నాగేశ్వరరావు, వి.దుర్గ, కె.భవాని, కె.శ్యామూల్, శిరీష, రమణ పాల్గొన్నారు.

## తిప్పల దేవన్‌రెడ్డికు మద్దతుగా గాజువాక ప్రజలు.......!

**రియల్ హిరో ఎమ్మెల్యే నాగిరెడ్డి అడుగుజాడలలో తనయుడు దేవన్ రెడ్డి -నిత్యం ప్రజలతో మమేకం -కష్టాలలో చేదోడు వాదోడుగా -భవిష్యత్ ఎమ్మెల్యే దేవన్ అంటూ ప్రజలు నీరాజనాలు**

గాజువాక, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

2019 అసెంబ్లీ ఎన్నికలలో సినీహిరో జనసేనాని పవన్‌కళ్యాణ్‌ను మట్టి కరిపించి సంచలన విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టిన రియల్ హిరో తిప్పల నాగిరెడ్డి తనయుడు యువనాయకుడు, గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి రాజకీయంగా దూసుకుపోతూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తిస్తున్నాడు. సి.యం. జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తిగా ప్రజా సేవా, పార్టీ కార్యక్రమాలతో నిత్యం ప్రజలతో మమేకమవుతూ....గడప గడపను తడుతూ....నేనున్నానంటూ భరోషా ఇస్తూ ....కష్టాలలో చేదోడు వాదోడుగా ఉంటూ, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్నాడు. తండ్రి ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆదేశాల మేరకు, అధిష్టానం చొరవతో గత పాలకులు నిర్లక్ష్యంతో వెనుకబడ్డ గాజువాకను అభివృద్దిపథంలో నడుపిస్తు ప్రజా మన్ననలను అందుకుంటున్నారు. గాజువాకలో తిష్ట వేసిన అనేక దీర్ఘకాలికి సమస్యలకు పరిష్కారానికి చొరవచూపుతూ వేల కోట్ల ప్రభుత్వ నిధులతో వార్డుల అభివృద్ధికి, మెరుగైన ప్రజాజీవనానికి పునాధులు వేస్తు ప్రజల నీరాజనాలు అందుకుంటున్నారు. సుమారు 3లక్షలపై చిలుకు జనభా ఉంటున్న గాజువాకలో హౌస్ కమిటీ సమస్య, గంగవరం ఆదాని పోర్టు కార్మికుల సమస్య, ఉక్కు నిర్వాసితుల, ఉక్కు ప్రవేటీకరణ, ఫార్మాసిటీ, ఎపిఐసిసి, గంగవరం జట్టీ సమస్యల పరిష్కారంతోపాటు, కాలుష్యరహిత నియోజకవర్గంగా, మౌళిక సదుపాయాల కల్పనలలో తనదైనశైలిలో ముద్రవేస్తున్నాడు. అభివృద్ధి పథంలో ముందుకు పోతూ గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న తీరుపై గాజువాక ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. దీనిపై గాజువాక వార్త ప్రతినిధితో ముచ్చటిస్తూ దేవన్ మాటలలో....ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తన కుటుంబం రాజకీయాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సేవలో దశాబ్దాలుగా ఉందని అన్నారు. గాజువాకలో ప్రతీ కుటుంబంతో సాన్నిహిత్యం ఉందని, తమ కుటుంబం విశ్వానీయతకు మారుపేరని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం మమేకం అవుతున్నామని అన్నారు. 73సం.వయస్సులో కూడా తన తండ్రి నిరంతరం గాజువాక ప్రజల అభివృద్ధిని అకాంక్షించడమే గాజువాక ప్రజలు తమపై చూపుతున్న ఆదరణకు కారణమని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టు బడి తన కుటుంబంపై ప్రజలకు ఉన్న నమ్మకమే రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలుపుకు బాటలు వేస్తుందని తిప్పల దేవన్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ప్రతి పక్షాలు కలిసి పోటీచేసిన, విడివిడిగా పోటీ చేసిన వైకాపా విజయాన్ని ఆపలేరని, మళ్ళీ సి.యం.గా జగన్‌మోహన్‌రెడ్డే నని ఘంటాపదంగా చెప్పారు. ప్రజల దీవేనెలలతో, దేవుడు ఆశిస్సులతో సి.యం. జగన్‌మోహన్‌రెడ్డి అండతో తప్పకుండా గాజువాక వైకాపా ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమని, గాజువాక ప్రజలకు సేవ చేసే భాగ్యం దేవుడు తప్పక కల్గిస్తాడనే నమ్మకం ఉందని, అత్యధిక మెజార్టీతో అసెంబ్లీలో అడుగు పెడతానని దేవన్ ధీమా వ్యక్తం చేసారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సత్యవరంలో రైతు రిలే నిరాహారదీక్ష



పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో గురువారం రైతురిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టారు. టిడిపిరాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాలమేరకు పాయకరావుపేట నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు కంకిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈదీక్షలు చేపట్టారు. పెదిరెడ్డిచిట్టిబాబు, పెదిరెడ్డిశ్రీను, ఏనుగుచిన్న. పెదిరెడ్డిశ్రీ రాములు, పద్దు, చిక్కాలశ్రీను, గిరిధర్, గోవిందరెడ్డి, సురేష్‌రెడ్డి, కురందాసుశివ, రమాకుమారి, కాశీవిశ్వనాధం, వేములపూడి అప్పారావు, బోడపాటిశ్రీను, సూర్యభాస్కరచౌదరి, పల్లావిలియంకేరి, గంపలచినరాజు, ఎంపిటిసి చినబాబు, కట్టాశ్రీను, లెక్కలగోవిందు, బొలిశెట్టిఅప్పారావు, దొరబాబు తదితరులు ఉన్నారు.

## డైరీఫారంలో లబ్ధిచేకూర్చే అనేక అంశాలపై శ్రీప్రకాష్‌లో అభ్యుదయ పాడిరైతులకు అవగాహన



పాయకరావుపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌పశుసంవర్ధకశాఖ సంచాలకులు జాతీయపశుగణ మిషన్ నిదులతో రాష్ట్రంలో ఉన్న అభ్యుదయ పాడిరైతులకు శ్రీప్రకాష్ విద్యాసంస్థలనందు ఉన్న చిట్టూరి ఆగ్రో, లాక్టేటింగ్‌పుడ్సు డైరీఫారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట క్షేత్రసందర్శనకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడివిశాఖపట్నం జిల్లానందు గల వివిధ మండలాలనుండి 44మంది అభ్యుదయపాడిరైతులు ఈకార్యక్రమానికి హాజరై డైరీఫారంలో లబ్ధిచేకూర్చే అనేక అంశాలను వివరించారు. తక్కువ ఖర్చుతో సమతుల్యమేత తయారీ విధానం పేడతో సేంద్రీయ ఎరువు తయారీ అలాగే గోబర్‌గ్యాస్ తయారీ, వివిధ పశుగ్రాసాలసాగు, అధికదిగుబడి ఇచ్చే వివిధ స్వదేశీ, విదేశీ గోజాతులు మొదలైనవి వీక్షించారు. చిట్టూరి ఆగ్రో, లాక్టేటింగ్‌పుడ్సు అలాగే శ్రీప్రకాష్ విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు రైతుల సందేహాలను నివృత్తి చేసారు. ఈకార్యక్రమానికి సంయుక్తసంచాలకులు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డాక్టర్ డిరామకృష్ణ క్షేత్రస్థాయి సిబ్బంది సహాయంతో రైతులను ఎంపికచేయగా అదనపు సంచాలకులు డాక్టర్ వైసింహాచలం జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు. ప్రాంతీయ పశుసంవర్ధక శిక్షణాకేంద్రం, విశాఖపట్నం సహాయ సంచాలకులు డాక్టర్ పిరాజగోపాల్ రైతులను సమన్వయం చేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేసారు.

## ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ నేషనల్ కో-ఆర్డినేటర్ సభ్యుడుగా రామారావు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కోఆర్డినేటర్ సభ్యులుగా అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ సర్పంచ్, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఎన్నికైనారు. ఈనెల 19, 20, 21 తేదీల్లో తమిళనాడు రాష్ట్రం నమక్కల్ జిల్లా కేంద్రంలో చైర్మన్ డా.మిడియం బాబూరావు అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. 19 రాష్ట్రాల నుండి ఆదివాసీ ప్రతినిధులు ఈసమావేశాలకు హాజరుకావడం జరిగింది. నూతన నేషనల్ కోఆర్డినేషన్ చైర్మన్‌గా జితేంద్రచౌదరి, 67 మంది కమిటీ సభ్యులుగా ఎన్నిక అయ్యారు. ఈకమిటీలో మనరాష్ట్రానికి ఐదుగురు ఎన్నిక కాగా వారిలో రామారావు ఒకరు కావడం విశేషం. కమిటీలో అతి చిన్న వయస్సు గల వారిలో రామారావు ప్రథముడుగా చెప్పవచ్చు. నేషనల్ కోఆర్డినేటర్ సభ్యులుగా ఎంపికయిన రామారావుకు రాజవొమ్మంగి మండల సర్పంచులు కుంజం జగన్నాధం, కోండ్ల సూరిబాబు, సిఐటియు నాయకులు పుట్టా రామరాజు, కె.వెంకటలక్ష్మి, చిన్న కుమారి, పలువురు రామారావుకు అభినందనలు తెలిపారు.

## గిరిజన మైనర్ బాలిక అదృశ్యంపై ఫిర్యాదు : కేసు నమోదు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ కాలనీ గ్రామానికి చెందిన గోకూరి దుర్గాభవాని (16)సం. అనే గిరిజన మైనర్ బాలిక ఈనెల 19 తేదీ మద్యాహ్నం మూడు గంటలు సమయంలో బహిర్భూమికి అని చెప్పి వెళ్ళి ఇంటికి రాలేదని అమ్మమ్మ మాడెం లక్ష్మి గురువారం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌కు పిర్యాదు చేసినట్లు ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపారు. ఎస్ఐ పిర్యాదులో తెలిపిన అంశాలు ఇలా ఉన్నాయి. దుర్గాభవాని తల్లి కువైట్ ఉంటుందని, దుర్గాభవాని తొమ్మిదోతరగతి వరకూ చదివి మానివేయడంతో ఈనెల 16 తేదీన అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో చేరమని చెప్పానని అమ్మమ్మ లక్ష్మి పిర్యాదులో వివరించారు. 19 తేదీ నుండి కన్పించడం లేదని గ్రామానికి చెందిన ఓ యువకుడుపై అనుమానం ఉన్నట్లు పిర్యాదులో వెల్లడించినట్లు ఎస్ఐ అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి : మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు (కేబుల్ మూర్తి) అన్నారు. మండలంలో 19 పంచాయతీలో పంచాయతీ ఇన్‌చార్జులు, సెక్రటరీలను నియస్తున్నామన్నారు. మండలంలో మొట్టమొదటిగా జనసేన జెడ్డంగి పంచాయతీ ఇన్‌చార్జిగా గణజాల దుర్గాప్రసాద్, సెక్రటరీగా వడుగుల శ్రీనివాస్‌ను నియమించామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో జనసేన యూత్ అధ్యక్షులు కొచ్చా లోకేష్, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో రక్తహీనత నివారణ : సిడిపిఓ ఎల్.దేవమణి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

పోషకాహారం తీసుకోవడం వలనే మాతా, శిశు సంరక్షణతో బాటు రక్తహీనత నివారించవచ్చునని రాజవొమ్మంగి సిడిపిఓ యల్ దేవమణి అన్నారు. అల్లూరిజిల్లా రంపచోడవరం డివవిజన్ రాజవొమ్మంగి అంగన్‌వాడీ కేంద్రం..4లో గురువారం పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమం సెక్టార్ సూపర్‌వైజర్ పుల్లి అరుణలత అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ ఆకుకూరలు, పప్పుదినుసులుల్లో పోషక విలువలు ఉంటాయని వాటిని ఆహారంగా తీసుకోవడం వలన రక్తహీనతను నివారించవచ్చునని అన్నారు, రాజవొమ్మంగి ప్రధాన వీధులుగుండా పౌష్టికాహార మాసోత్సవ ర్యాలీని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా ఇంటివద్ధకే వచ్చి ఇస్తున్న గ్రుడ్లు, పాలు, వైయస్.ఆర్ కిట్లులో పోషక వస్తువులను క్రమ పద్ధతిలో రోజువారీ ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. గర్భవతులు, బాలింతలు ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రివెళ్ళి వైద్యసేవలను పొందాలని సిడిపిఓ అవగాహనలో వివరించారు. వర్కర్లు కలింకోట వెంకటలక్ష్మి, చిన్ని కుమారి, నూకరత్నం, రమణి, సుందరమ్మ, రాజేశ్వరి, నర్సివేణి, గౌరీపార్వతి, గడ్డమ్మ, వరలక్ష్మి, వీరలక్ష్మి, ఎర్రయ్యమ్మ, పి.లక్ష్మి, యస్.లక్ష్మి, విఓలీడర్లు ఈశ్వరమ్మ, అమ్మాణి, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు,

## తెలుగు రచనలతో సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహోన్నతుడు గురజాడ

**ఎపిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం**



రాజవొమ్మంగి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

తన తెలుగు రచనలు ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహోన్నత రచయిత గురజాడ వెంకట అప్పారావు అని రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం అన్నారు. గురువారం గురజాడ వెంకట అప్పారావు161 వ జయంతి కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. గురజాడ వెంకట అప్పారావు చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాలలు వేసారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాత విశాఖజిల్లా ఎలమంచలి సమీప రాయవరం గ్రామంలో 1862 సం.సెప్టెంబరు 21 తేదీన వెంకట రామదాసు, కౌసల్యమ్మ సంతానమైన వెంకట అప్పారావు మహాకవి అని వివరించారు. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని గురజాడ మాట నేటికీ ప్రతీ ఒక్కరిలో ఒక ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. గురజాడ ప్రపంచ ప్రఖ్యాత గాంచిన కన్యాశుల్కం నాటకాన్ని 1890సం.లో పూర్తిగా వాడుక బాషలో అనువదించడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం, వైస్ ప్రిన్సిపాల్ పి.రాజేష్‌బాబు, యం.సింహాచలం, యం, బాపన్నదొర, యం.పరదేశి, పి.సత్తిబాబు, పి.రవికుమారి, కె.రమణ, జె.అచ్చియ్యమ్మ, కె.రేహెల్‌రాణి, కె.శివ రామలక్ష్మి, జె, వసంత, ఎ.వీరబాబు, ఉపాద్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మూడు రోజుల అక్కినేని జయంతి సంబరాలు ప్రారంభం



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

నటసామ్రాట్ అక్కినేనినాగేశ్వరరావు 99వజయంతిని పురస్కరించుకుని ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో స్వరార్చన, స్వరాంజలి, స్వరరాగ తరంగిణి మూడు సంస్థల సంయుక్తనిర్వహణలో ఈకార్యక్రమాన్ని విశాఖ గాయనీ, గాయకుల సాంస్కృతిక సంఘం గౌరవ అధ్యక్షులు ఫణిస్వామి, కార్యదర్శి డి.భూపతిరావు (స్వరార్చన అధ్యక్షులు)భయ్యా శ్రీనివాస్, ముఖ్యసలహాదారు సన్‌మూర్తి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా దసరా బుల్లోడు, ప్రేమాభిషేకం, ప్రేమ్‌నగర్, భార్యాబిడ్డలు, మహాకవి క్షేత్రయ్య చిత్రాల్లోపాటలను హుషారుగా పాడిప్రేక్షకులను ఉర్రూతలూగించారు. విశాఖనగరానికి చెందిన పలు సాంస్కృతికసంస్థలు సంయుక్తంగా మూడురోజులపాటు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు కృష్ణంరాజు, దెందేటిభూపతిరావు, అల్లిపిల్లి నర్సింగరావులను ఘనంగా సత్కరించారు. సంస్థ ఉపాధ్యక్షులు ఫణిభూషణ్, రాధారాణి, శశికళ, సివిరాజేశ్వరి, కళ్యాణి, ఎంవిఆర్ నాగశ్వరరావు, కొణతాలరాజు, చెన్నాతిరుమలరావు, మహమ్మద్‌ఖాన్, సాత్విక, లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నృత్య కళాకారిణి డాక్టర్ సరోజా ఆకస్మిక మృతి



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఎన్ఎండిఎ మ్యూజిక్ ఫెస్టివల్స్ వైజాగ్ 19 సెప్టెంబర్ 23 నుంచి జరిగిన కార్యక్రమాల్లో తన ఉన్నత ప్రదర్శనలిచ్చి డాక్టర్ సరోజ అందరి మన్ననలు పొందారు. ఆమె 21వతేదీ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు.

## చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు కొట్టి వేయాలని కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులుకొట్టివేయాలని కోరుతూ విశాఖ దక్షిణ నియెజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి ఆదేశాల మేరకు విశాఖ టిడిపి పార్లమెంట్‌పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి 33వవార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజికవర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి ఆధ్వర్యంలో కోటవీధి కన్వేయర్ బెల్ట్ సమీపంలో గల విశాఖ పురి మేరీ మాత పుణ్యక్షేత్రం కొండగుడి గుహలో గల కన్యమరియమ్మ విగ్రహం వద్ద ప్రార్థనలు చేసి కొవ్వొత్తులు వెలిగించి చంద్రబాబునాయుడు మీద పెట్టిన అ క్రమ కేసులను కొట్టివేయాలని ప్రార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు గంధాసత్య, సింగంపల్లి మాధవి, పి.మీనాక్షి, ఎల్‌దుర్గా, జి.రాణి, ఎం.యశోద, ఉప్పులక్ష్మి, శ్రీదేవిఎల్.లక్ష్మి, పి.గౌరీ, బి.బుజ్జి, ఎస్.వేణు, జి.లక్ష్మి, వై.యశోద తదిరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు అన్ని విధాల అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

**లోకేష్‌ను అరెస్టు చేయడానికి ప్రయత్నిస్తున్నారు -మేమంతా చంద్రబాబుకోసం దేనికైనా సిద్ధంగా ఉన్నాం -రానున్న ఎన్నికల్లో చంద్రబాబే సిఎం అవుతారు : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు**



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో ఎంవిపి కాలనీ భూమాత రియల్ ఎస్టేట్ సంస్థ పక్కన నిరసన దీక్షను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు హాజరై మాట్లాడుతూ చంద్రబాబుకు అన్ని విషయాల్లో అన్యాయం చేయడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం చూస్తుందని అయ్యన్నపాత్రుడు విమర్శించారు. ఇప్పుడు లోకేష్‌ను కూడా ఏదో ఒక కేసులో అరెస్టు చేసేందుకు పన్నాగం పన్నుతున్నారని అన్నారు. వైసిపి మంత్రి రోజా మాట్లాడిన మాటలు సమాజం తలవంచుకునే విధంగా రోజా భాష ఉంటుదని, ఆమె తన పరిధిదాటి మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రఅభివృద్ధికోసం, యువతభవిష్యత్ కోసం నిత్యం తపించే చంద్రబాబుపై రాజకీయ కక్షతో అక్రమ కేసు పెట్టారని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆవేదనను వ్యక్తం చేసారు. స్కిల్‌డెవలప్మెంట్ కేసులో అక్రమాలు అంటూ రెండేళ్ళు విచారణ చేసిన సిఐడి ఒక్క రూపాయి కూడా దారి మళ్ళించినట్టు నిరూపించలేదని విమర్శించారు. 2013లో మోడీ గుజరాత్ ప్రభుత్వం సహా 7 రాష్ట్రాలు సీమెన్స్, డిజైన్‌టెక్‌తో కలిసి స్కిల్ డెవలప్‌మంట్ ప్రాజెక్టు చేపట్టాయన్నారు. గుజరాత్ వెళ్ళి దాన్నిఅధ్యయనం చేసిన ఐఎస్ అధిఆరి ప్రేమ్ చంద్రారెడ్డి సిఫారసులనుమరో ఐఎస్ అధికారిఅజేయకల్లాంరెడ్డి ప్రతిపాదించగా దాన్ని రాష్ట్రకేబినెట్, శాసనసభ ఆమోదించాయని వివరించారు. ప్రజల మద్దతు నారాచంద్రబాబునాయుడికే ఉందని ప్రతి పౌరుడుఈ సందర్భంగా 'బాబుతోనేను' అంటూ ప్లకార్డులు చేతపట్టుకుని ప్రతి ఒక్కరు నినదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఛోడే పట్టాభిరామ్, సమన్వయకర్త బైరెడ్డిపోతన్నరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో భాగంగా భారీ అన్నసమారాధన



పాడేరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా విశ్వబ్రహ్మణసంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మంగారి ఆలయం ప్రాంగణంలో గురువారం భారీ అన్నసమరాధ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసమరాధన కార్యక్రమానికి భక్తులు, ప్రజలు హాజరై స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నసమరాధన కార్యక్రమం విశ్వబ్రహ్మణ సంఘం పాడేరు ప్రెసిడెంట్ కొమ్మోజి వెంకటరమణ, సభ్యులు సురేష్, రాజు, హరీష్, ఆచారీ, నాని, వాసు, రమణ, సంతోష్, నానాజీ, మధు, కెజియా రాణి, బ్రహ్మజీ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు వినాయకున్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## అల్లూరి జిల్లా ఏజెన్సీ ఘాట్ రోడ్డుల్లో జంగిల్ క్లియరెన్స్..

**రక్షణ గోడలు నిర్మాణాలు... వాహన చోదకులకు తప్పిన ఇబ్బందులు**

పాడేరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ఘాట్ రహదారుల్లో జంగిల్ క్లీయరెన్స్ తక్షణమే చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు పాడేరు ఆర్అండ్ బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.బాలసుందర బాబు పర్యవేక్షణలో జంగిల్ క్లీయరెన్స్‌తో పాటు ఘాట్‌లో ప్రమాదకరంగా ఉన్న కొన్ని చోట్ల రక్షణ గోడలను యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేసారు. అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న లంబసింగి, కొక్కిరాపల్లి, వడ్డాది మాడుగుల పాడేరు ఘాట్ రోడ్డుకు ఇరువైపులా తుప్పలను, మొక్కలను తొలగించి జంగిల్ క్లీయరెన్స్ నిర్వహించారు. అలాగే ప్రమాధకరంగా ఉన్న ఘాట్ మలుపుల వద్ద రక్షణ గోడలను ఈఈ బాలసుందరబాబు పర్యవేక్షణలో నిర్మాణాలు చేపట్టారు. దీంతో లమ్మసింగి, కొక్కిరాపల్లి, పాడేరు ఘాట్ రోడ్ల జంగిల్ క్లీయరెన్స్ చేయడంతో వాహనచోదకులకు ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపిస్తూ ఉండటంతో డ్రైవర్లకు కొంత ఇబ్బందులు తప్పాయనే చెప్పవచ్చు. ఘాట్ రోడ్లుల్లో జంగిల్ క్లియరెన్స్. రక్షణ గోడలు నిర్మాణాలకు ఆర్అండ్‌బి అధికారులు ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఈ పనులు చేపట్టారు.

## 24న సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్ నిర్వహణ

**నిరుపేదలకు సాయపడటమే లక్ష్యం -ఉపయోగించని వస్తువులు స్టోర్‌కి ఇవ్వండి**

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



వినూత్న బోధన స్వదేవీ పరిశోధన నేతృత్వంలోని పాఠ్యాంశాలతో 22ఏళ్లగా నడుస్తున్న సిల్వర్ ఓక్స్ ఇండర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో రుషికొండ గీతం పక్కన స్కూల్ ఆవరణలో ప్రత్యేకమైన ఛారిటబుల్ పాప్ అప్ ఈవెంట్ నిర్వహింస్తోంది. ఈ ఆదివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుంది. సిల్వర్ ఓక్స్ విద్యార్థులు ఇంటిదగ్గర నుంచి బంధువులు స్నేహితుల దగ్గర నుంచి ఉపయోగించని అనవసరమైన వస్తువులు పుస్తకారలు, బొమ్మలు, మంచిగా ఉండే పాత బట్టలు, ఇతర ఉపయోగకరమైన వస్తువులను సేకరించి ఈస్టోర్‌లో పెడతారు. నిరుపేదలు వెరైనా సరే రుషికొండ విశాఖ సిల్వర్ స్కూల్‌కి వచ్చి తమకు అవసరమైన వస్తువులను తీసుకెళ్లవచ్చు ఆసక్తి గల ఏవరైనా ఈ సేవలో పాల్గొనవచ్చును. ఈకార్యక్రమంపై అవగాహన కల్పించవచ్చు తద్వారా అనేక మంది ఈస్టోర్‌కి వచ్చి తమకు కావాల్సిన వస్తువులు పొందగలరు. మరింత సమాచారం హెచ్‌టిటిపిఎస్://డబ్లు ్యడబ్ల్యుడబ్ల్యు.సిల్వర్‌ఓక్స్.కో.ఇన్/. మరింత సమాచారం కోరకు 9985310069 నెంబర్‌ని సంప్రదించాలని కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

విదు ్యత్ సరఫరా లో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం నాడు 22వతారీఖున ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 33/11కే వీఏ ఎస్ ఆర్ నగర్ మరియు 33/111కే వీ రాజేంద్ర నగర్ సబ్ స్టేషన్లు లలో విద్యుత్ మరమ్మత్తులు నిమిత్తం ఈక్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు సీతమ్మధార ఏ ఎస్ ఆర్ నగర్ శాంతిపురం సీతమ్మపేట, పి అండ్ టీ కాలనీ, బిఎస లే అవుట్, నార్త ఎక్స్టెన్షన్ లేఅవుట్ టీపీ టీ కాలనీ, గురుద్వారా ఏరియాలు ఉదయ 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాజేంద్రనగర్ తులసిపేట బుల్లయ్య కాలేజీ స్పెన్సర్, ఏపీ స్టేట్ ఫైనాన్స్ ఆఫీస్, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈఈ/జోన్-1, విఎస్‌పి సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు పాస్ బుక్‌లో పంపిణీ

అనకాపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామ సచివాలయంలో పరిధిలో గల గోపాలపురం గ్రామంలో భూ పాస్ పుస్తకాలను మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు గురువారం అందజేశారు. 380మంది రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల లక్ష్మీ, వార్డు మెంబర్లు రైతులు,సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు వాలంటీర్లు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ సాగు పట్ల రైతులను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి**

అనకాపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



జిల్లాలో మరింత ఎక్కువగా సూక్ష్మ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన శెట్టి అధికారులను కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూక్ష్మసాగు చేయడం ద్వారా వచ్చే లాభాలను గూర్చి అందరికీ అవగాహన కలిగించాలన్నారు. ఉద్యానవన సాగులో పామాయిల్ కూరగాయాలు, ఆకుకూరలు సాగు చేసినట్లయతే తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. అదేవిధంగా సూక్ష్మ సాగుకు ప్రభుత్వం కల్పించే రాయితీలను గూర్చి కూడా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా సూక్ష్మ సాగు అధికారి (డిఎంఐఓం) జివి లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం 1500హెక్టార్లకు మించి సూక్ష్మసాగు చేయించే లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. 5ఎకరాల కన్నా తక్కువ భూమి గల వ్యక్తులకు 90శాతం 5ఎకరాల నుంచి 12.5ఎకరాల మధ్యగల వారికి 50శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1618 మంది రైతులకు చెందిన 1673.54 హెక్టార్ల భూమిని సూక్ష్మసాగుకు రిజిస్టర్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఎంఐఏఓలు వివిధ కంపెనీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ 161వ జయంతి వేడుకలు

**అభ్యుదయ కవితా పితామహుడు సంఘ సంస్కర్త -బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల**

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



పద్మనాభ మండలం శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల యూత్ అకాడమీ సంయుక్త నిర్వహణలో సేవ పక్షోత్స వాల్లో భాగంగా పద్మనాభ మండలం బిజెపీ అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్ ముందుగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గురజాడ అభ్యుదయ రచయిత హేతువాది అని అన్నారు. 1862 సెప్టెంబర్ 21న విశాఖ జిల్లా ఇప్పటి అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరంలో జన్మించారని నవంబర్ 30, 1915న 53ఏళ్ల వయుసులో శ్రీకాకుళంలో కాల ధర్మం చెందారని అన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నడుము బిగించారని వితంతువుల పునర్వివాహమునకు కృషి చేశారని కొనియాడారు. కన్యాశుల్కము సారంగధర ముత్యాల సారాలు, పూర్ణమ్మ మొదలగు రచనలు చేసి ప్రజల మనసులను దోచుకున్నారని అన్నారు. రెడ్డిపల్లి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ గురజాడ సంఘసంస్కర్త హేతువాది అని వీరి రచనలు పామరులకు అర్థమవు భాషలో రచనలు చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, పద్మనాభ మండలం బిజెపి ప్రధాన కార్యదర్శులు పాలూరి కృష్ణారావు, మహంతి అప్పల రమణ, యువ మెర్చా అధ్యక్షులు హంస మహేష్, యువ యోర్చా ప్రతినిధి సారిక ప్రకాష్, అప్పలనాయుడు, గౌరీ రెడ్డి అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొని గురజాడ కు ఘన నివాళులర్పించారు.

## సైబర్ సెక్యూరిటీపై పోర్టు ఉద్యోగులకు గీతం వర్క్‌షాప్

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



విశాఖ పోర్టు ఉద్యోగులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో గురువారం సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. విశాఖ పోర్టు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పి ఎస్ ఎల్ స్వామి, పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నరేం ద్ర ప్రసాద్ డీన్ ప్రొఫెసర్ టి విజయశేఖర్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరీష హాజరయ్యారు. రెండు రోజులు పాటు జరిగే ఈ వర్క్‌షాప్‌లో ఆన్‌లైన్ భద్రత, సంస్థకు సంబందించిన విలువైన సమాచారం అలాగే వ్యక్తిగత సమాచారం భద్రతలో పాటించాల్సిన మెలకువలను తెలియజేశారు. మొబైల్ సెక్యూరిటీ ఇంటర్నెట్ సెక్యూరిటీ హ్యాకర్‌ల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గీతం ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ జి లక్ష్మీశ్వరి కె సందీప్ వర్మ, ఎ యశ్వంత్‌ల పర్యావేక్షణలో పోర్టు ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నామని గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరీష తెలిపారు.

## సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి నగర మేయర్ శంకుస్థాపన

ఆరిలోవ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



నగరంలో మౌలిక వసతుల కల్పనకు జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమని నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి అన్నారు. ఈ మేరకు గురువారం 11వ వార్డు పరిధిలోగల పాత ఆరిలోవలో సుమారు రూ. 22.50 లక్షల వ్యయంతో ఇంటర్నల్ సీసీ రోడ్లు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంతాన్ని ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దాతామని, ప్రజలకు మౌలిక వసతులు కల్పనలో వైఎస్సార్ ప్రభుత్వం ముందే ఉంటుందన్నారు. త్వరలో విశాఖ పరిపాలన రాజదాని అవుతుందని, తద్వారా విశాఖ నగరంతో పాటు ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఇంజనీరింగ్ అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్దలు ఎత్తున హాజరయ్యారు.

## పెదబోదుగల్లం హైస్కూలులో ఘనంగా గురజాడ జయంతి వేడుకలు

పెదబోదుగల్లం (నక్కపల్లి) సెప్టెంబర్ 21 ప్రభాతవార్త




మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో నవయుగవైతాళికుడు గురజాడ అప్పారావు 161వ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఎంసత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ముందుగా గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ గ్రాంధిక భాషను నిరశించి వ్యవహారిక భాషకోసం ఉద్యమం నడిపిన వారిలో అగ్రగణ్యులు గురుజాడ అని తెలుగుసాహిత్యంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు మాట్లాడుతూ సృజనాత్మక సాహిత్యంలో వినూత్నమైన రచనలు చేసిన కవి గురజాడ అని కవిగా నాటక కర్తగా భాషాభిమానిగా దేశాభిమానిగా సంఘసంస్కరణాభిలాషిగా హాస్యప్రియుడుగా చతురుడుగా పేరుపొందారన్నారు. అభ్యదయ సాహిత్యంలో ఎన్నోరచనలు చేసి తెలుగుసాహిత్యంలో ఇక విశిష్టస్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి గురజాడ అని పేర్కొన్నారు. గురజాడ ముందుచూపునకు ప్రతి తెలుగువ్యక్తి చేతులెత్తి నమస్కరించాలని అజ్ఞానంలోనుంచి విజ్ఞానంలోనికి నడవాలంటే గురజాడ అప్పారావు రచనలు చదవాల్సిందేనని ఆచార్యులు విద్యార్థులకు తెలియచేసారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎస్‌ఫల్గుణరావు, ఎవిఎల్ఎన్ కుమారి, చిన్నారావు, రమేష్‌బాబు, శ్రీదేవి తదితరులు పాల్గొని గురజాడ తెలుగుసాహిత్యంలో చేసిన కృషిని వివరించారు.

## నవరనూకరాజు శర్మసేవలు అమోఘం

నక్కపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



అందరివాడుగా అన్నికార్యక్రమాల్లో తనదైన శైలిలో సేవలు అందించే సంఘసేవకులు నవర నూకరాజుశర్మ మాష్టారు సేవలు అమోఘమని నక్కపల్లి, ఉపమాక ఆటోయూనియన్ సభ్యులు కొనియాడారు. వినాయకచవితి ఉత్స వాల్లో భాగంగా ఆటోయూనియన్ ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులకోసం ఆయన అందించిన సేవలు గుర్తించిన నక్కపల్లి నూకతాత యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆటోయూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పండుగే పండుగ





నక్కపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

వినాయకచవితి రావడంతో పట్టణంలోని పలు వీధుల్లో చిన్నారులుచేసిన సందడి ఇంతా అంతా కాదు, తెల్లవారు జామునుంచే వీదుల్లో ఆబొజ్జ గణపయ్యను ప్రత్యేక పందిర్లు వేసి అక్కడ కూర్చున బెట్టి పూజలు చేయాలనే ఆచిన్నారులు సంతోషానికి అవదులు లేవు. ఎక్కడ చూసినా ఏవీధిలో చూసినా వినాయక చవితి సంభరాలు అంబరాన్ని అంటాయి. విగ్రహాలను తలమీద పెట్టుకుని ఊరేగారు.

## పాడేరు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్స్‌పాల్‌గా డాక్టర్ డి.హేమలత దేవి నియాకం

**వచ్చే ఏడాది నుంచి ప్రారంభం కానున్న పాడేరు వైద్యకళాశాల తరగతులు**

పాడేరు,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్స్‌పాల్‌గా తూర్పుగోదావరి జిల్లా కాకినాడ గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి(జిజిహెచ్) సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ డి.హేమలత దేవి కుపదోన్నతి కల్పిస్తూ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేసారు.వచ్చే ఏడాది నుంచి పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం కానుండటంతో ప్రభుత్వం ఆ దిశగా పోస్టులను ముందుగానే భర్తీ చేస్తూ ఉంది.ఇందులో భాగంగా పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్స్‌పాల్‌గా డాక్టర్ డి.హేమలత దేవిను నియమిస్తూ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. అల్లూరిసీతారామ రాజు జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్న పాడేరు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్స్‌పాల్ గా నియామకం కావడం అభినందించతగిన విషయంగా చెప్పవచ్చు.ప్రిన్స్‌పాల్‌గా నియమితులైన డాక్టర్ హేమలత దేవి పదవీ విరమణ చేసిన సీనియర్ ఐఎస్ తమర్భ బాబురావునాయుడు భార్య కావడం గమనార్హం. వీరిద్దరూ పాడేరు ఏజెనీలో ఉన్న అందరికీ సుపరిచితులు.

**పాడేరు వైద్య కళాశాల ప్రిన్స్‌పాల్‌గా నియమితులైన డాక్టర్ డి.హేమలత దేవి బమోడేటా..**

**పేరు:** డా.డి.హేమలత దేవి, **విద్యార్హత:** ఎంబిబిఎస్(1985) ఆంధ్రామెడికల్ కాలేజీ, విశాఖపట్నం, ఎండి(ఒబిజి) 1992 రంగరాయ మెడికల్‌కాలేజీ, కాకినాడ, ఎంబిఎ (హెచ్ఎ)2015, ఆంధ్రాయూనివర్సిటీ విశాఖపట్నం,1992 సంవత్సరం నుంచి 1995 సంవత్సరం వరకూ అల్లూరి జిల్లా జి.మాడుగుల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌గా,1995 నుంచి 1996 వరకూ అసిస్టెంట్ ప్రొఫిసర్‌గా కెజిహెచ్, విశాఖపట్నం,2012 నుంచి 2017 వరకూ అసోషియేట్ ప్రొఫిసర్‌గా ఆర్ఎంసి కాకినాడ,అలాగే 2021 నుంచి 2024 వరకూ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మెంబర్ ఆఫ్ డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ ఆఫ్‌హెల్త్ సైన్స్ విజయవాడ నియామకం,ఈమె ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి గిరిజనులకు వైద్య సేవలు అందించారు.డాక్టర్ హేమలత సేవలను గుర్తించి ఉన్నతధికారులు,కలెక్టర్ల చేతుల మీదుగా ఉత్తమ వైద్యరాలుగా పలు అవార్డులను,ప్రశంసా ప త్రాలను అందుకున్నారు.

**ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భనరసింగరావు హర్షం...**

పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్స్‌పాల్‌గా డాక్టర్ హేమలత దేవి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు హర్షం వ్యక్తం చేసారు.గిరిజన ప్రాంతంలో గతంలో గిరిజనులకు వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందిన డాక్టర్ హేమలత దేవి నియామకం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల వచ్చే ఏడాది ప్రారంభం కానుండటంతో కళాశాలకు తొలి ప్రిన్స్‌పాల్‌గా డాక్టర్ హేమలత నియామకం అభినందనీయమని డాక్టర్ నరసింగరావు అన్నారు.ఈమె ఆధ్వర్యంలో వైద్యకళాశాల ఖ్యాతి చెంది ఈ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ నరసింగరావు ఆశాభావం వ్యక్తం చేసారు.


## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు

విశాఖపట్నం. సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పవిత్రోత్స వములు ఈనెల 24నుంచి 27వరకు శ్రీ అమ్మవారిపవిత్రో త్స వములు నిర్వహించబడునుకావున శ్రీ అమ్మవారిని దర్శించుకుని అష్టైశ్వర్యములు పొందాలని కోరారు. 26వ తారీఖు ఉదయం 9గంటల నుంచి 27వ తారీఖు ఉదయం 11గంటల వరకు అంతరాలయ దర్శనములు పంచామృత అభిషేకం నిలుపుదల చేయబడును అని సహస్ర తులసిపూజ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం నిర్వహించు సహస్ర తులసిపూజ గురువారం ఉదయం 9గంటలకు నిర్వహించబడినది ఈ పూజ రుసుము రూ. 15వందల రూపాయలు, పంచామృతాభిషేకం త్రికాల పంచామృతాభిషేకం సేవలో 32మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుమురూ. వేయి రూపాయలు ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్ఓ806081లో చెల్లించవచ్చు. ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు బి సత్యరూపవాణి, బి అనురాధ, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

## అంకంపాలెంలో సిసిరోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన



కొయ్యూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త


గురువారం మండలంలోని బకులూరు పంచాయితీ, అంకంపాలెం గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణాలకుగాను శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వైసిపిమండలాధ్యక్షుడు, సర్పంచ్ పొట్టికశ్రీను మాట్లాడుతూ- సంక్షేమంతోపాటు గ్రామాల అభివృద్ధికి వైసిపిప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమంతోపాటు, అభివృద్ధిపనులను చేపడుతున్న సిఎంజగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపిమండలనేతలు అప్పనగజ్జయదొర, స్థానికపెద్దలు కాకడి లక్ష్మణరావు, కూడా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లి పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లో వినాయకచవితి సంధర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈసంధర్భంగా ఆవార్డుసభ్యులు అల్లాడ కొండబాబు దంపతులు పూజాకార్యక్రమం నిర్వహించిన దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త )





విశాఖపట్నం ఆరిలోవ సమీపంలో ఉన్న గల్ఫ్ కోర్టుని సందర్శించిన మాజీ ఎంపీ, పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ డా.వై.వి.సుబ్బారెడ్డి -విశాఖపట్నం ప్రభాతవార్త

## ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయం వినాయక మండపాన్ని సందర్శించిన వై.వి.సుబ్బారెడ్డి





విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

శ్రీ విజయగణపతి నవరా త్రి ఉత్స వాలలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆహ్వానం మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన భారీ వినాయక మండపంను గురువారం విశాఖపట్నం అనకాపల్లి విజయనగరం , అల్లూరి సీతారామరామరాజు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి సందర్శించి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈసందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ పరిపాలన రాజధానిగా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దసరారోజు నుంచి విశాఖ నుంచి పరిపాలన సాగిస్తామని ఆయన అన్నారు. ఎటువంటి విఘ్నాలు ఉన్నా తొలిగిపోవాలని గురువారం ఈ వినాయకుని పూజించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు, ఉత్తరాంధ్ర జేఏసీ కన్వీనర్ లజపతిరాయ్ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం సీనియర్ నాయకులు కాశీ విశ్వనాధం దామ సుబ్బారావు, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీస్, ఉత్ స వ కమిటీ సభ్యులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్స్ కార్పొరేటర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం క్రైస్తవులకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు

జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త




కాకినాడలోని సాయిబాలాజీ ఫంక్షన్ హాల్లో గురువారం క్రైస్తవుల ఆత్మీయ సమావేశం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆఫ్ జగ్గంపేట కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలోముఖ్య అతిధులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గంలో క్రైస్తవులకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి విధంగా క్రిస్టియన్ కమ్యూనిటీహాల్ కల్పించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అనంతరం రాష్ట్ర వైఎస్సార్ స్‌పి క్రిస్టియన్ మైనార్టీ సెల్‌అధ్యక్షులు అయిన మేడిది జాన్సన్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాస్టర్‌లకు గౌరవ వేతనం వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమలో భాగంగా భోజన విరామం అనంతరం రా ష్ట్రక్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎటీవల భాధ్యతలు స్వీకరించిన కండ జాన్‌వెస్లీని ఘనంగాసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగ్గంపేటకు చెందిన జాన్‌వెస్లీ చిన్నవయసులో క్రిస్టియన్ పాస్టర్ అభ్యున్నతికి పాటుపడుతున్నతీరును అభినందించారు. అతను చేపట్టిన పదవులను కొనియాడారు.

## మండలకేంద్రంలో ఒకేరోజు.. మూడుచోట్ల చోరీలు


**విస్మయానికి గురవుతున్న మండల కేంద్ర వాసులు**

కొయ్యూరు, సెప్టెంబర్21, ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఒకేరోజు మూడుచోట్ల చోరీలు జరగడం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. వేర్వేరుగా జరిగిన ఈ చోరీల వివరాలిలా ఉన్నాయి. చీడిపాలెంపంచాయితీ, శింగవరం గ్రామానికిచెందిన కాకరాపల్లి వేణు అలియాస్ దీవెనమ్మకు చెందిన కిరాణా,ఫ్యాన్సీలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రూ.10వేల నగదు, రూ.6వేల విలువచేసే సిగరెట్లు, ఒకస్మార్ట్‌ఫోన్ అపహరించుకుపోయినట్టు తెలుస్తోంది. అలాగే అదుగ్రామంలోని వీరబ్రహ్మంగారి ఆలయంలో నిద్రిస్తున్న ఇద్దరు యువకులకు చెందిన రెండుస్మార్ట్‌ఫోన్లు, ఒక బ్లూటూత్ అపహరహరణకు గురైనట్టు బాధితులు తెలిపారు. కాగా రాజేంద్రపాలెం గ్రామానికిచెందిన షేక్‌హిమామ్‌కు చెందిన కారువెనకడోర్‌ను బలవంతంగా ఓపెన్‌చేసిన గుర్తుతెలియని వ్యక్తులు కారులోని సుమారు రూ.800నగదు, పెన్‌డ్రైవ్‌లు తదితర కారులో ఉపయోగకరసామాగ్రి దొంగలు పట్టుకెళ్లిపోయినట్టు బాధితుడు హిమామ్ ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. కాగా బాధితుల్లో కాకరాపల్లి వేణు, స్మార్ట్‌ఫోన్లు పోగొట్టుకున్న యువకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదుచేసారు.

## ఈ పంట నమోదు చేసిన రైతుల వివరాల తనిఖీ

కశింకోట,సెప్టెంబరు 21 ప్రభాతవార్త



గురువారం కశింకోట మండలం జట్టపు రెడ్డి తుని గ్రామంలో జిల్లా కలెక్టర్, రవి పట్టాన్ సెట్టి ఈ పంట నమోదు చేసిన రైతుల వివరాలను తనిఖీ చేయడం జరిగింది. కలెక్టర్ రైతు వద్ద నుండి పండించిన పంట మరియు సాగు వివరములు అడిగి తెలుసుకోవడం జరిగింది.రైతులందరూ పండించిన పంటలు తప్పనిసరిగా తమ గ్రామం రైతు భరోస కేంద్రం నందు ఈ పంట నమోదు చేయించుకోవాలని లేనియడల పంటల నష్టపరిహారం, సున్న వడ్డి పఢఇకం, క్రాప్ ఇన్సూరెన్స్ మొదలగు ప్రయోజనాలు పొందలేరు అని తెలియజేశారు. సెప్టెంబర్ 30 తేదీ లోపల ప్రతి రైతు పండించిన పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికా బి.మోహన్ రావు,మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు అనకాపల్లి ఎమ్.రామరావు, మండల వ్యవసాయ అధికారి ఎమ్.స్వప్న, ఎమ్.ఆర్.ఓ.సత్యనారాయణ, ఎంపిడీఓ రవికుమార్, విఏఏ హేమలత, గ్రామ సర్వేయర్, విఆర్ఓ మరియు రైతులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో ఘనంగా గురజాడ అప్పారావు జయంతి

యలమంచిలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త




యలమంచిలి పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ముందుగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడుతూ ఆధునిక యుగానికి మార్గదర్శకుడు సంఘసంస్కర్త స్త్రీ వికాసాన్ని కృషి చేసిన మహనీ యుడు గురజాడ అప్పారావు అని అన్నారు. ఈ సందర్భంగా 161వ జయంతి సందర్భంగా కళాశాల తెలుగు విభాగంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. గురజాడ లాంటి సంఘసంస్కర్తలు చేసిన కృషి కారణంగానే ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని దానికి నిదర్శనమే పార్లమెంట్లో ఆమోదించబడిన మహిళా బిల్లుని అన్నారు. అటువంటి మహా వ్యక్తి పేరును యలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడడం మన అందరికీ ఆనందదాయమని అన్నారు. తెలుగు అధ్యాపకుడు బివి సత్యనారాయణ గురజాడ అప్పారావు సాహిత్య కృషిని వివరించారు. ఆయన రచించిన దేశభక్తి ఓం నమో వంటి గేయాలను ఆలపించారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

యలమంచిలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు యలమంచిలి కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ బోదుపు గోవిందు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని మానసిక ఆనందానికి దోహదపడతాయని అన్నారు క్రీడల వల్ల జిల్లాకు రాష్ట్రానికి దేశానికి వ్యక్తిగతంగా కూడా పేరు వస్తుందని అన్నారు. జాతీయ స్థాయిలో ఆడిన యోగా క్రీడాకారుడు లయవర్ధన్‌కు అభినందించారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బాలికల త్రోభాలాటను తొలగించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సేనాపతి రాము, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు త్రినాథ్ రాజు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు బాలుర విభాగంలో పోటీలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్రావు తెలిపారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి

యలమంచిలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పేట బయ్యారం ప్రభుత్వ పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గురజాడ అప్పారావు రాసిన కవిత్వం గురించి కన్యాశుల్కం నాటకం గురించి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బొడ్డేటి సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి ఉపాధ్యాయులు కే.వీరభద్రరావు శ్రీనుబాబు ధనలక్ష్మి కృష్ణవేణి విద్యార్థులు పాల్గొన్నారు.



## పారిశుధ్య నిర్వహణపై ఆకస్మిక తనిఖీ

యలమంచిలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ గుప్త కమిషనర్ కొండలరావు పారిశుధ్య నిర్వహణపై ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ఆరోగ్య శాఖ వారు వార్డుల్లో పారిశుధ్యంపై తనిఖీ చేశారు. వార్డుల్లోని కాలువలను చెత్త సేకరణ గురించి వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఈ వీరయ్య ప్రజా ఆరోగ్యశాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పీఎం పాలెం, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఈ నెల 15 నుంచి జరుగుతున్న సర్వేకి సంబంధించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో, 30 నుంచి మెడికల్ క్యాంప్ సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు తెలిపారు. వైద్య శిబిరాలు, సాంకేతికపర సలహాలు, సూచనలు కోసం నారాయణరావు, మూర్తిని సంప్రదించవచ్చని తెలిపారు.

## మారికవలస జెఎన్ఎన్‌యుఆర్ఎం హౌసింగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఈ నెల 22 శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మారికవలస సబ్ స్టేషన్ నందు గల 11కెవి జెఎన్ఎన్‌యుఆర్ఎం ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం మారికవలస జెఎన్ఎన్‌యుఆర్ఎం హౌసింగ్ కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం-2 కాలనీ, మారికవలస పెట్రోల్ బంక్ ఏరియా, శారదానగర్ కాలనీ, తిమ్మాపురం రోడ్, ఓం కాన్ అపార్టుమెంట్, వై.ఎస్.ఆర్ కాలనీ, గాయత్రీ విద్య హాస్పిటల్, కార్పెంటర్స్ కాలనీ, వికలాంగుల కాలనీ, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎక్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 విశాఖ పట్నం తెలిపారు.

## నవోదయ విద్యార్థినులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ అవగాహన కార్యక్రమం

పీఎం పాలెం, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త



కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థినులకు శారీరక ఆరోగ్యం, నెలసరి సమయంలో ఎదురయ్యే సమస్యలు, యోగా, సుదర్శన క్రియల పట్ల అవగాహన కలిగిస్తూ మూడు రోజులపాటు శిక్షణా శిబిరాన్ని నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ కె.సంజయ్ తెలిపారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసినట్టు ప్రిన్సిపాల్ తెలియజేశారు. సీనియర్ టీచర్ టి.అరుణ కుమారి విద్యార్థినులకు ప్రతి రోజూ మూడు గంటలపాటు తరగతులు నిర్వహించి పలు విషయాలను వివరిస్తూ, యోగ, సుదర్శన క్రియలను నేర్పించారు. విద్యార్థుల ఆలోచనా విధానంలో సానుకూల దృక్పథాన్ని అలవరుచుకునేలా పలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయకురాలు సరస్వతి, నవోదయ విద్యాలయ స్టాఫ్ నర్స్ వి.గోవిందమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరి రోజు విద్యార్థినులకు ఉచితంగా తలొక కిట్‌ను అందించారు. ప్రిన్సిపాల్ సంజయ్, వైస్ ప్రిన్సిపాల్ కీర్తి అరుణకుమారికి ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## రక్తదానం చెయ్యండి.. ప్రాణదాతలు కండి

హుకుంపేట, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త



23న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 73వ జన్మదినోత్సవం సందర్భంగా హుకుంపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బీజేవైఎం (భారతీయ జనతా యువ మోర్చా) అరకు పార్లమెంట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు తెలిపారు. బీజేపీ హుకుంపేట మండల అధ్యక్షులు వంతల గాసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,18 సంవత్సరాల వయసు పైబడిన వ్యక్తులందరూ రక్తదానం చేయవచ్చునని తెలిపారు,రక్త దానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం అరకు నియోజకవర్గం శ్రేణులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ జిల్లా కోశాధికారి కొర్రా ఆనంద్, బీజేవైఎం హుకుంపేట మండల అధ్యక్షులు సిదరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు సిఎం జగన్‌కు రుణపడి ఉంటారు

గాజువాక, సెప్టెంబర్21, ప్రభాతవార్త



ఏపీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్లో విశాఖపట్నం జిల్లాలో యాదవులకి నేషనల్ హైవే ఎండాడ దగ్గర దిశ పోలీస్ స్టేషన్ పక్కన యాదవుల కొరకు అరెకరం భూమిని కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, యాదవులు రుణపడి ఉంటారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు,కార్పొరేటర్ ఉరుకూటి చందులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉరుకుటి అప్పారావు, చందు ఆధ్వర్యంలో గురువారం గాజువాక యాదవ సంఘం నాయకులు ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని కలిసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖలో యాదవులకి రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా యాదవులకి అండగా నిలుస్తూ భవనానికి స్థలము కేటాయించిన ముఖ్యమంత్రి జగన్కు యాదవులు యాదవుల తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిహెచ్‌పివి ఇంటక్ నాయకులు ఉరుకూటి బాబూరావు, విశాఖ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉరుకూటి రాజారావు, చల్లి అప్పలరాజు, పెద అప్పలరాజు, మాదిని రాము, గొలగాని కనకరాజు, ఉరుకూటి పైడిరాజు, నీలాపు అచ్చిబాబు, అప్పల నాయుడు, పల్లా చిన్న, ఉరుకూటి మూర్తి, ఉరుకూటి కృష్ణ, గొలగాని శ్రీను, గోపి, సురేష్, కోన అప్పలస్వామి, కోన పెంటయ్య, ఉరుకూటి చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనాన్ని తనిఖీ చేసిన డిఎంఓఈ



కోటవురట్ల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో 108 వాహనాన్ని డి.ఎం.త్రినాధ్, ఓయి సామ్యూల్ తనిఖీ చేశారు. డిఎం.శ్రీనాథ్ మాట్లాడుతూ మెడిసిన్ విషయంలో ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎక్స్‌పైర్ అయిపోయిన డ్రగ్‌ని ముందుగానే గుర్తించి తీసివేయాలని సూచించారు. ముఖ్యంగా ఆక్సిజన్ ఉండేటట్టుగా చూసుకోవాలన్నారు. 108 వాహనం పట్ల అప్రమత్తంగా ఉండాలని కేసు విషయంలో చాలా జాగ్రత్తగా వహించాలని సిబ్బందికి సూచించారు. డిస్టిక్ మేనేజర్ త్రినాధ్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ శామ్యూల్, 108 సిబ్బంది పైలట్ నరేష్ ఈఎంటి దేముళ్ళు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు విడుదల కావాలని సివేరి అబ్రహం ప్రత్యేక ప్రార్థనలు

అరకులోయ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల కోరుతూ ఆ పార్టీ సీనియర్ నాయకుడు, యువనేత, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీనిలో భాగంగా గురువారం స్థానిక మసీదు వద్ద టీడీపీ అరకు పార్లమెంట్ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు త్వరగా బెయిల్‌పై విడుదల అవ్వాలని,ఆయన నూరేళ్లు ఆయురారో గ్యాలతో ఉండాలని అబ్రహం ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద, టీడీపీ నేతలు, మైనారిటీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## శారదా నికేతన్ పాఠశాలలో ఘనంగా గురజాడ జయంతి వేడుకలు

అరకులోయ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం అరకులోయ శారదా నికేతన్ పాఠశాలలో గురువారం గురజాడ 161వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు చిరంజీవి మాట్లాడుతూ రచనలు ద్వారా సమాజం లో పరివర్తన తీసుకొచ్చిన మహనీయులు గురజాడ అప్పారావు అని అన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న విజయకుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వాసిగా ఆ రోజుల్లో సామాజిక బాధ్యతతో సమాజ హితంగా ఆనాటి సమాజంలో వరకట్నం, బాల్య వివాహాలకు వ్యతిరేకం సామాజిక అసమానతల పై గురజాడ చేసిన కృషి మరువలే మన్నారు. గురజాడ వాడుక భాష లో సమాజ హితమైన ఎన్నో రచనలు, ఆయన సేవలు నేటికీ మనకు ఆదర్శం అని పేర్కొన్నారు. ఆయన అద్భుత రచనల్లో కన్యాశుల్కం అత్యంత ఆదరణ పొందిందన్నారు. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన రచయిత ల్లో గురజాడ ఒకరని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు డి.నాగలక్ష్మి, హిందీ ఉపాధ్యాయురాలు కృష్ణ కుమారి, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు కుమారి, సంధ్య, ధనురాజన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం

అరకులోయ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



అరకలోయ గిరిజన సంఘం భవనం సమీపంలో గురువారం కాలనీకి చెందిన బుర్రపాడు యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. గణేష్ మహోత్సవాల్లో భాగంగా యూత్ కమిటీ ప్రతినిధులు సాయి పాత్రో, ఉదయ్, హిమం, అజిత్, కార్య, తిరుమల రావు, సంజు, వరుణ్, దీపక్, కిషోర్, సేకిల్, సాయి (రాయల్ దర్బార్), మురళి తదితరుల ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసి, భక్తులకు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

## గణనాధుని దర్శించుకున్న జిల్లా వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు బద్రినాథ్

ములగాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు ఎక్స్ సర్వీస్మెన్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపాన క్రేజీ గైస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రులు ఘనంగా జరుగుతున్నా యి. ఈ నేపథ్యంలో గురు వారం గణపతికు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, వైసిపి జిల్లా ట్రేడ్ యూని యన్ నాయకులు మండల క్లస్టర్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ పాల్గొని గణనాధుని దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు కండువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ క్రేజీ గైస్ పాల్గొన్నారు.

## మాయమాటలు చెప్పి విద్యార్థులకు, మోసం చేసిన మమత నర్సింగ్ కాలేజ్ యాజమాన్యంపై
## తక్షణమే చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు ఫిర్యాదు

పాడేరు,సెప్టెంబర్21,ప్రభాతవార్త



2018 -19 విద్యా సంవత్సరంలో పాడేరు ఐటిడిఎ ద్వారా బిఎస్సి నర్సింగ్ కౌన్సిలింగ్ పాడేరు పిఎంఆర్‌సి భవనంలో కౌన్సిలింగ్ నిర్వ హిస్తున్నామని మమత నర్సింగ్ కాలేజ్ యాజమాన్యం పత్రికా ప్రకటన చేయడంతో నర్సింగ్ చదువుకోవాలని విద్యార్థుల ఆశతో, మమత కాలేజ్ యాజమాన్యం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌కు విద్యా ర్థులు హాజరవడం జరిగింది. అయితే విద్యార్థులకు విశాఖపట్నం నర్సింగ్ మా కాలేజీ ఉందని చెప్పి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని కొద్దిరోజుల తర్వాత విద్యార్థులు యాజమాన్యానికి అడగగా గుంటూరు జిల్లా తెనాలిలో మమత నర్సింగ్ కాలేజీకు ఫీజులు కట్టాలని చెప్పడంతో అప్పుడు తమ కాలేజ్ ఎక్కడుందో విద్యార్థులకు తెలిసిన పరిస్థితి ఉంది. తప్పదు జాయినింగ్ అయిపోయాం ఏదో ఒక కాలేజీలో చదవాలని విద్యార్థులు మమత నర్సింగ్ కాలేజ్‌లో చదవడం జరిగింది. చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు హాల్ టికెట్లు ఇవ్వకపోవడం, నర్సింగ్ పూర్తయిపోయినటువంటి విద్యార్థినులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం విద్యార్థులకు యాజమాన్యం ఇబ్బందులు పెట్టడంతో గురువారం జిల్లా కలెక్టర్‌కి, పాడేరు ఐటిఐ పిఓకి ఫిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్, పిఓ స్పందించి. వెంటనే గుంటూరు జిల్లా కలెక్టర్‌కి ఫోన్ చేయడం జరిగిందని కలెక్టర్ పిఓ సానుకూలంగా స్పందించి మీ సమస్య పరిష్కార మార్గం చూపుతామని మాట్లాడడం జరిగిందిదని విద్యార్థులకు మోసం చేసిన మమత నర్సింగ్ కాలేజ్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బూడిదే మాధవరావు, శోభన్ కుసుమ కుమారి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నీతి ఆయోగ్ ఆకాంక్షత్మక బ్లాక్‌ఫెలో ఉద్యోగాలకు
## దరఖాస్తులు ఆహ్వానం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,సెప్టెంబర్21, ప్రభాతవార్త



నీతి ఆయోగ్ ఆకాంక్షాత్మక బ్లాక్‌ఫెలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఏదైనా పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.55 వేలు నిర్దిష్టమైన వేతనంతో తాత్కాలిక ప్రాతిపధికన నియమించడం జరుగుతుందని స్పష్టం చేసారు. ఎంపికైన అభ్యర్థులు వై.రామవరం, మారేడుమిల్లి, గంగవరం మండలాల్లో విధులు నిర్వహించ వలసి ఉంటుందన్నారు. అర్హతలు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 28వ తేదీలోపు కలెక్టర్ కార్యాలయం అల్లూరి సీతారామ రాజు జిల్లా, కుమ్మరిపుట్టు, పాడేరు మండలంలో ఉన్న జిల్లా అర్థ గణాంక అధికారి వారి కార్యాలయానికి పోస్టు ద్వారా గాని స్వయంగా కి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారిక వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్://అల్లూరి సీతారామరాజు. ఏపి.జివోవి.ఇన్‌లో పొందు పరచడం జరిగిందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అర్థగణాంక అధికారి నోటీసు బోర్డులో ప్రచురించడం జరిగిందని చెప్పారు.

## ఘనంగా గురజాడ జయంతి వేడుకలు

పాడేరు,సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురజాడ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆసంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి యండమూరి పారయ్య మాట్లాడుతూ ఆనాడు సంఘంలో ఉన్న కన్యాశుల్కం, బాల్యవివాహాలు,వితంతు వివాహనిషేధం, స్త్రీ విద్య నిషేధం లాంటి అనేక సాంఘిక దురాచారాలను ఖండిస్తూ గురజాడ మూఢ నమ్మకాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా రచనలు చేశారని చెప్పారు. ఈకార్యక్రమంలో స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఏపిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మీ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కళాశాల తెలుగు అధ్యాపకులు మహేష్, ఏపిఆర్ కళాశాల తెలుగు అధ్యాపకులు భవాని మరియు వివిధ పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులు, జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు ఆనందరాజు పాల్గొన్నారు.

## ఉక్కు రక్షణ యాతను జయప్రదం చేయండి

నర్సీపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సిపిఎం తలపెట్టిన ఉక్కు రక్షణ బైక్ యాత్రను జయప్రదం చేయాలని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి అన్నారు. ఈ మేరకు గురువారం దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా సంవత్సర కాలంగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న స్టీల్ ప్లాంట్ను ప్రజలే కాపాడుకోవాలన్నారు. ఈ యాత్ర 26న నర్సీపట్నం చేరుకుంటుందని, కావున విద్యార్థులు, యువజనులు, కార్మికులు, ఉద్యోగులు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిర్రోసిస్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి సిఎం సహాయనిధి మంజూరు

నర్సీపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం 17వ వార్డుకి చెందిన పారుపల్లి అప్పలస్వామినాయుడు లివర్ (కాలేయ సంబంధిత సిర్రోసిస్ వ్యాధితో బాధపడుతున్నారు. అతనికి ఆ వ్యాధి నయం చేయుటకు గాను హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ వారిని సంప్రదించగా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ అత్యవసరంగా చేయవలసిందిగా తెలియజేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్‌ను సంప్రదించగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ నిమిత్తం సుమారు రూ.10 లక్షలను అడ్వాన్స్ మంజూరు చేయించడం జరిగింది. ఈ మేరకు ఎమ్మెల్యే గురువారం అందించారు. నాయకులు గుడబండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో నెలకొన్న ఫ్లోరైడ్ సమస్యలపై నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. నియోజకవర్గంలోని ఫ్లోరైడ్ కారణంగా నీరు కలుషితమై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా గొలుగొండ మండలం జి.కొత్తూరు మరో 11 గ్రామాల్లో ఫ్లోరైడ్ గ్రామాలుగా గుర్తించడం జరిగిందని, ఆ గ్రామాలకు తాగునీటి సరఫరా చేసేందుకు అక్కడ ఉన్న వరహానదిలో ఇన్పిల్టలేజేషన్ వెల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. నర్సీపట్నం మండలం దుగ్గాడ, అమలాపురం మరికొన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్యతో పాటు వేసవిలో తాగునీటి సమస్య అధికంగా ఉందని చెప్పారు. మాకవరపాలెం మండలం జి.కోడూరు మరికొన్ని గ్రామాలు, నాతవరం మండలం మాధవనగరంతో పాటు మరికొన్ని గ్రామాలు వేసవిలో బోర్లు అడుగంటిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజురోజుకు ఫ్లోరైడ్ సమస్య అధికమౌతున్న కారణంగా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో తక్షణమే ఇన్ఫిల్టలేకేషన్ వెల్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## మండలంలో 108 వాహనాన్ని తనిఖీ చేపట్టిన డిఎం త్రినాధ్

నర్సీపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త




నర్సీపట్నం మండలంలో 108 వాహనాన్ని తనిఖీ డిఎం త్రినాధ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతూ అంబులెన్స్ డ్రైవర్లకు కారు ప్రమాదాలు, ఉక్కిరిబిక్కిరి అవ్వడం, మునిగిపోవడం లేదా గుండెపోటు బాధితులకు ప్రథమ చికిత్స అందించడంలో ఎలా సహాయపడాలో ప్రాథమిక లైఫ్ సపోర్ట్ స్కిల్స్తో కూడిన అంబులెన్స్ డ్రైవర్లు బాధితుడిని సంఘటనా స్థలంలో స్థిరీకరించడానికి, గాయాలు తీవ్రతరం కాకుండా చూసేందుకు ఎలా సహాయపడాలో ఈ శిక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించిన వేగంతోనే అంబులెన్స్ వాహనాలను నడపడంతో పాటు ఎప్పటికప్పుడు వాహనాలను శుభ్రపరుస్తుండల న్నారు. వాహనాలు ఏదైనా మరమ్మతుకు గురైతే ముందుగానే డ్రైవర్లు గుర్తించి వెంటనే రిపేర్ చేసే విధంగా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు బ్రేక్ డౌన్ కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అంబులెన్స్ డ్రైవర్లకు ప్రాథమిక లైఫ్ సపోర్ట్ శిక్షణ తప్పనిసరి అయిందని ఎందుకంటే వారి శీఘ్ర ప్రతిస్పందన ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఈ శిక్షణలో రోడ్డు ప్రమాదాలు లేదా గుండె, మెదడు, కాలేయ అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం, బాధితులను సురక్షితంగా తరలించడంలో అంబులెన్స్ డ్రైవర్లకు సహాయం చేయడం లక్ష్యంగా పెట్టుకు న్నామని చెప్పారు. వైద్యపరమైన అత్యవసర సమయాల్లో తక్షణ ప్రతిస్పందన గురించి అవగాహన లేకపోవడం మరణానికి ప్రధాన కారణం అటువంటి పరిస్థితుల్లో, ప్రాణాంతకమైన కారు ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తెలియని పరిస్థితిలో ప్రజలు ఉంటారని అంబులెన్స్ డ్రైవర్లు సరైన ప్రాథమిక శిక్షణ పొందితే చాలా మంది జీవితాలను రక్షిం చవచ్చు అని ప్రసంగించారు. డిఎం త్రినాధ్ బయో మెడికల్ లక్ష్మణ్, డిస్ట్రిక్ మేనేజర్ త్రినాధ్, బయో మెడికల్ ఇంజనీర్ లక్ష్మణ్, నర్సీపట్నం 108 సిబ్బంది పైలట్ రమేష్ ఈఎంటి భవాని పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు రాజకీయాల్లోకి ప్రవేశం... ఏ పార్టీ అనేది ప్రశ్నార్థకం




నర్సీపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు పి.ఎ సతీష్ నర్సీపట్నంలో మీడియా సమావేశం ఏర్పటు చేసారు. ఎంవిఆర్ తరుపున నర్సీపట్నం నియోజకవర్గా నికి ఎస్.నానాజీ బాధ్యతలు చేపడతారని ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంవిఆర్ చేసిన సేవలు గురించి వివరించారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు. అలాగే అన్నదానం, వస్త్రదానం, విద్యాదానం వంటి సేవలు చేస్తున్నట్లు వివరించారు. క్రీడాకారులకు బూట్లను, పేదలకు దుప్పట్లు, తువాళ్లు పంపిణీ, రక్తదాన శిబిరాల ఏర్పాట్లు, దేవాలయాల దర్శనానికి భక్తుల కోరిక మేరకు ఎంవీఆర్ ఉచిత తీర్థయాత్ర బస్సులు కొంతమంది వృద్ధులకు వారి పిల్లలకు కూడా దైవ దర్శనం చేయలేకపోతున్న పరిస్థితుల్లో వారికి యాత్ర అవకాశం కల్పించడం, ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వార ఉచిత మెగా వైద్య శిబిరము ఏర్పాటు, ఉచిత అంబులెన్స్ సేవలు, ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు చేయూతనందించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమలు చేపట్టారని తను చేస్తున్న సేవలకు ఎంతమంది అడ్డగింపుగా మారుతున్నా ప్రముఖ పారిశ్రామికపత్త ముత్యాల వెంకటేశ్వరరావు ప్రజా సేవే పరమావధిగా తాను ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. తన సంపాదనలో కొంత భాగం ప్రజలకోసం ఖర్చు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. తన సేవలను చూసిన ప్రజలు తనను రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానిస్తున్నారని, తన సేవలకు ప్రభుత్వ పరంగా కూడా తోడైతే సేవలు మరింతగా విస్తృతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ముత్యాల వెంకటేశ్వరరావు ప్రముఖ వ్యాపారవేత్త కావడంతో మర్రిన్ని పరిశ్రమలు ప్రతి నియోజకవర్గనికి తిసుకువచ్చి తద్వారా ఎంతో మందికి ఉపాధి కలిపించగలరన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజలందరికి ఉచిత విద్యా,ఉచిత వైద్యం అందించేంత వరకు పోరాటం ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## 22, 23 తేదీల్లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల పర్యటన
### నేడు ఎస్టీ నేతలతో ఎస్టీ కమిషన్ సభ్యులు సమావేశం: ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ వెల్లడి

పాడేరు సెప్టెంబర్ 21,ప్రభాతవార్త



జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంతనాయక్ ఈనెల 22న మధ్యాహ్నం రెండు గంటలకు స్థానికి పిఎంఆర్‌సి భవనంలో స్థానిక గిరిజన నేతలతో సమావేశ మవుతారని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు. గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలుపై చర్చిస్తారని చెప్పారు. గిరిజన నేతలు హాజరై ఎస్టీ కమిషన్ సభ్యులతో ముచ్చటించాలని సూచించారు. ఏజెన్సీ పర్యటనలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ఈనెల 22, 23 తేదీలలో పాడేరు డివిజన్‌లో పర్యటించనున్నారు. 22న ఉదయం 9.30 గంటలకు విశాఖపట్నంలో బయలు దేరి 12గంటలకు పాడేరు పి.ఎం.ఆర్.సి భవనానికి చేరుకుంటారు. 12.20గంటలకు బయలుదేరి శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన జిసిసి, కాఫీ, విడివికె స్టాల్స్‌ను సందర్శిస్తారు. గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేస్తారు. అనంతరం పాడేరు పిఎంఆర్‌సి భవనానికి చేరుకుంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక గిరిజన నేతలతో సమావేశమవుతారు. 2.30 గంటలకు బయలుదేరి మెడికల్ కళాశాల నిర్మాణపు పనులు పరిశీలిస్తారు. ఆతరువాత కుమ్మరిపుట్టులో ఉన్న గురుకుల పాఠశాల, ఏకలవ్య పాఠశాలలను సందర్శిస్తారు. మ.3.45 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం పి.ఎం.ఆర్.సి భవనానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. 23న ఉదయం 8 గంటలకు బయలుదేరి మఠం గ్రామంలో ఉన్న వనవాసి కళ్యాణ ఆశ్రమంలో అల్పాహారం చేస్తారు. 9గంటలకు బయలు దేరి గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల లేదా ఉప్ప గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారు. అక్కడ నుండి బయలు దేరి దుంబ్రిగుడ ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూలు పాఠశాల భవన నిర్మాణాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 11.10 గంటలకు కిల్లోగుడ ఆశ్రమ పాఠశాల (ఇంగ్లీషు మీడియం)ను సందర్శిస్తారు. 11.45 గంటలకు పద్మాపురం గార్డెన్ చేరుకుంటారు. మ.12.20గం.లకు గిరిజన మ్యూజియంను సందర్శిస్తారు. మ.1.00 గంటకు అరకు వ్యాలీ ఎపిటిడిసికి చేరుకుని భోజనం అనంతరం విశాఖపట్నం బయలుదేరి వెళతారని పీఓ అభిషేక్ పేర్కొన్నారు.

## రాజ్యసభ, కౌన్సిళ్లలో...

7వ పేజీ తరువాయి..

సభ్యులు తమ టర్మ్ పూర్తికాగానే రిటైర్అవుతుంటారని, అందువల్ల రెండేళ్లకు ఒకసారి ఖాళీలు ఏర్పడుతుంటాయన్నారు. కాబట్టి రాజ్యసభ, శాసన మండలిల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 80,171 లను సవరించాలని న్యాయశాఖ మంత్రికి విజఞప్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మాదిరిగానే చరిత్రలో మహిళాల ఔనత్యాన్ని చాటి చెప్పేలా సెప్టెంబర్ మాసాన్ని చారిత్రక మహిళా మాసంగా జరుపుకునేలా ప్రకటించాలని ఆయన విజఞప్తి చేశారు. ఏపీలో మహిళలకు 50శాతానికి మించే రిజర్వేషన్స్ ఉన్నాయనాన న్నరు. రాష్ట్రంలో 13 జిల్లాపరిషత్ చైర్మన్ పదవుల్లో ఏడుంటిని మహిళలకు, 26 వైస్‌చైర్మన్‌పోస్టులకు 15 పోస్టులను మహిళలకు, మున్సిఫల్ కార్పొరేషన్స్‌లో 36మేయర్, డిప్యూటీ మేయర్ పోస్టులలో 50 శాతం అంటే 18 పోస్టుల్లో మహిళల నియామకం జరిగిందన్నారు. 671 మున్సిపల్ కార్పొరేషన్ , వార్డు సభ్యుల పదవుల్లో 53.8శాతం మహిళలకే చైర్‌పర్సన్‌లుగా ఎన్నికయ్యారన్నారు. గ్రామ సర్పంచుల్లో 57శాతం, ఎపీటీసీలలో 54శాతం,మండల అధ్యక్షుల్లో 53శాతం, జెడ్‌పీటీసీలలో 53శాత ం మహిళ సభ్యులే ఉన్నారని ఆయన వివరించారు. అలాగే, వార్డు, గ్రామ వాలంటీర్లు లలో 53 శాతం, వార్డు, గ్రామ సచివాలయ అధికార్లులో 51శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన తెలిపారు. ప్రతీ కార్యక్రమంలో మహిళలకు సగభాగం అవకాశం కల్పిస్తూ మహిళా సాధికారికత కోసం సీఎం జగన్ నేతృత ్వంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలు తమ చిత్తశుద్ధికి నిదర్శమని ఆయన పేర్కొన్నారు.

## నేడు విశాఖ రూరల్ మండల స్థాయి ...

7వ పేజీ తరువాయి..

జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి అన్ని శాఖలు జిల్లా హెచ్ఓడి లు జీవీఎంసీ అధికారులు మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు. ఈకార్యక్రమాన్ని విశాఖ రురల్ మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు.

## మత్స్యకార కుటుంబానికి రూ.1,65,000 ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

గత నెల 22వ తేదీన విశాఖనుంచి సముద్ర వేటకు బయలుదేరిన మేకనైజెడ్ ఫిషింగ్ బోటులో సముద్రంలో వేట చేస్తుండగా మారుపల్లి అప్పన్న అనే మత్స్యకారుడు ప్రమాదవశాత్తు సముద్రంలో పడి గల్లంత కావడం జరిగింది. ఈనేపథ్యంలో మూడు రోజుల తర్వాత మత్స్యకారుని మృతదేహం అనకాపల్లి జిల్లా రాంబల్లి పరిసర ప్రాంతాలల్లో లభించింది. పోస్టుమార్టం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించినఅనంతరం మృతుని కుటుంబానికి మృతదేహాన్ని అప్పజెప్పడం జరిగింది. గురువారం అసోసియేషన్ ఏపీ మేకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆరపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుడు మారుపల్లి అప్పన్న కుటుంబ సభ్యుల సమక్షంలో మృతిని భార్య మారిపల్లి తోటమ్మకు అసోసియేషన్ ద్వారా అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో నష్టపరిహారం 1, 65,000/- లక్షల అరవైవేల రూపాయలను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు, కోశాధికారి మైలపల్లి నరసింహులు ఉపాధ్యక్షులు గుంటు దానయ్య, పుక్కళ్ళ ఈశ్వరరావు, అసోసియేషన్ పెద్దలు సురపతి రాములు, యాగ శ్రీనివాస్ బడే ఎల్లాజి, జీకే తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డు అభివృద్ధి చేస్తాం

7వ పేజీ తరువాయి..

నగర్‌లో జీవీఎంసీ నిధులతో సుమారు రూ. 45.3లక్షలు వెచ్చించి ఏడు అంతర రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి సాధించిందని ఇంకా మన నగరం మరింత అభివృద్ధి సాదించాలంటే మరల ఆయనే ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో జివిఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు మత్స్యరాజు ఉపకార్యనిర్వాహక ఇంజనీరు శానిటరీ ఇన్‌సెక్టర్లు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన గెడ్డలోని పూడికలు తొలగించండి....

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

నగరంలోని ప్రధాన గెడ్డలలోని పూడికలనుతొలగించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు గురువారం నేవల్ అధికారులు వినతి మేరకు మర్రిపాలెం లోని నేవల్ ఆఫీస్ లోనినేవల్ అధికారులు ఆశవానిపురంలోని 9ఐఆర్ఎస్ కాలువ, కంచరపాలెం లోని చాకలి గెడ్డ, ఎయిర్ పోర్టు వద్ద కొండగెడ్డ కాలువలోని పూడికల తొలగింపు పై ప్రత్యేక దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రధాన కాలువలో ఉన్న వ్యర్థాల వలన నేవల్ క్వార్టర్స్ కు వరద ముంపు వస్తున్నందున నేవల అధికారుల విన్నపము మేరకు 9ఐఆర్ఎస్ డ్రైన్, చాకలిగెడ్డ కొండగెడ్డ కాలువల లోని పూడికలు తొలించేందుకు చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ మెకానికల్ విభాగపు అధికారులను ఆదేశించారు. ప్రధాన కాలువలలో అధికంగా ప్లాస్టిక్ వ్యర్థాలు ధర్మకోల్ షీట్స్ వస్తున్నాయని వాటిని తొలగించే ప్రక్రియ వేగవంతం చేస్తామని నేవల్ అధికారులకు తెలియజేశారు. ప్రధాన గెడ్డలో వ్యర్థాలు వేయకుండా నిఘా వుంచాలని జీవీఎంసీ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించామన్నారు. ఈకార్యక్రమంలో కమాండో ఆర్కే సింగ్, కెప్టెన్ లు విశ్వజిత్ దత్త, పి పృధ్వీరాజ్, జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ పర్యవేక్షక ఇంజనీరింగ్ వేణుగోపాల్ ఏసిపీ రామకృష్ణ కార్యానిర్వాహక ఇంజనీరు తారా ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌పై ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి

నకిలీ సర్టిఫికెట్లతో విద్యార్థులకు ప్రవేశం కల్పించడంతో విశాఖ నగరంలోని వాల్తేరు కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ మేరకు గురువారం సీబీఐ అధికార్లు కేసు వివరాలను వెల్లడించారు. వాల్తేరులోని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస రాజా గత రెండేళ్లలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు తీసుకుని వివిధ కేంద్ర విద్యా సంస్థల పేరుతో ఉన్న నకిలీ సర్టిఫికెట్లతో 193 మంది విద్యార్థులకు పాఠశాలలో అక్రమంగా ప్రవేశం కల్పించారని సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. 2021-22 విద్యా సంవత్సరంలో 124 మంది , 2022-23 విద్యాసంవత్సరంలో 69 మంది విద్యార్థులను తప్పుడు సర్టిఫికెట్లతో ప్రవేశం కల్పించారని సీబీఐ అధికార్లు తెలియజేశారు.ఈ ఏడాది3,4 తేదీల్లో సీబీఐ విశాఖపట్నం డివిజన్ యంత్రాంగం వాల్తేరు కేవీలో ప్రవేశాలపై వివరాలను సేకరించింది. అనంతరం తనిఖీలు చేశారు. అర్హతలేని విద్యార్థులకు తప్పుడు సర్టిఫికెట్లతో ప్రవేశం కల్పించారని గుర్తించారు. ఆయన బ్యాంకు ఖాతాలకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి యూపీఐ ద్వారా నగదు బదిలీ జరిగినట్లు వివరాలలో తేలింది. దీంతో వివరాల ప్రారంభించిన సీబీఐ కేసు నమోదు చేసింది. కేంద్రీయ విద్యాలయ కమిషనర్ నుంచి అనుమతి వచ్చిన తర్వాత శ్రీనివాసరాజాపై చర్యలు తీసుకుంటామని సీబీఐ వెల్లడించింది.

## వైజాగ్ బే మారథాన్ కోసం ఓయో ప్రత్యేక రాయితీలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఆతిథ్యం రంగ కంపెనీ ఓయో రాబోయే వైజాగ్ బే మారథాన్‌తో వ్యూహాత్మక వసతి భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమం అధికారిక వసతి భాగస్వామిగా ఓయో ఈ మారథాన్‌లో పాల్గొనేవారికి 54శాతం తగ్గింపును వసతి పరంగా అందిస్తుంది. ఈసందర్భంగా ఓయో ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వరుణ్‌జైన్ మాట్లాడుతూ ఓయో యాప్‌లో లాగిన్ అయి విశాఖలో ప్రాపర్టీని ఎంచుకుని బుక్ నౌ అండ్ పే ఎట్ హోటల్ బటన్ ను నొక్కడం ద్వారా ఈఆఫర్ పొందవచ్చున్నారు. దీనితో పాటు మారథాన్‌లో పాల్గొనే కొంతమందితోపాటు వారి కుటుంబ సభ్యులకు ఈవెంట్ నిర్వాహకులు ప్రత్యేక వసతిని ఓయో అందిస్తోందన్నారు. ఓయో వినియోగదారు స్నేహపూర్వక బుకింగ్ ప్లాట్‌ఫామ్ పాల్గొనేవారు హాజరైనవారు తమ వసతిని సులభంగా బుక్ చేసుకోవడానికి అనుమతిస్తుందని రిజర్వేషన్ ప్ర క్రియలో ఎదురయ్యే అవాంతరాలను సైతం తొలగిస్తుందని చెప్పారు.

## జీ తెలుగులో గణపతి నవరాత్రులు

అరిలోవ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

తెలుగు ప్రేక్షకులకు వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న ఫ్యామిలీ అండ్ ఎమోషనల్ డ్రామా అన్నీ మంచి శకునములే సినిమాని వరల్డ్ ప్రీమియర్‌గా ఈ ఆదివారం జీ తెలుగు ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. అలాగే మన సంస్కృతి, సంప్రదాయాల్లో ప్రత్యేకమైన పండగలు, ఉత్సవాలను మరింత వినోదాగా మార్చేందుకు ప్రయత్నించే జీ తెలుగు ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ అన్నీ మంచి శకునములే ఆదివారం సెప్టెంబర్ 24న మధ్యాహ్నం 1 గంటలకు, అనిల్ రావిపూడి, ఎస్ఎస్ థమన్ ముఖ్య అతిథులుగా సరదా ఆటలు, పాటలతో సాగే పడమటి సంధ్యారాగం-గణేష్ సంబరం, సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు. ఇక జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 6 పిల్లలు పడమటి సంధ్యారాగం సీరియల్ స్పూఫ్ చేసి ఆకట్టుకుంటారు. చివరిగా గణేష్ ఊరేగింపులో కళాకారులు అందరి కలిసి చేసే డ్యాన్సు, టాలెంటెడ్ సరిగమప గాయకుల చరణ్, సుధాన్షు, పవన్ కళ్యాణ్, వెంకట చైతన్య తదితరులు పాడే పాటలు ఉత్సవాన్ని మరింత ఉత్సాహంగా మారుస్తాయన్నారు.

## హెల్త్‌వాచ్ టెలిడయాగ్నోస్టిక్స్ కార్యాలయం ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణ అవుట్‌సోర్సింగ్‌ను అందించే మాధ్వకర్థ సంస్థ, కార్డియాక్ రిథమ్ మానిటరింగ్‌లో ప్రత్యేకత కల్గియున్న "హెల్త్‌వాచ్ టెలిడయాగ్నోస్టిక్స్" హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించింది.ఈ సంస్థ ఇంటి వదనే హోల్టర్, ఎబిపిఎం టెస్టులు చేయనుంది. ఈ సందర్భంగా "హెల్త్‌వాచ్ టెలిడయాగ్నోస్టిక్స్ ఎండి, సిఇఓ డాక్టర్ ఎస్.సెంథిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ కార్యాలయం ప్రారంభంతో హైదరాబాద్‌నగరంలోసేవలను అందుబాటులో ఉంచామన్నారు. హైదరాబాద్,పొరుగు ప్రాంతాలలో నివసిస్తున్న రోగులకు కంపెనీ తన ప్రీమియర్ ఎక్విప్‌మెంట్ హోల్టర్, ఎబిపిఎం పరీక్ష సేవలను విస్తరిస్తున్నారు.ఈకొత్త కార్యాలయం రోగనిర్ధారణ పరికరాలకు అనుకూలమైన యాక్సెసిబిలిటీ నిర్ధారిస్తుందన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వారోత్సవాలు

మాధవధార, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో సాహితీ స్రవంతి, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మహాకవిగా పేరొందిన గురజాడ అప్పారావు జయంతి వారోత్సవాల సందర్భంగా దేశభక్తి గీతాలపై, గురజాడ ఆశించిన సమాజం ఫలించిందా?అన్న అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించబడినవి. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన పీ.దిలీప్, ఎన్.ఎల్.ఎస్. వర్ధన్, టి.వైష్ణశ్రీ, ఈ.రవళి, వై.వందనలను సాహితీ స్రవంతి సభ్యులు, కళాశాల ప్రిన్సిపల్ డా.కె.వి.రమణ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు తెలుగు భాష అభివృద్ధికి గురజాడ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు గురజాడ ఆశించిన సమాజం ఎలా నిర్మించాలో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.బి.వి.లక్ష్మణరావు,పెట్రో కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సిహెచ్. జయప్రకాష్ రెడ్డి, సాహితీ స్రవంతి సభ్యులు ఎం.ఆనంద శర్మ, ఆందోని, వెంకట్, వసంత కుమార్, పొలమరశెట్టి ఫ్రాన్సిస్, పెంటకోట రామారావు తదితరులు హాజరయ్యారు.

## విద్యా, ఉద్యోగాలలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి: మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి

మాధవధార, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదంపై మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వైస్సార్సీపీ ప్రభుత్వం 50 శాతనికి పైగా స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు మహిళలకు కల్పించి దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. పార్లమెంటు సభ్యురాలిగా తాను 2012లో మహిళలకు అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ అధీన రంగలో నడిచే కార్పొరేషన్లు, బ్యాంకుల్లో ఉద్యోగాలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లోక్ సభలో ప్రైవేటు మెంబెర్ బిల్లు ను ప్రవేశపెట్టానన్నారు. కుటుంబ బరువు బాధ్యతలతో భారత్‌లో మహిళలు విద్య, ఉద్యోగాలపై పూర్తి దృష్టి సారించలేరన్నారు అందువలన కేంద్ర ప్రభుత్వ అధీనంలోని అన్ని ఉద్యోగాలలోనూ 33 శాతం ఉద్యోగాలను రిజర్వు చేయాలని కోరినట్టు ఆమె చెప్పారు. తాను పార్లమెంట్ సభ్యురాలిగా వున్నపుడు 2010లో మహిళా బిల్లు పార్లమెంటు ముంగిటకు వచ్చినా పాస్ కాలేదని ఆమె చెప్పారు. 2010లో రాజ్య సభ దీనిని ఆమోదించ్చిందని ఆమె గుర్తు చేశారు. ఈ బిల్లుకు వైఎస్సార్ సీపీ పార్టీ పూర్తి మద్దతును ప్రకటించి తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని మరోసారి పార్లమెంటు సాక్షిగా జగన్మోహన్ రెడ్డి చాటుకున్నారన్నారు. ఓబీసీ లకు రిజర్వేషన్లు కల్పించే విధంగా ఈ బిల్లులో మార్పు చేర్పులకు అవకాశం కల్పించడం ముదవహమన్నారు. కోవిడ్ కారణంగా ఆగిన జన గణన, పార్లమెంటు నియోజక వర్గాల పునర్విభజనకు కేంద్రం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేస్తే మంచిదని ఆమె కోరారు. పార్లమెంటేరియన్‌గా చట్ట సభలలో, ఉద్యోగాలలో, విద్యావకాశాలన్నిటిలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నది తన అభిప్రాయంగా ఝాన్సీ లక్ష్మి చెప్పారు.

## సీతంలో ఘనంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు 2023



మాధవధార, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల మేరకు విజయనగరం జిల్లాలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు, సీతం ఇంజనీరింగ్ కళాశాల, గాజుల రేగ, విజయనగరం నందు నిర్వహించారు. ఈ యువజనోత్సవాలలో భాగంగా సాంస్కృతిక విభాగములో జానపద నృత్యాలు, జానపద గీతాలు జీవిత నైపుణ్య విభాగములో స్టోరీ రైటింగ్, డిక్లమేషన్, ఫోటోగ్రఫి, యువ కృతి, డిజిటల్ ఇండియా మొదలగు 15 అంశాలులో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 15-29 సంవత్సరముల మధ్య వయస్సున్న యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సెట్విజ్, విజయనగరం చెందిన బి.రామ్‌గోపాల్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతిథిగా విచ్చేసిన బ్రహ్మకుమారీస్ సిస్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా మారడానికి ధ్యానం చేయడం మంచిదని, అలాగే మంచి విషయాలపై ఏకాగ్రత పెరగడానికి ధ్యానం ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు కళాశాల నుంచి చదువు, వివేకం నేర్చుకోవాలని సామర్థ్యాలు పెంపొందించుకోవాలని, మెప్మా డైరెక్టర్ సుధాకర్ కోరారు. సామాజిక రుగ్మతలు పారద్రోలిన గురజాడ వారి జయంతి రోజున, ఈ యువజనోత్సవాలు జరగడం చాలా ఆనందదాయకంగా ఉందని, స్కిల్ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ గోవిందరాజు అభిప్రాయపడ్డారు. విద్యార్థులంతా సమాచార నైపుణ్యాలు పెంచుకోవాలని, వయోజన విద్య, డిప్యూటీ డైరెక్టర్, సోమేశ్వరావు కోరారు. నెహ్రూ యువజన కేంద్రం డైరెక్టర్ ఉజ్వల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక అంతర్లీనమైన కళ దాగి ఉంటుందని, దానిలో రాణించడానికి సరైన శిక్షణ అవసరమని, మంచి శిక్షణ వలన, కఠోర శ్రమ వలన మనం లక్ష్యాన్ని చేరుకోగలమని ఈ సందర్భంగా తెలియజేశారు. వైఎస్ఆర్సిపి యువజన నాయకులు, ఈశ్వర్ కౌశిక్ మాట్లాడుతూ మనకు ఉన్న అన్ని అవకాశాలను తెలుసుకొని, వాటిని బయటకు తీసుకువచ్చి జీవితంలో మనం అనుకున్న దాన్ని సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ జిల్లాస్థాయి యువజనోత్సవాలు సీతం కళాశాలలో జరగడం ఆనందంగా ఉందని, అలాగే గురజాడ అప్పారావు 161వ జయంతిని పురస్కరించుకొని ఆయనను స్మరించుకున్నారు. ఇద్దరు యుగపురుషులు స్వామి వివేకానంద, గురజాడ అప్పారావుని స్మరిస్తూ యువజనోత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, భారతదేశం యువజన దేశమని మనమంతా స్వామి వివేకానంద, గురజాడ అప్పారావు వారసులం కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి కోరారు. అలాగే వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సీతం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ సందర్భంగా అన్న సంతర్పణ

మాధవధార, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



లైజర్ బాయ్స్‌లి ఆధ్వర్యంలో విద్యానగర్ మాధవధారలో శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 50, 51వ వార్డు కార్పొరేటర్ వాలిలాపల్లి ప్రసాద్, వెంకటరమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ నగర్, విద్యానగర్ జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఈ ప్రాంత వాసులు అందరికీ లేజర్ బాయ్స్ అయినా జయవర్ధన్ నాయుడు, అచ్యుత్, గౌరీ, భవాని, జెస్సు, వెంకీ, మోహన్, చరణ్, సాయి, ఛిన్న, టీముగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రాంతవాసులకు గౌరవ కార్పొరేటర్లకు లైజర్ బాయ్స్ ధన్యవాదాలు తెలియజేశారు.



## ఘనంగా గణపతి గరిక పూజ

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

దొండపర్తి అల్లూరి వారి వీధిలో వినాయక చవితి సందర్భంగా బాల గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో దొండపర్తి అల్లూరు వీధిలో అల్లూరి అప్పల రెడ్డి నివాసంలో ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజున గరిక పూజ ఘనంగా నిర్వహించారు. 13 రోజులు పాటు జరుగుతాయని ఇది బాల గణేష్ సేవ సమితి అసోసియేషన్ వారి కమిటీ సభ్యులు తెలిపారు గరిక పూజ కుంకుమ పూజ సహస్ర దీపారాధన రుద్రభిషేకం అన్నదానం లక్ష్మీ గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. 30న నిమజ్జన కార్యక్రమం ముగుస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## జగన్ రెడ్డి ఎన్ని జన్మలెత్తిన చంద్రబాబుకు అవినీతి మరక అంటించలేడు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు

చోడవరం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



జగన్ రెడ్డి ఎన్ని జన్మలెత్తినా చంద్రబాబుకు అవినీతి మరక అంటించలేడని చోడవరం తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద ఎస్సీ ఎస్టీ మైనారిటీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఘాటుగా సమాధానం చెప్పారు. తెలుగు ప్రజలే కాదు దేశ విదేశాలలో అభిమానించే ఆదర్శవంతమైన రీజనరి ఉన్న నాయకుడు చంద్రన్న ప్రతిక్షణం జనంలోనే ఉంటూ జనం కోసం పరితపిస్తూ నిరంతరం శ్రమిస్తూ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్న మన చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న సైకో జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసగించి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రాను, ప్రజలను అదో పాతాళానికి తొక్కి ప్రజల సొమ్ముతో విహారయాత్రలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. సైకో జగన్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన దగ్గర నుండి కక్ష తీర్చుకోవడానికి రగిలిపోతున్నారని, నాలాగే ప్రతిపక్ష నాయకుడు కూడా 16 రోజులైనా జైల్లో ఉండాలని జగన్ రెడ్డి సైకోల వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నిధులు దుర్వినియోగం అయ్యాయి అంటూ తప్పుడు కేసు పెట్టి చంద్రబాబును అరెస్టు చేశారని అలాగే సంబంధిత శాఖ కార్యదర్శి ప్రేమ చంద్రారెడ్డి మాత్రం కేసులో లేరని ఈ సందర్భంగా జగదీష్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు సమావేశంలో పాల్గొని విధానపరమైన నిర్ణయం తీసుకున్నారని విధులు విడుదలతో ఆయనకు ప్రత్యక్ష సంబంధం ఉండదని జగదీష్ అన్నారు. సిఐడి చీఫ్ సంజయ్ అడ్డగోలుగా అబద్ధాలతో బొకాయించడం సిగ్గుచేటని ఇదంతా జగన్ రెడ్డి కనుసన్నలలో జరుగుతుందని సిఐడి పోలీస్ ఉన్నత అధికారులను బెదిరించి నిరాధారమైన కేసులను జగన్మోహన్ రెడ్డి కావాలనే బనాయిస్తున్నారని ఇది పూర్తిగా అద్భుత కల్పన అని చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలో బయటకు వస్తారని ప్రజాక్షేత్రంలో జగన్ రెడ్డిని ఎండగట్టి తీరుతామని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), అనకాపల్లి ఎంపీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక మల్లి బాబు, ఎక్స్ ఎంపిటిసి పొట్నూరు మనితల్లి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, దేవరపల్లి వెంకట అప్పారావు నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతలు పాటించండి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

### మండలంలో ఐటిడిఏ పిఓ సుడిగాలి పర్యటన -అభివృద్ధి పనులు ఆకస్మిక తనిఖీ

ముంచంగిపుట్టు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త



భవన నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. మండలంలోని లబ్బూరులో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూలు నిర్మాణపు పనులను బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. భారీ వర్షంలోను పిఓ ముంచంగిపుట్టు మండలం లో సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి పనుల పురోగతిని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ డిసెంబరు నెలాఖరునాటికి ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూలు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. గడువులోగా పనులన్ని పూర్తి పూర్తి చేసి భవనం అప్పగించాలని చెప్పారు. రావిడిపుట్టు గ్రామస్తులు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని స్పందనలో ఫిర్యాదు చేసారు. గ్రామస్తుల అభ్యర్ధన మేరకు రావిడి పుట్టు గ్రామాన్ని సందర్శించారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం బంగారుమెట్ట గ్రామ సచివాలయం భవనం నిర్మాణపు పనులు పరిశీలించారు. ప్రాధాన్యతా భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రాధాన్యతా భవన నిర్మాణాలు పూర్తి చేసిన వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆ తరువాత కిలగాడ పంచాయితీ రాయపల్లి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడీ భవన నిర్మాణపు పనులు పరిశీలించారు. అంగన్వాడీ భవనాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అంగన్వాడీ భవనం పూర్తి చేసిన వెంటనే ప్రారంభిస్తామని చెప్పారు. ఆదిశగా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ కె.వేణుగోపాల్, ఎఇఇ జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం...గర్భిణులకు మేలు : సిడిపిఓ గౌరి

ఎటపాక, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



మండల పరిధిలోని లక్ష్మీపురం అంగన్వాడి కేంద్రంలో గురు వారం పోషక మాస ఉత్సవాల్లో భాగంగా గర్భిణుకు సిమంతా లను సిడిపిఓ గౌరి వైద్యాధికారి గౌతమి చేతులమీదుగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాధాన్యతను వాటి సద్వినియోగంపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్‌లో అందిస్తున్న పోషక విలువలు గురించి వివరిం చారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ శక్తినిచ్చే ఆకుకూరలు కూరగాయల ఎక్కువగా తీసుకోవాలని సూచిం చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు బాలింతలు ఆరోగ్యం కోసం ఎన్నో పోషకాహార పథకాలు అమలు చేస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార విలువలు కలిగిన ఆహారం అందిస్తుందని అన్నారు. గర్భిణులు బాలింతలు విధిగా ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ సహాయకులు అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణులు పాల్గొన్నారు.

## తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని వినూత్న నిరసన

హుకుంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు బెయిల్ మంజూరు చేయాలనీ అరకు పార్ల మెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో హుకుంపేట మండలం అండిబ పంచాయితీ గెడ్డలో అర్ధ నగ్నంగా కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో ఓటమి భయంతో జగన్ రెడ్డి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు వెనుక విద్వేషపూరిత ఆలోచనలు ఉన్నా యని ఆరోపించారు. స్కిల్ స్కామ్ కేసులో నారా చంద్రబాబు నాయుడు నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంబం ధించిన కేసులో అసలు పేరే లేని వ్యక్తిని ఆకస్మాత్తుగా అరెస్టు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రభు త్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి మరకలు ఉన్నాయి కాబట్టే చంద్రబాబు నాయుడు కూడా ఆ మరకలు అంటించాలనే ఉద్దేశంతోనే అరెస్టు చేశారని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని ఎలా అదుపులో తీసుకోవాలో కూడా తెలియని విధంగా జగన్ రెడ్డి చెప్పిందే వేదంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని చంద్రబాబు అరెస్ట్ ఘటన నిదర్శనంగా చెబుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని, ప్రతిపక్షం లేకుండా చేయాలన్నదే జగన్ రెడ్డి ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శివ, రాము, విశ్వనాథం, రవి, సింహాద్రి, రవికుమార్, బాలేష్, సాయి, సిసింద్రీ, గాటిల్ పాల్గొన్నారు.

## 2024 సార్వత్రిక ఎన్నికల్లో సిఎం జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి

గాజువాక, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి సిఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డినే ప్రజలు ఎన్నుకుంటారని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గాజువాక నియోజకవర్గం 4- క్లస్టర్ల మండల అధ్యక్షులుగా నియమితులైన క్లస్టర్ 1- ధర్మాల శ్రీనివాస్ క్లస్టర్ 2- రాజన వెంకటరావు, క్లస్టర్ 3- ఎస్ఎండి గౌస్, క్లస్టర్, 4- బొడ్డ గోవింద్‌లు గాజువాక వైకాపా ఇంచార్జ్ దేవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. అననంతరం గాజువాక మండల క్లస్టర్ ఇంచార్జ్‌లుగా నియమితులైన ధర్మాల శ్రీనివాస్, రాజన వెంకటరావు, ఎస్ఎండి గౌస్, బొడ్డ గోవింద్‌లను గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఘనంగా సత్కరించారు. శాలువా వేసి పుష్ప గుచ్ఛానిచ్చి ఘనంగా సత్కరించారు. గాజువాకలోని దేవన్ నివాసంలో గురువారం ఈ కార్యక్రమంలో తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ గుర్తించి ఇచ్చిన పదవులను అలంకారప్రాయంగా కాకుండా పదవులకు వన్నె తెచ్చే విదంగా వ్యవహారించాలని సూచించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసేవారికి పార్టీ తప్పక గుర్తిస్తుందని, అందుకు నిదర్శనమే వీరి నియామకం అని పేర్కొన్నారు.


## ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువత చురుకుగా పాల్గొనాలి

గాజువాక, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువత చురుకుగా పాల్గొనాలని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. నియోజకవర్గం పరిధి 79వ వార్డ్ షిరిడి సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వినాయక పూజ మహెూత్సవ సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమాన్ని గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి తిప్పల దేవన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. దేవన్ రెడ్డి మాట్లాడుతూ పండగలు, ఉత్సవాలు హిందువులు సంస్కృతికి ప్రతీకలని, మన సంస్కృతి, సాంప్రదాయాలపట్ల గౌరవంతో మెలగాలని, వాటి ఔన్నత్యాన్ని భావి తరాలకు అందించవలసిన భాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, షిరిడి సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ బే మారథాన్-2023 కోసం అధికారిక టీ-సర్టును ఆవిష్కరించిన వైవి.సుబ్బారెడ్డి

జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైజాగ్ బే మారథాన్-2023కోసం ప్రత్యేకమైన టీ-షర్ట్‌ను అధికారికంగా లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించినం దుకు థ్రిల్‌గా ఉన్నారు.మాజీ పార్లమెంట్ సభ్యుడు వైవి.సుబ్బారెడ్డి. ఈ టీ-షర్ట్ ఆవిష్కరణ మారథాన్‌కు ముందు ఒక అద్భుతమైన మైలురాయిని సూచిస్తుంది. వైజాగ్ వాసులకు మరపురాని సంఘటన. ఆరోగ్యవంతమైన వైజాగ్‌కుఐక్యత, నిబద్ధతకు చిహ్నంగా ఉన్నటీ-షర్ట్‌మారథాన్ స్ఫూర్తిని ప్రతిబింబించే డైనమిక్ డిజైన్‌నుకలిగి ఉంది. ఈ ఆదివారం జరగనున్న సవాలుతో కూడిన వైజాగ్ బే మారథాన్ కోర్సులో పాల్గొనే రన్నర్‌లు, పాల్గొనేవారు గర్వంగా ఈ టీ-షర్ట్‌ను ధరించవచ్చు. ఈ సందర్భంగా ఎంపి వైవిసుబ్బారెడ్డి ఈవెంట్ పట్లతన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, వైజగ్ బే మారథాన్ కేవలం ఒక రేసు కాదు:ఇది ఆరోగ్యం, శ్రేయస్సుకోసం మా సంఘం యొక్కఅంకితభావానికి సంబంధించిన వేడుక. తోటివారితో కలిసి ఈ టీ-షర్టును ధరించడం నాకుగర్వంగా ఉందని సుబ్బారెడ్డి తెలిపారు.

## డెంఎంసి సమావేశంలో 44 మందికి అక్రిడేషన్లు

7వ పేజీ తరువాయి..

రవి పట్టన్ శెట్టి తెలిపారు. ఇంతకు ముందు 234 మంది విలేకరులతోకలిపి మొత్తం 278 మంది ప్రింట్, టివి జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో కన్వీనర్ డిఐపిఆర్ఓ కె.ఇంద్రావతి కమిటీ సభ్యులు కె.చంద్రరావు, టి.రమేష్, వి.లోవరాజు, కె.చంద్రశేఖర్, షేక్ చాంద్ భాషా, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ బి.భానుమూర్తి, డిపిఆర్ఓ డి.సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## మోటోరోలా ఎడ్జ్ 40 నియో తాజా ఆఫరింగ్

జగదాంబ, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త

దేశంలోని ఉత్తమ 5జి స్మార్ట్‌ఫోన్స్ బ్రాండ్ అయిన మోటరోలా,ఈరోజు ఎడ్జ్‌సిరీస్‌లో తన తాజా ఆఫరింగ్ మోటోరోలా ఎడ్జ్ 40 నియోను ప్రకటించింది.ఈ పరికరము స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సాంకేతకతను అభివృద్ధి చేయుటకు, యూజర్స్‌కు మార్క్యూఫీచర్‌సతో కాస్ట్-ప్రభావిత ధరలలో ఎడ్జ్ కుటుంబపు మిషన్‌ను కలిగి ఉంది. ఆధునికతలోముందున్న, మోటోరోలా ఎడ్జ్ 40 నియో అందమైన, సన్ననతి డ్లెస్ ఎడ్జ్ డిజైన్‌లోపాంటోన్ క్యురేటెడ్ ట్రెండ్ సెట్టింగ్ రంగులలో ప్రవేశపెట్టబడింది. బ్లాక్ బ్యూటి సూథింగ్‌సి, కనీల్‌బే వంటిశక్తివంతమైన రంగుల ద్వారా వ్యక్తిగత శైలిని ప్రొత్సహిస్తుంద. మోటోరోలా ఎడ్జ్ 40 నియోలో విభాగం మొదటి ఐపి 68 అండర్ వాటర్ రక్షణ కల్గి ఉంది. 30 నిల వరకు1.5 మీటర్లతాజీనీటిలో మునిగిఉండడంతోపాటుప్రయసలేకుడా దుమ్ము, ధూళి, ఇసుకలను తట్టుకోగలదు,ఈ స్మార్ట్‌ఫోన్ కఠినమైన వాతావరణ పరిస్థితులను తట్టుకోగలదని ఆ సంస్థప్రతినిధి వెల్లడించారు.

# రాజకీయ నేత హామీలు ఇచ్చాడంటే అమలు చేయాలి



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**డబ్బు లేక సిఎం హామీలను అమలు చేయడంలేదు**
**మాజీ ఆర్థికమంత్రిగా చెబుతున్నా.. అమలుకాని హామీలు ఇవ్వొద్దు**
**పన్నుల రూపంలో వచ్చే ఆదాయం ఎంత? ఎఫ్ఆర్బిఎం ద్వారా వచ్చేది ఎంత? : బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ఏ రాజకీయ నాయకుడైనా హామీలు ఇచ్చా డంటే అమలు చేయాలని, కానీ సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలన్ని నీటి మూటల య్యాయని బిజెపి ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికలముందు పేదలకు 10 లక్షల డబుల్ బెడ్ ఇళ్లు ఇస్తామన్నారు. దాని జాడలేదని, నిరుద్యోగభృతి ఇప్పటి వరకు జాడలేదన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమా వేశంలో డా.ప్రకాష్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి తుల ఉమ, అశ్వద్థామరెడ్డి, సుభాషిణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ తెలంగాణ మీద దృష్టిసారించిందని, బిజెపి, నరేంద్రమోడి మాట ఇస్తే తప్పరని అన్నారు. మహిళా బిల్లు తెచ్చినందుకు ప్రధానికి నరేంద్రమోడికి దన్యవాదాలు తెలిపారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా? మనసు ఉంటే మార్గం ఉంటుందని అని చెప్పిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. కానీ నిరుద్యోగ భృతి, లక్ష రూపాయల రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇళ్ల 57 ఏళ్లకు పెన్షన్ ఇస్తా అని సంక్షేమంలో నెంబర్ వన్ అన్న కెసిఆర్ ఎందుకు అమలు చేయలేదు, మనసులేకనా? డబ్బులు లేకనా అంటూ ప్రశ్నించారు. మొదటి ఆర్థిక మంత్రిగా నేను అప్పుడే చెప్పినా హామీలు ఇవ్వడం కాదు, అమలు చేయడం ముఖ్యం అని అంటే అవహేళన చేశారు.

## సిఎం గారూ.. ఇంకెన్నాళ్లీ మోసాలు

### బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎంపి బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** సిఎం గారూ...ఇంకెన్నాళ్లీ ఈ మోసాలూ అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఈమేరకు పలు ప్రశ్నలను సంధించారు. పాలమూరును దత్తత తీసుకుంటానని ప్రకటించి ఆ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. కరీంనగర్‌ను డల్లాస్, న్యూయార్క్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని మోసం చేశారన్నారు. గజ్వేల్‌ను నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తానని హామిలు ఇచ్చి వాళ్లను కూడా మోసం చేశావని అన్నారు. ఇప్పుడు ఓట్లు దండుకునేందుకు కామారెడ్డి ప్రజలను మోసం చేసేందుకు సిద్దమయ్యారంటూ మండిపడ్డారు. కామారెడ్డి అభివృద్ధికి నిధులు కేటాయించాలనుకోవడంలో అభ్యంతరం లేదు కానీ, మిగిలిన నియోజకవర్గాల ప్రజలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నేరుగా ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలన్నారు. ఎములాడ రాజన్నకు యేటా రూ.100కోట్ల చొప్పున రూ.400కోట్లు ఇస్తానని చెప్పి దేవుడికే శఠగోపం పెట్టావన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం గొప్పగౌరవం

### మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలం ఇవ్వాలనే ప్రకటన కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ చేయడం ఉద్యమకారులకు ఇస్తున్న గొప్ప గౌరవంగా మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు. గురువారం విలేఖరులతో గాంధీభవన్‌లో మాట్లాడుతూ సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సంక్షేమ రాజ్యం స్థాపనకు వీలవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించిన సోనియాగాంధీకి అండగా ఉద్యమకారులు వుండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా ఏర్పాటైనా అసలైన ఆకాంక్ష నెరవేరలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలి.




బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న శ్రీనివాసగౌడ్, పొన్నాల లక్ష్మయ్య, మధుసూదనాచారి

## బిసిలను మోసగించిన ఘనత ప్రధానిదే

### సెప్టెంబర్ 19 బిసిలకు పీడదినం: జాజుల శ్రీనివాస్‌గౌడ్

### బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించకుండా ప్రధాని మోదీ బీసీలను మోసం చేసిన రోజు సెప్టెంబర్ 19 బీసీలకు పీడదినమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ ధ్వజమెత్తారు. గురువారం దోమలగూడలోని బీసీ భవన్‌లో బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున మహిళలతో కలసి ఆయన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తాను బీసీ వర్గానికి చెందిన వాడినని చెప్పుకుంటూ బీసీ లను నమ్మించి మోసం చేసిన ఘనత మోదీకే దక్కిందని విమర్శించారు. పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ బీసీ ప్రధాని అని మోడీని చెప్పుకోవటానికి సిగ్గనిపిస్తోందని హేళన చేశారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ మొదటి స్పీకర్‌గా బీసీలకు రాజకీయ రంగంలో 33శాతం రిజర్వేషన్లు కలినపంచాలని అసెంబ్లీలో తీర్మానం కేంద్రానికి పంపితే కేంద్రం పట్టించుకోకపోవటం దుర్మార్గమని ఆరోపించారు.

## హోంగార్డుపై దాడి కేసులో ఎనిమిది మందికి రెండేళ్ల జైలు

**హైదరాబాద్ (చార్మినార్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఓ హోం గార్డుపై దాడి చేసిన కేసులో పాతబస్తీ పార్థివాడకు చెందిన ఎనిమిది మందికి నాంపల్లి చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు 2 సంవత్సరాల 3 నెలలు జైలు శిక్ష విధించింది. హుస్సేనీఆలం పోలీస్ స్టేసన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ కథనం ప్రకారం.. 2018 సంవత్సరంలో హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్థివాడలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాస్‌పై కె.ధర్మ, కె.టీన, కె.అనికేత్, కె.రాజు, కె.బిబిచాంద్, సిహెచ్ శారద, బాబీ డియోల్, కె.సుశీల్ కుమార్ అలియాస్ టింకులు కలిసి దాడి చేశారు. అప్పటి ఎస్ఐ రామునాయుడు దర్యాప్తు చేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయిన మహేందర్ గౌడ్, సీతారాముడు ,శ్రవణ్ కుమార్, నవీన్‌లు బలమైన సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో ఎ.పి.పి. ఎం. సుధాకర్ ఫిర్యాదుదారుని తరుపున ప్రతివాదనాలు విన్న నాంపల్లి కోర్టు చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ డి.దుర్గా ప్రసాద్ ఎనిమిది మంది నింది తులకు రెండేళ్ల మూడు నెలలుజైలుశిక్ష విధించారని ఇన్‌స్పెక్టర్ ఎస్.సురేందర్ తెలిపారు.

## పండితులకు పదోన్నతులు కల్పించాలి

### విద్యాశాఖ మంత్రి సబితకు ఎస్ఎల్‌టిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతుల సమయంలోనే పండితులకు కూడా పదోన్నతులు కల్పించాలని స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎస్ఎల్‌టీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరైం గౌరీశంకర్‌రావు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పదోన్నతుల షెడ్యూల్ సమయంలోనే కోర్టు తీర్పు వెలువడే విధంగా కృషి చేయాలని మంత్రిని కోరినట్టు వారు తెలిపారు. స్పందించిన మంత్రి అదే విషయం పట్ల నిరంతరం అధికారులతో సంప్రదిస్తున్నామని.. ఒకటి, రెండు రోజుల్లో తీర్పు వెలువడుతుందని పండితుల పదోన్నతులు జరుగుతాయని మంత్రి విశ్వాసంగా చెప్పారని అసోసియేషన్ నేతలు తెలిపారు. తాము ఎంతో కాలంగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నామని .. ప్రభుత్వం ఎప్పుడో ఉత్తర్వులను ఇచ్చినప్పటికీ వాటిపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో పండితుల పదోన్నతులు వాయిదా వడ్డాయని.. అప్పటి నుంచి వాయిదా వడుతూనే వస్తున్నాయన్నారు. కనీసం ఈ షెడ్యూల్‌లోనైనా పదోన్నతులు కల్పించాలని వారు మంత్రిని కోరినట్టు తెలిపారు.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 91 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-21. | 95 | పూసెం ముత్తమ్మ భర్త ముత్తయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ మంగమ్మ | రోడ్డు | యస్.సీతారామయ్య | యస్ సింగయ్య | .. |
| 92 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-21/1 | 96 | సోడి సీతరామయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ కన్నయ్య | రోడ్డు | యస్. బజారు | పి ముత్తమ్మ | జామ-1 |
| 93 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-22. | 97 | మడకం బజారు తండ్రి వెంకయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ రాజమ్మ | రోడ్డు | యస్.దేవయ్య | యస్ సీతారామయ్య | మామిడి-1 జామ-1 సీతాఫలం-2 |
| 94 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-23. | 98 | మడకం దేవయ్య తండ్రి పిచ్చయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు తాటాకుల పాక సిమెంటు రేకుల బాత్‌రూమ్ పవటి మిద్ది | ఖాళీ | రోడ్డు | యస్.మహాలక్ష్మి | యస్ బజారు | నిమ్మ-2 జామ-2 |
| 95 | 13/3 | ప్రభుత్వ మెరక | 2.24. | 99 | మడకం మహాలక్ష్మి భర్త పిచ్చయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ | రోడ్డు | యస్.జోగయ్య | యస్ దేవయ్య | .. |
| 96 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-25/1<br>2-25 | 100 | సోడి కృష్ణవేణి భర్త జోగయ్య<br>సోడి బుల్లెమ్మ భర్త జోగయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంటషెడ్ తాటాకుల పందిరి | ఖాళీ | రోడ్డు | యస్.మహాలక్ష్మి | యస్ మహాలక్ష్మి | కొబ్బరి-3 నిమ్మ-2 దానిమ్మ-1 అశోక-2 వేప-1 సుబాబుల్-1 నేరేడు-1 టేకు-4 |
| 97 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | 2-39 | 101 | సోడి లక్ష్మణ్ తండ్రి తమ్మయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంటషెడ్ | ఖాళీ | యస్.రాజు | పి.తమ్మయ్య | యస్ బుల్లెమ్మ | జామ-1 తాటి-1 |
| 98 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | 2-38 | 102 | సోడి రాజులు తండ్రి దూలయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ లక్ష్మణ్ | యస్.మహాలక్ష్మి | పి నాగదేవిక | యస్ కృష్ణవేణి | .. |
| 99 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | 2.37 | 103 | సోడి వెంకయ్య తండ్రి నాగులు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ రాజులు | రోడ్డు | గ్రామపంచాయితీ | యస్ బుల్లెమ్మ | .. |
| 100 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | | 104 | గ్రామ పంచాయితీ | ఆర్‌సిసి రూఫ్ | ఖాళీ | రోడ్డు | పోస్టు ఆఫీస్ | యస్ వెంకయ్య | .. |
| 101 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | | 105 | పోస్టు ఆఫీస్ | సిమెంటు రేకుల ఇల్లు | యస్ రామయ్య | రోడ్డు | సిసి రోడ్ | గ్రామపంచాయితీ | .. |
| 102 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | 2-41 | 106 | సోడి రామయ్య తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల రూఫ్ బోర్‌వెల్ | పి జానకి | పోస్టు ఆఫీసు | సిసి రోడ్ | ఖాళీ | సీతాఫలం-1 |
| 103 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | 2-34 | 107 | పూసెం మణి దీపిక తండ్రి సిద్దయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పి తమ్మయ్య | యస్.రామయ్య | సిసి రోడ్ | యస్ రాజులు | జామ-1 |
| 104 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | 2-33 | 108 | పూసెం తమ్మయ్య తండ్రి లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ రాజయ్య | పి.మణిదీపిక | సిసి రోడ్ | యస్ లక్ష్మయ్య | జామ-1 |
| 105 | 12/4 | పోరంబోకు (ఇల్లు) | 2-32 | 109 | సోడి రాజయ్య తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు తాటాకుల పందిరి తాటాకుల వంటషెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | వి బాబురావు | పి.తమ్మయ్య | సిసి రోడ్ | ఖాళీ | జామ-1 |
| 106 | 12/10 | పోరంబోకు (ఇల్లు) | 2-31 | 110 | వెట్టి బాబురావు తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు | యస్ జయసుధ | యస్.రాజయ్య | సిసి రోడ్ | వి సత్యం | .. |
| 107 | 12/10 | పోరంబోకు (ఇల్లు) | 2-30 | 111 | వెట్టి సత్యం తండ్రి రాముడు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ దులయ్య | యస్.రాజయ్య | వి బాబురావు | యమ్ రత్తమ్మ | మామిడి-1 |
| 108 | 12/10 | పోరంబోకు (ఇల్లు) | 2-29/1<br>2-29/2 | 112 | మడకం రత్తమ్మ భర్త వెంకయ్య<br>మడకం వీరబాబు తండ్రి వెంకటేష్ | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ దులయ్య | ఖాళీ | వి సత్యం | యమ్ వెంకమ్మ | జామ-1 చింత-1 వేప-1 |
| 109 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-29. | 113 | మడకం వెంకమ్మ భర్త వెంకయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీ | ఖాళీ | యమ్ రత్తమ్మ | ఖాళీ | .. |
| 110 | 13/3 | ప్రభుత్వ మెరక | 2-28/2 | 114 | సోడి నారాయణ తండ్రి దులయ్య | తాటాకుల ఇల్లు | యస్ లక్ష్మయ్య | యమ్.వెంకమ్మ | ఖాళీ | యస్ లక్ష్మయ్య | .. |
| 111 | 12/10 | పోరంబోకు (ఇల్లు) | 2-27 | 115 | మడకం లక్ష్మయ్య తండ్రి వెంకయ్య | ఆర్‌సిసి రూఫ్ సిమెంటు రేకుల రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంటషెడ్ | యస్ పోసయ్య | వి.బాబురావు | యస్ దూలయ్య | యస్ దూలయ్య | మామిడి-3 సీతాఫలం-3 |
| 112 | 12/5 | పోరంబోకు (ఇల్లు) | 2-28/1 | 116 | సోడి దూలయ్య తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్ వీరభద్రం | యస్.నారాయణ | యస్ లక్ష్మయ్య | యస్ లక్ష్మయ్య | .. |
| 113 | 12/5 | పోరంబోకు (ఇల్లు) | 2-28 | 117 | సోడి లక్ష్మయ్య తండ్రి దూలయ్య | ఆర్‌సిసి రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల రూఫ్ షెడ్ | యస్ వీరభద్రం | యస్.నారాయణ | ఖాళీ | ఖాళీ | జామ-1 |
| 114 | 12/5 | పోరంబోకు (ఇల్లు) | 2-8/1 | 118 | సోడి రత్తమ్మ భర్త లచ్చయ్య | తాటాకుల ఇల్లు | యస్ వీరభద్రం | యస్.లక్ష్మయ్య | యస్ వీరభద్రం | ఖాళీ | .. |
| 115 | 12/5 | పోరంబోకు (ఇల్లు) | 2-26/1 | 119 | సోడి వీరభద్రం తండ్రి బోజ్జి | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల పందిరి | ఖాళీ | యస్.లక్ష్మయ్య | యస్ పోసయ్య | ఖాళీ | మామిడి-1 సీతాఫలం-1 నేరేడు-1 |
| 116 | 12/5 | పోరంబోకు (ఇల్లు) | 2-26/2 | 120 | సోడి పోసమ్మ భర్త బోజ్జి | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల పందిరి | ఖాళీ | యమ్.లక్ష్మయ్య | యస్ వీరభద్రం | యస్ వీరబాబు | కొబ్బరి-1 జామ-3 సీతాఫలం-1 వేప-1 సుబాబుల్-2 |
| 117 | 12/5 | పోరంబోకు (ఇల్లు) | 2-26 | 121 | సోడి వీరబాబు తండ్రి బోజ్జి | తాటాకుల ఇల్లు | ఖాళీ | సోలార్ | యస్ పోసమ్మ | ఖాళీ | .. |
| 118 | 12/5 | పోరంబోకు (ఇల్లు) | - | 122 | సోలర్ లైట్ | సోలార్ లైట్ | ఖాళీ | ఖాళీ | యస్ వీరబాబు | ఖాళీ | .. |
| 119 | 18/2 | ప్రభుత్వ మెరక | - | 123 | కట్టం అక్కమ్మ తండ్రి తమ్మయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | : | : | : | : | .. |
| 120 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-61 | 124 | కట్టం లక్ష్మణరావు తండ్రి వీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ తాటాకుల షెడ్ | క.విజయ్‌కుమార్ | రోడ్ | ఖాళీస్థలం | క.సరోజిని | మునగ-1 |
| 121 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-63 | 125 | కట్టం విజయ్‌కుమార్ తండ్రి వీరయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క.వెంకటేష్ | క.లక్ష్మణరావు | ఖాళీస్థలం | క.కన్నమ్మ | బాదం-1 జామ-1 |
| 122 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-61/2 | 126 | కట్టం వీరయ్య తండ్రి లచ్చయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | క.కన్నమ్మ | క.విజయ్‌కుమార్ | క.వినరాజులు | మునగ-1 టేకు-1 వేప-1 |
| 123 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-62 | 127 | కట్టం వెంకటేశ్వర్లు తండ్రి పెదరాజులు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | క.విజయ్‌కుమార్ | ఖాళీస్థలం | క.వీరయ్య | .. |
| 124 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-61/1 | 128 | కట్టం కన్నమ్మ భర్త వెన్నకేశవరావు | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క.వీరయ్య | రోడ్ | క.విజయ్‌కుమార్ | క.వినరాజులు | జామ-1 నిమ్మ-1 |
| 125 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-60<br>2-60/1 | 129 | కట్టం వినరాజులు తండ్రి లచ్చయ్య<br>కట్టం వీరేష్‌కుమార్ తండ్రి వినరాజులు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ మోటర్‌బోర్ | ఖాళీస్థలం | రోడ్ | క.కన్నమ్మ | క.శ్రీను | మామిడి-1 జామ-3 దానిమ్మ-1 |
| 126 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-59 | 130 | కట్టం శ్రీను తండ్రి పెదరాజులు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క.రామయ్య | రోడ్ | క.వినరాజులు | క.పెరుమాళ్ళు | .. |
| 127 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-58 | 131 | కట్టం రామయ్య తండ్రి పెదరాజులు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల షెడ్ వంట పాక | ఖాళీస్థలం | క.శ్రీను | క.వీరయ్య | క.నాగమణి | మామిడి-1 కొబ్బరి-1 సీతాఫలం-1 నిమ్మ-1, జామ 2 టేకు-1 |
| 128 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-56 | 132 | కట్టం నాగమణి భర్త పెదరాజులు | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ కోళ్ల పాక | ఖాళీస్థలం | క.పెరుమాళ్ళు | క.రామయ్య | ఖాళీస్థలం | దానిమ్మ-1 నిమ్మ-1 బాదం-1 రావి-1 జావ్వి-1 |
| 129 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-55 | 133 | కట్టం పెరుమాళ్ళు తండ్రి పెదరాజులు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | క.నాగమణి | రోడ్ | క.శ్రీను | ఖాళీస్థలం | సీతాఫలం-1 నిమ్మ-3 దానిమ్మ-1 |
| 130 | 12/2 | పోరంబోకు (ఇల్లు) | 2-53 | 134 | కట్టం భద్రమ్మ భర్త వెంటయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్.రాంబాబు | రోడ్ | ఖాళీస్థలం | రోడ్ | మామిడి-2 జామ-1 సీతాఫలం-1 |
| 131 | 12/2 | పోరంబోకు (ఇల్లు) | 2-50 | 135 | మచ్చు రాంబాబు తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక | ఖాళీస్థలం | క.భద్రమ్మ | ఖాళీస్థలం | రోడ్ | సీతాఫలం-1 నిమ్మ-1 |
| 132 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-48/1 | 136 | ఫీసం భద్రయ్య తండ్రి ధర్మయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఐ.లాలమ్మ | రోడ్ | చింత-1 |
| 133 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-48 | 137 | ఫీసం ముత్తమ్మ భర్త ధర్మయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు | ఖాళీస్థలం | పి.భద్రయ్య | ఐ.లాలమ్మ | రోడ్ | .. |
| 134 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-47 | 138 | ఇరకం లాలమ్మ భర్త ముత్తయ్య | తాటాకుల రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పి.నారాయణ | పి.భద్రయ్య | జామ-2 మునగ-1 సుబాబుల్-2 |
| 135 | 12/1 | ప్రభుత్వ మెరక | 2-46 | 139 | ఫీసం నారాయణ తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ వంటపాక | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఐ.లాలమ్మ | మునగ-1 సీతాఫలం-1 వేప-1 సుబాబుల్-1 |
| 136 | 12/2 | పోరంబోకు (ఇల్లు) | 2-54/2 | 140 | మడకం మహాలక్ష్మి భర్త రాజయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్.భద్రయ్య | రోడ్ | రోడ్ | యస్.లక్ష్మి | సీతాఫలం-3 |
| 137 | 12/2 | పోరంబోకు (ఇల్లు) | 2-54/1 | 141 | మడకం భద్రయ్య తండ్రి ముత్తయ్య | ఆర్‌సిసి రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యమ్.మహాలక్ష్మి | యమ్.బజారు | రోడ్ | సిసి రోడ్ | జామ-2 కొబ్బరి-1 సీతాఫలం-10 |
| 138 | 12/2 | పోరంబోకు (ఇల్లు) | 2-52 | 142 | మడకం బజారు తండ్రి చిన్నబ్బి | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | యమ్.శ్రీరాములు | యమ్.భద్రయ్య | రోడ్ | యస్.శ్రీరంజని | జామ-1 సీతాఫలం-1 |
| 139 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-51 | 143 | మచ్చు శ్రీరాములు తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | యమ్.బజారు | రోడ్ | ఖాళీస్థలం | జామ-1 |
| 140 | 12/2 | పోరంబోకు (ఇల్లు) | 2-40 | 144 | సోడి లక్ష్మి భర్త రామయ్య | ఆర్‌సిసి రూఫ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ | యస్.రామయ్య | రోడ్ | రోడ్ | రోడ్ | మామిడి-1 సీతాఫలం-1 |
| 141 | 12/2 | | 2-41/1 | 145 | సోడి నాగేశ్వరరావు తండ్రి రామయ్య | సిమెంటు రేకుల ఇల్లు | సిరామణి | యస్.లక్ష్మి | రోడ్ | రోడ్ | కొబ్బరి-1 మామిడి-2 జామ-2 నేరేడు-1 |
| 142 | 12/2 | పోరంబోకు (ఇల్లు) | 2-41/2 | 146 | సోడి శ్రీరంజని భర్త రామారావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్‌షెడ్ | ఖాళీస్థలం | యస్.నాగేశ్వరరావు | యమ్.బజారు | రోడ్ | .. |
| 143 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-42 | 147 | వెట్టి బుచ్చయ్య తండ్రి రాముడు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.కన్నయ్య | ఖాళీస్థలం | యస్.సరోజిని | రోడ్ | జామ-1 |
| 144 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-49 | 148 | సోడి తమ్మయ్య తండ్రి దూలయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పి.భద్రయ్య | ఖాళీస్థలం | రోడ్ | వి.బుచ్చయ్య | .. |
| 145 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-43 | 149 | సోడి కన్నయ్య తండ్రి బజారు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | యస్.కన్నమ్మ | వి.బుచ్చయ్య | రోడ్ | రోడ్ | జామ-4 సీతాఫలం-2 |

7వ పేజీ తరువాయి...

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## మోటారు సైకిల్ వేలం : ఎస్‌ఈబీ సి.ఐ దర్మారావు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ఎస్.కోటలోని ఎస్‌ఈబీ కార్యాలయం వద్ద ఈ నెల 22వ తేదీన మోటారు సైకిల్ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఈబీ సి.ఐ ఎస్.దర్మారావు తెలిపారు.గతంలో ఎక్సైజ్ కేసులో పట్టుబడిన మోటారు సైకిల్‌కు సంబంధించి వేలం పాటను నిర్వహిస్తున్నామని ఆసక్తిగలవారు అదేరోజు పది గంటలకు కార్యాలయం వద్దకు రావాలని సిఐ దర్మారావు తెలిపారు.

## చంద్రబాబుతో మేము పోస్టు కార్డులు టీడీపీ

గుర్ల, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి, చీపురుపల్లి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు నాగులపల్లి నారాయణరావులు చంద్రబాబుతో మేము సందేశాన్ని పోస్టుకార్డులు రాసి పంపిన కార్యక్రమాన్ని తెట్టంగి గ్రామంలో గురువారం ప్రారంభించారు. కార్డులో సందేశం మేరకు చంద్రన్న యోగక్షేమాలు కోరుతూ ఉత్తరాన్ని రాజమండ్రి సెంట్రల్ జైలు చిరునామాకు పంపించారు. ఆయనకు తామంతా అండగా ఉంటామని క్షేమంగా, ధైర్యంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే ఇప్పటి వరకు మీరు మాకు అండగా ఉన్నారు. ఇకనుంచి మీకు మేము అండగా ఉంటాం అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెన్ని సన్యాసినాయుడు మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతో తమ అధినేతను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. ఆయన నిప్పులాంటి వారని 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఏనాడూ చిన్న ఆరోపనలు కూడా రాలేదని గుర్తు చేశారు. కార్యకర్తలంతా ఈ సందేశాన్ని పంపాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జమ్ము చిన్న అప్పలనాయుడు, గ్రామ పార్టీ అద్యక్షుడు గేదెల లక్ష్మినాయుడు గ్రామ యువత పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్య సంరక్షణ కార్డులను సద్వినియోగం చేసుకోండి



వేపాడ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు ద్వారా ఉచితంగా వైద్య సేవలు వినియోగించుకోవాలని ఎస్.కోట ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు బి.చలపతిరావు కోరారు. బుధవారం జాకేరు రైతు భరోసా కేంద్రం పరిధిలో ఉచిత పశువైద్య శిబిరం, పశు విజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడి ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పశుఆరోగ్య సంరక్షణ కార్డుల ద్వారా వైద్యం వేయించుకున్నట్లయితే పూర్తిస్థాయిలో పశువులు చరిత్రను నమోదు చేయడం జరుగుతుందని తద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతాయని సూచించారు. అలాగే ఉచిత పశువైద్య శిబిరంలో 28 పశువులకు తనిఖీలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొద్దాం పశువైద్యాధికారి డాక్టర ఎం.అనిల్‌కుమార్, గ్రామపెద్ద బి.అప్పలనాయుడు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్‌ల బకాయిలను తక్షణమే వసూలు చేయాలి

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



నగరంలోని దుకాణాలకు సంబంధించి ట్రేడ్‌లైసెన్స్‌ల బకాయిలను తక్షణమే వసూలు చేయాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి ఆదేశించారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఇంతవరకు 1803 దుకాణాలకు సంబంధించి ట్రేడ్‌లైసెన్స్‌లను మంజూరు చేశామన్నారు. చాలా కాలంగా కొంత మంది దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వారిపై ప్రత్యేకంగా దృష్టిసారించి యుద్ధప్రాతిపదికన ట్రేడ్‌లైసెన్స్ బకాయిలు వసూలు చేయాలన్నారు. ఈ బకాయిల వసూళ్లకు సంబంధించి పారిశుద్ధ్య పర్యవేక్షకులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. సచివాలయాల పరిధిలో ఉన్న దుఖాణాలకు సంబంధించి పాత బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ ఐ.రమేష్‌రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, సలీంరాజు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ఉద్యోగాల్లోను కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలి : మాజీ ఎం.పి బొత్స ఝాన్సీలక్ష్మి

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త




చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన కేంద్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగాలను కూడా 33శాతం రిజర్వేషన్ కలి ్పంచాలని మాజీ ఎం.పి బొత్స ఝాన్సీ లక్ష్మి కోరారు. పార్లమెంటరీయన్‌గా చట్టసభల్లో ఉద్యోగాల్లో విద్యావకాశాలు అన్నింటిలోను మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నదే తమ అభిప్రాయమని ఆమె చెప్పారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆమె ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ సిపి ప్రభుత్వం 50 శాతానికి పైగా స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించి దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. పార్లమెంటు సభ్యురాలిగా తాను 2012లో మహిళలకు అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీనంలో నడిచే కార్పొరేషన్లు, బ్యాంకుల్లో ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని లోక్‌సభలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశ పెట్టామన్నారు. కుటుంబ బరువు బాధ్యతలతో భారతంలో మహిళలు విద్యా ఉద్యోగాలకు దూరమవుతున్న దృష్టి సారించలేదని, అందువల్ల కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అన్ని ఉద్యోగాల్లోను 33 శాతం ఉద్యోగాలను మహిళలకు రిజర్వ్ చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు. తాను పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నప్పుడు 2010 మహిళా బిల్లు పార్లమెంటు ముంగిటకు వచ్చినా పాస్ కాలేదన్నారు. 2010లో రాజ్యసభ దీనిని ఆమోదించిందని ఆమె గుర్తు చేశారు. ఈ బిల్లుకు వైఎస్సార్ సిపి పూర్తి మద్దతును ప్రకటించి తమది మహిళ పక్షపాతి ప్రభుత్వమని మరోసారి పార్లమెంటు సాక్షిగా జగన్మోహన్‌రెడ్డి చాటుకున్నారన్నారు. ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా ఈ బిల్లులో మార్పులు చేర్పులకు అవకాశం కల్పించడం ముదావహన్నారు. కోవిడ్ కారణంగా ఆగిన జనగన, పార్లమెంటు నియోజకవర్గ పునర్విభజనకు కేంద్రం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేస్తే మంచిదని ఝాన్సీ అన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రత్యేక పూజలు

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నగరంలోని వెన్నెల వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధివినాయక స్వామి మండపంలో గురువారం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబునాయుడు అవినీతిపరుడు కాదని అరెస్టు చేసి మానసికంగా హింసించడం వైసిపి ప్రభుత్వానికి తగదన్నారు. లేనిపోని ఆరోపణలు చేసి అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ప్రజావ్యతిరేక కార్యక్రమాల్లో పాల్పడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పదని, ఇప్పటికే ప్రజలు జగన్‌పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆమె తెలిపారు. చంద్రబాబునాయుడు అరెస్టును తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశం మొత్తం మీద అనేక రాష్ట్రాల్లో తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారని గీత చెప్పారు.

## వైకాపా అధ్యక్షుడు కృష్ణంనాయుడుకి ఆత్మీయ సత్కారం

గరివిడి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



గరివిడి మండల వైకాపా అధ్యక్షుడుగా నియామకం అయిన మాజీ ఎంపిపి కోణిశి కృష్ణంనాయుడుకి గరివిడిలో ఆత్మీయ సత్కారం లభించింది. వైకాపా గరివిడి పట్టణ నాయకులు కోణిశిని ఘనంగా సన్మానించారు. ఆయన సేవల్ని కీర్తించారు. కొండపాలెంలో సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్, డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, వార్డు సభ్యులు వినినిగిరి ఈశ్వరరావు, మజ్జి సంతోష్, పుక్కెళ్ల నాగేశ్వరరావు, వాల్లె శ్రీనివాసరావు, కింతాడ కిరణ్‌తోపాటు, పి.కుమార్, నీలాతి సూర్యనారాయణ తదితరులు పాల్గొని దుశ్శాలువతో సత్కరించారు. కాగా కృష్ణంనాయుడుకి కొండపాలెంకి చెందిన ప్రాథమిక సభ్యుడు వరిరెడ్డి లక్ష్మణ, యడ్ల సూర్యారావు, బొండపల్లి వెంకటరావు, తదితరులు కూడా సత్కరించి ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.

## ఘనంగా గురజాడ అప్పారావు 161 జయంతి



బాడంగి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక గ్రంథాలయంలో ఘనంగా గురజాడ అప్పారావు 161వ జయంతి వేడుకలు గ్రంథాలయ అధికారి ఆర్.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పింద్రంగి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు రవిబాబు చేతులు మీదుగా మహాకవి గురజాడ అప్పారావు చిత్ర పటానికి పూలమాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన గావించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురజాడ 1862 సెప్టెంబర్ 21 జన్మించారు. ప్రముఖ తెలుగు యువత గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరిపక్వనకు ప్రయత్నించిన మహాకవి తెలుగు సాహిత్యానిన సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఉల పాఠకులు, విద్యార్థులు పాల్గొని ఘనంగా నిశాళులు అర్పించారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు



### టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త

సిఎం జగన్మోహనరెడ్డి రాజకీయ కక్షతోనే టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించారని టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆరోపించారు. చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో నెల్లిమర్లలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం గురువారం నాటికి 9వ రోజుకు చేరింది. ఈ శిబిరాన్ని ఉద్దేశించి బంగార్రాజు మాట్లాడుతూ అక్రమ కేసులు కోర్టులో నిలబడబోవని, పార్టీ శ్రేణులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు.చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆయన నొక్కి చెప్పారు. సిఎం జగన్ ఆడుతున్న రాక్షస రాజకీయ నాటకంలో ఈ అరెస్టులు ఒక భాగమని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుపై దేశంలోని అన్ని ప్రాంతాల నాయకులు ఖండిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయకేతనం ఎగురవేసి తిరిగి అధికారంలోనికి వస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ శిబిరంలో గురువారం భోగాపురం మండలానికి చెందిన పలు గ్రామాల మత్స్యకారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు దీక్షవహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదరి ్శ మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, నెల్లిమర్ల, భోగాపురం, పూసపాటిరేగ మండల కమిటిల అద్యక్షులు కడగల ఆనంద్‌కుమార్, కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు, సీనియర్ నాయకుడు పతివాడ తమ్మినాయుడు, అప్పలనాయుడు, మత్స్య కార నాయకులు రాష్ట్ర మత్స్యకార సాధికారిత కన్వీనర్ మైలపల్లి సింహాచలం, బిసి సాధికారిత నాయకులు దంగా భూలోక, మైలపల్లి తాత, ముక్కాం ఎంపీటీసీ బాబాజీ, మైలపల్లి ఎల్లాజీ,బర్రి నూకరాజు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పసుపులేటి గోపి, తూర్పుకాపు సాధికారిత కమిటి జిల్లా కన్వీనర్ చింతపల్లి రమణ, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్,నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, తెలుగుయువత జిల్లా నాయకుడు కర్రోతు రాజు,మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, సరగడ తోగుల్‌రెడ్డి పాల్గొన్నారు

## గురజాడ రచనల ద్వారా తెలుగు భాషకు కీర్తి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి బంగార్రాజు

నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త



మహాకవి గురజాడ రచనల ద్వారా తెలుగు భాషకు ప్రపంచ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు లభించాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్లలో గురువారం గురజాడ జయంతి ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా బంగార్రాజు మాట్లాడుతూ గురజాడ రచనల ద్వారా ప్రజల్లో సామాజిక స్పృహ కల్పించారని, ఎన్నో సామాజిక రుగ్మతలకు పరిష్కారం సూచించారని అన్నారు. తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. గురజాడను అనునిత్యం స్మరించుకోవాల్సిన బాధ్యత తెలుగువారిపై ఉందని బంగార్రాజు పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, భోగాపురం, పూసపాటిరేగ మండల కమిటిల అద్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు, సీనియర్ నాయుడు పతివాడ తమ్మినాయుడు, అప్పల నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, కర్రోతు రాజు, పసుపులేటి గోపి, పిన్నింటి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు

## నెల్లిమర్లలో నేడు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం

నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఈ నెల 22న శుక్రవారం ఉదయం పది గంటలకు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గిడుతూరు రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరానికి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ , వివిధ శాఖల జిల్లా స్థాయిఅధికారులు హాజరు కానున్నారని అన్నారు. మండల ప్రజలు తమ సమస్యలపై ఈ కార్యక్రమంలో వినతి పత్రాలు ఇవ్వవచ్చని అన్నారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామారావుసూచించారు.

## నెల్లిమర్ల తహసీల్దార్‌కు ధర్మరాజు బాధ్యతలు స్వీకరణ

నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త

నెల్లిమర్ల తహసీల్దార్‌గా ధర్మరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన విశాఖ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇంతకు వరకు ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన కెవి రమణరాజు జూలై 31న స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి హెచ్‌డిటి శైలజ పూర్తి అదనపు బాధ్యతలను నిర్వర్తించారు.ఈ సందర్బంగా ధర్మరాజు విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని, ప్రజల తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## పోరాటాల ద్వారా స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించుకోవాలి



### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు లోకనాథం

నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త


పోరాటాల ద్వారా విశాఖ స్టీల్ ప్లాంటును పరిరక్షించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాదం పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంటు పరిరక్షణ- ఉక్కు రక్షణ యాత్ర పేరిట సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నెల్లిమర్ల చేరుకుంది. యాత్రకు ప్రజా సంఘాలు స్వాగతం పలికి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా స్థానిక మొయిద జంక్షన్‌లో జరిగిన సభలో ర్యాలీని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సబ్యుడు లోకనాథం మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటు పరం కాకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ పరిశ్రమగానే ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని అన్నారు.దేశంలో మోడీ నేతృత్వంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మకాలు జరుపుతున్నదని అన్నారు. దీనిలో భాగంగానే భారత జీవిత భీమా, బిఎస్ఎన్ఎల్, రైల్వేలతో పాటు ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరంచేయడం, అమ్మకాలు చేసేందుకు పూనుకుంటున్నదని అన్నారు. స్టీల్ ప్లాంటు యూనియన్ నాయకులు రామారావు,సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, నాయకులు రెడ్డి శంకరరావు, టివి రమణ, ఎ.జగన్మోహనరావు, బి.సుధారాణి, బి.రమణ, పి.రామ్మోహనరావు, పి.రమణమ్మ, కిల్లంపల్లి రామారావు,బత్సల సూర్యనారాయణ, బాబూరావు, హరిబాబు,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## రామతీర్థంలో ఘనంగా వెంకటేశ్వరస్వామి ఊరేగింపు

నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారిని తిరువీధుల్లో ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమాన్ని అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణ్‌కుమార్‌లతో పాటుగొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్ తదితరులు నిర్వహించారు. బక్తులు పాల్గొన్నారు



## నిరసన తెలిపిన టీడీపీ గిరిజన విభాగం

కురుపాం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గిరిజన విభాగం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి సమక్షంలో రిలే నిరాహారదీక్ష చేశారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కురుపాం మండల పార్టీ కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ కన్వీనర్ పాడి సుందర్శనరావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోల రంజిత్‌కుమార్, అరుకు పార్లమెంటు ఎస్.టి సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, క్లస్టర్ ఇన్‌చార్జి ఇ.వెంకటరావు, ఎస్.టి సెల్ సభ్యులు తాడంగి రామారావు, మాసయ్య గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణరాజు దీక్షకు రవిశేఖర్ మద్దతు

నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా పూసపాటిరేగ మండలం కనిమెల్ల గ్రామంలో టిడిపి నాయకుడు దంతులూరి సూర్యనారాయణరాజు తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ సంఘీభావం తెలిపారు. గురువారం ఆయన చేస్తున్న శిబిరం వద్దకు రవిశేఖర్ వెళ్లి ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్బంగా రవిశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై టిడిపి కార్యకర్తలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీస్సులు చంద్రబాబునాయుడుకు నిండుగా ఉన్నాయని, ఆయన త్వరలోనే నిర్దోషిగా బయటకు వస్తారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ సత్తా ఏమిటో చూపించేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. వైసిపి నాయకులకు ఓటమి తప్పదని రవిశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, రెడ్డి వేణు, నడిపేన అప్పలస్వామినాయుడు, నడిపేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రం 'టీ షర్టు'లతో కొత్త ఉత్సాహం



గజపతినగరం, సెప్టెంబరు 21 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా గజపతినగరంలో గత తొమ్మిది రోజులుగా పార్టీ సీనియర్ నాయకుడు కరణం శివరామకృష్ణ నడిపిస్తున్న రిలే నిరాహార దీక్షలకు కొత్త ఊపిరి తీసుకువచ్చారు. కార్యకర్తలు ,నాయకులు మరింత ఉత్సాహంతో ఉద్యమంలో పాల్గొనేందుకు వీలుగా చంద్రబాబు,తను ఉన్న పసుపు రంగు టీషర్టులను ముద్రించి కార్యకర్తలకు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం ఆ టీషర్టులను ధరించి దీక్ష శిబిరంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.టీ షర్టుల ముద్రణ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపిందని పలువురు నాయకులు అభిప్రాయ పడ్డారు.కరణం శివరామకృష్ణ నాయకత్వ తీరును అభినందించారు

## ఆశ్రమ పాఠశాలలో గురజాడ జయంతి

సీతంపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



ప్రముఖ రచయిత గురజాడ అప్పారావు జయంతి వేడుకలను స్థానిక గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాటశాలలో ఎంతో ఘణంగా నిర్వహించారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిప్యూటి డిఇఓ లిల్లీరాణి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహిం చారు. ప్రముఖ రచయిత గురజాడ అప్పారావు చిత్రపతానికి హెచ్‌ఎం లిల్లీరాణి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతు గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని అన్నారు.తెలుగు సాహిత్యాన్ని సుసంపన్న ం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరని అన్నారు.కన్యాశుల్కం వంటి గొప్ప రచనలను రచించారన్నారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ అమల,ఉపాధ్యాయ సిబ ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడరు : గొంప కృష్ణ

శృంగవరపుకోట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త




చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడరని నిర్ధోషిగా బయటకు వస్తారని రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి యువనేత గొంపకృష్ణ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్‌ను ఖండిస్తూ ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద గొంపకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన రిలేనిరాహారదీక్షలు కార్యక్రమం గురువారం పదోరోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గొంపకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి శూన్యం ప్రజల సంక్షేమం లేదు, పరిపాలన చేతకాదు కేవలం అవినీతి ఆరాచకాలే ధ్యేయంగా ముఖ్యమంత్రి సైకో జగన్ పరిపాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విదానాలపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అదేవిధంగా చంద్రబాబుపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేశారని ఆయన తెలిపారు. సైకో సీఎం జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. అనంతరం సైకో పాలన పోవాలి సైకిల్ పాలనా కావాలంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జామి మండల టీడీపీ అద్యక్షుడు లగుడు రవికుమార్, నియోజకవర్గ టీడీపీ మహిళల అద్యక్షుడు గుమ్మడి భారతి, విశాఖ పార్లమెంటు ఉపాధ్యఓఉడు రాహుల్, చంద్రశేఖర , మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, జామి మండల మాజీ అధ్యక్షుడు రెడ్డి పైడిబాబు, నియోజకవర్గంలో ఉన్న పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు, తెలుగు యువత తెలుగు మహిళ, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కమీషనర్‌గా జయరాం బాధ్యతలు

సాలూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ నూతన కమీషనర్‌గా గురువారం ఉదయం జయరాం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇదే మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహించారు. ఈ మధ్యన కమీషనర్‌గా హనుమంత్ శంకరరావు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కి అరస్టు అవ్వడం జరిగింది. దీంతో ఇన్‌చార్జి కమీషనర్‌గా ఏఈ సూరినాయుడుని నియమించిన అతను శెలవు పెట్టడంతో మున్సిపాలిటీ పనులు అక్కడికక్కడే స్తంభించుపోయాయి. ఎట్టకేలకు ఇప్పుడు జయరాం కమీషనర్ బాధ్యత స్వీకరించడంతో సమస్య కొలిక్కి వచ్చింది. ఈ సందర్బంగా మున్సిపల్ సిబ్బంది ఆయనకు బోకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జయరాం మాట్లాడుతూ కమీషనర్‌గా సాలూరు మున్సిపాలిటీకి రావడం చాలా ఆనందంగా ఉందని, మున్సిపల్ సమస్యలతో పాటు పట్టణ సమస్యలు కూడా పరిష్కరిస్తానని తెలిపారు.

## చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దారుణం



రామభద్రపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

సంవత్సరాలుగా రాష్ట్ర, దేశ అభివృద్ధి అంశాలపై, గొప్ప వ్యక్తిగా పేరుపొందిన నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం దారుణమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కడిగిన ముత్యంలా చంద్రబాబునాయుడు బయటకు వస్తారని ప్రజల్లో సానుభూతి పెరిగిందన్నారు. దేశంలో తెలుగు ప్రజలంతా దర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారని, జగన్మోహన్‌రెడ్డి కక్షపూరితంగా అరెస్టు చేయించారన్నారు. జగనో ్మహన్‌రెడ్డి తన తండ్రి అధికారాన్ని వినియోగించుకుని అక్రమ ఆస్తులను సంపాదించుకుని, కోడి కత్తి కేసు వాళ్ళ చిన్నాన్న కేసులతో పాలన సాగించడం ఎంతవరకు సమంజసమన్నారు. నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి లక్ష మందిపైగా ఉద్యోగాలు ఇచ్చినందుకు అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ఎంత బాధాకరంగా ఉందన్నారు. మరోక ఆరు నెలల్లో వైకాపా పార్టీ సర్కార్ గద్దె దించడం ఖాయమని ప్రజలు సరైన గుణపాఠం ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ప్రజల్లో చంద్రబాబుకు విశ్వాసం పెరుగుతుందని బావించిన జగన్మోహన్‌రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరుకుని అక్రమాలకు పాల్పడుతుందన్నారు. ఇతన వెంట దేశం నాయకులు పూడి రామినాయుడు, కనిమెరక నాగేశ్వరరావు, మాదిరెడ్డి సన్యాసినాయుడు, గనేడ సత్యనారాయణ, శనగ నారయణస్వామి, మజ్జి రమేష్ తదితరులు ఉన్నారు.

## గణనాదుని సన్నిధిలో అన్నసంతర్పణ కార్యక్రమం

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మండల కేంద్రమైన భద్రిగిరిలోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణపతి ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట, భద్రగిరి, ఎస్.కోటపాడు, జెకెపాడు, లక్కగూడ తదితర గ్రామాల నుంచి సుమారు వెయ్యి మంది భక్తులు అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహక కమిటీ నిర్వహించగా ఎల్విన్‌పేట గ్రామ సర్పంచ్ ఆర్.ఎస్. చైతన్య స్రవంతి పాల్గొని కమిటీ సభ్యులతో పాటు భక్తులకు సేవలందించారు.


22 tera for RJY, Vizg, Srklm op:22 tera for RJY, Vizg, Srklm 1/1/02 6:46 AM Page 1



# శర్వాకు జోడీగా కృతిశెట్టి

## కృతికి బర్త్‌డే విషెస్ తెలియజేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వరుస సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మిస్తోంది.. ఈసంస్థ నిర్మిస్తున్న చిత్రాల్లో శర్వానంద్ 35వ సినిమాఒకటి.. భలే మంచి రోజు , శమంతకమణి, దేవ్ దాస్,హీరో వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీరామ్ ఆదిత్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు..



మొదటి చిత్రం ఉప్పెనతోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన కృతిశెట్టి ఈచిత్రంలో శర్వానంద్35వ సినిమా ఒకటి.. భలే మంచి రోజు, శమంతకమణి, దేవ్ దాస్, హీరో వంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన శ్రీరామ్ ఆదిత్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునానరు.. మొదటి చిత్రం ఉప్పెన తోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన కృతిశెట్టి ఈచిత్రంలో శర్వా నంద్‌కు జోడీగా నటిస్తోంది.. తాజాగా ఆమెపుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభా కాంక్షలు చెబుతూ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో కృతిశెట్టి అందంగా ,క్యూట్‌గా కన్పిస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ వేరవేగంగా జరుగుతోంది.. ఒక షెడ్యూల్ మినహా మిగతా షూటింగ్ మొత్తం పూర్తయింది.. అక్టోబర్ నుంచి ప్రచార కార్య క్రమాలు వేగం పెంచనున్నారు.. ఇంట్రెస్టింగ్ పాత్రలో శర్వానంద్ ఈచిత్రంలో కన్పించనున్నారు.. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.

# మనసులను గెల్చుకునే ...'మట్టికథ'

అజయ వేద్, మాయ, కనకవ్వ, దయానంద్‌రెడ్డి, బలగం సుధాకర్‌రెడ్డి ప్రధానపాత్రల్లో నటించిన సినిమా మట్టికథ.. ఈచిత్రాన్నిమైక్ మైవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి నిర్మిస్తున్నారు.. సహనిర్మాత సతీష్ మంజీర , పవన్ కడియాల దర్శకత్వం వహించారు. మట్టి కథ సినిమా ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో మూడు కేటగిరీల్లో అవార్డులతోపాటు 9 అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్టివల్స్ లో అవార్డులను గెల్చుకుంది.. చరిత్ర సృష్టించిఆంది.. ఈమూవీ ఈనెల 22న థియేటర్లలో విడుదల



కానుంది.. ఈసందర భంగాహైదరాబాద్‌లో స్పెషల్ ప్రివ్యూను ఏర్పాటు చేశారు. హీరో అజయ్ వేద్ మాట్లాడారు.. మట్టి కథకు వస్తున్న స్పందన చూస్తేటే చాలా సంతోష ంగాఉందన్నారు. మా మూవీకి సంబంధించిన ఏ చిన్న వీడియోలు అయినా వైరల్ అవుతున్నాయని అన్నారు. ఇపుడు థియేటర్లదాకా రావటం హ్యాపీగాఉందన్నారు. ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని అన్నారు. ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చితీరుతుందన్నారు.కార్యక్రమంలో దర్శకుడ పవన్ కడియాల,రుచిత, నటుడు అక్షయ్, యాక్టర్ రాజు ఆలూరి, నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడారు.

# 'నరకాసుర' లిరికల్ సాంగ్

పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న సినిమా నరకాసుర.. అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా కన్పించబోతున్నారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్ ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో



ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా నరకాసుర చిత్రం నుంచి నిన్ను వదిలి.. అనే లిరికల్ సాంగ్‌ను స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేశారు. పాట చాలా బాగుందన్న ఆయన మూవీ టీమ్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. శ్రీరామ్ తపస్వి సాహిత్యం అందించారు. ప్రేమలోని ఎమోషన్ బాండింగ్ చూపిస్తూ సాగుతుందీ పాట... అందమైన ఈ పాటను అంతే ఆనందంగా పిక్చరైజ్ చేసినట్టు లిరికల్ సాంగ్‌లోని విజువల్స్ ద్వారా తెలుస్తోంది..

12వ పేజీ తరువాయి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 146 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-44 | 150 | సోడి చిన్నక్క భర్త బజారు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 147 | 12/3 | ప్రభుత్వ మెరక | 2-45 | 151 | సోడి పుల్లమ్మ భర్త చిన్నబ్బి | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 148 | 8/3 | పోరంబోకు ( ఇల్లు) | .. | 152 | పాయం మంగమ్మ భర్త చంద్రశేఖర్ | తాటాకుల ఇల్లు బాత్‌రూమ్ | -- | -- | -- | -- |
| 149 | 8/3 | పోరంబోకు ( ఇల్లు) | .. | 153 | కట్టం నాగ విజయలక్ష్మి తండ్రి చిన రాజులు | తాటాకుల ఇల్లు | -- | -- | -- | -- |

పైన తెలిపిన రూఢీ ప్రకటన నిమిత్తం వచ్చిన అభ్యంతరములు అన్నియూ పరిశీలించిన పిదప 2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం 30/2013. బొగ్గుగనులు, ఇను పరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయువలెను.

పునరావాస మరియు పునఃస్థాపన ప్రతిపాదన ఉత్తర్వులు దీనికి జతపరచడమైనది.

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం



న్యూ ఫొటో షూట్ మాళవిక శర్మ

# సూర్యతేజ 'భరతనాట్యం'

పాపులర్ పబ్లిసిటీ డిజైనర్ ధని ఏలే తనయుడు సూర్యతేజ ఏలే, తన తొలి సినిమా దొరసానితో ప్రశంసలు అందుకున్న కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహిస్తున్న చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. సూర్యతేజ హీరోగా నటించటమేకాకుండా దర్శకుడు కెవిఆర్ మహేంద్రతో కలిసి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు కూడ రాశారు.. పీఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ తాజాగా



గురువారం టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రానికి భరతనాట్యం అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ యూనిక్‌గా డిజైన్ చేశారు.. క్రైమ్ కామెడీగా రూపొందుతోంది.. పోస్టర్‌లో సూర్యతేజ షేడ్స్‌తో ట్రెండీ, స్టైలిష్‌ఆ కన్పిస్తున్నారు. అతన్ని పూలతీగ చుట్టుకోటం ఆసక్తికరంగా మారిం ది.. పోస్టర్ ప్లజెంట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంది.. మీనాక్షిగోస్వామి, వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు,టెంపర్ వంశీని కూడ పోస్టర్‌లో చూడవచ్చు.. చాలా మంది ప్రముఖ హాస్యనటులు నటిస్తున్నారు.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని తెలుస్తోంది. భరతనాట్యానికి సినిమాకు కనెక్ట్ ఉంటుందని తెలిసింది.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది.. వివేక్‌సాగర్ సంగీతం అందిస్తున్నారు.

# భావోద్వేగాలతో కూడిన ఓ అందమైన ప్రయాణం

కన్నడలో ఘన విజయం సాధించిన సప్త సాగర దాచే ఎల్లో చిత్రాన్ని సప్తసాగరాలు దాటి పేరుతో టాలీవుడ్ సంస్థ పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది.. రక్షిత్‌శెట్టి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రమిది.. హేమంత్‌ఎంరావు దర్శకత్వం వహించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించింది. ఈనెల 22న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరో రక్షితశెట్టి మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే...



దర్శకుడు హేమంత్‌తో ఇది నాకు రెండో సినిమా. తన మొదటి సినిమాలో నేను నటించాను.. తన రెండో సినిమా కూడ నాతో చేయాలని అనుకున్నారు.. కానీ అపట్లో కుదరలేదు. ఇపుడు మూడో సినిమాకు కుదిరింది.. దర్శకుడిగా ఆయనది ఒక విభిన్నమైన శైలి. ఈచిత్రాన్నిమొదట రెండు భాగాలుగా అని అనుకో లేదు.. అయితే షూటింగ్ సమయంలో ప్రధాన పాత్రలు మను-ప్రియ మధ్య కెమిస్ట్రీ చూసి హేమంత్ రెండు భాగాలుగా చెప్పాలని అనుకు న్నారు.. ఆయనకు ఏం చేయాలిఅనేది క్లారిటీ ఉంటుంది.. కొంత భాగం షూటింగ్ అయ్యాక రెండు భాగాలుగా విడుదల చేయాలని ఆయన భావించారు. 2010లో జరిగే కథ ఇది.. క్యాసెట్లతో ముడిపడి ఉంటుంది.. గత దశాబ్దంలో నటుడిగా బలమైన ఉనికిని ఏర్పరచుకోవటానికి నేను దర్శకత్వం వహించటం మానుకున్నాను.. ఇపుడు నేను కథల సంపదను పోగుచేసుకుని దర్శకత్వం , రచనకు తిరిగిరావాలని ప్లాన్‌చేస్తు న్నాను.. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీకి చెందిన దివ్య నాకు చాలా కాలంగా తెలుసు.. నటుడిగా స్ట్రైట్ తెలుగు సినిమా చేయటానికి సిద్ధంగా ఉన్నాను.. కానీ చిత్రనిర్మాతగా, నాకు తెలుగు భాషపై దాని సాహిత్యం, జానపదాలపై లోతైన అవగాహన అవసరమని నేను నమ్ముతున్నాను.. ఈచిత్రానికి సంబంధించి క్లైమాక్స్‌కు దారితీసేసన్నివేశాలు హేమంత్ కథనంలో ఒక అద్భుతమైన సందర్భం.. నా క్యారెక్టర్‌లో లైనమై, నేరేషన్‌లో ఎమోషనల్‌గా పయనించాను.

# అక్కినేని పాన్‌ఇండియా అవార్డులు

## 10 రాష్ట్రాలకు చెందిన సినీ,సామాజిక ప్రముఖులకు ఘనసత్కారం

దివంగత అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకుని ఎఫ్‌టిపిసి ఇండియా, తెలుగు సినిమా వేదిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఏఎన్నార్ సెంటినరీ పాన్‌ఇండియా అవార్డుల వేడుక ప్రసాద్ ల్యాబ్స్‌లో వైభవంగా జరిగింది.. సీనియర్ నటుడు మురళీమోహన్, నిర్మాతలు రమేష్ ప్రసాద్, దామోదర్ ప్రసాద్, తమ్మారెడ్డి భరద్వాజ, వైవిఎస్ చౌదరి, ప్రసన్నకుమార్, సామాజికవేత్త



వరలక్ష్మి ,ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈవేడుకలో సినీ సామాజిక వర్గాలకు చెందిన వారిని ఘనంగా సత్కరించారు.. సంస్థ వ్యవస్థాపకుడు చైతన్య జంగా, వీస్ విజయ్‌వర్మ పాకలపాటి వివిధ రంగాలకు చెందిన ఇంతమందిని ఒక్క చోటకు చేర్చి సత్కరించటం అభినందనీయమని మురళీమోహన్ అన్నారు.. నిత్య విద్యార్థిగా ఉండే ఆయన తత్త్వం ఎంతో ఆదర్శప్రాయమని తమ్మారెడ్డి అన్నారు.. దామోదరప్రసాద్ మాట్లాడుతూ, మా అందరికీ ఆయన ఓ టీచర్‌లాంటి వారని అన్నారు. సినిమా పరంగా కుటుంబ పరంగా ఆయనతో తమ సాన్నిహిత్యం ఎంతో మధురమైందని రమేష్ ప్రసాద్ అన్నారు. చైతన్య జంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మరోసారి ఆయన్ని స్మరించుకునేలా చేయాలనేఉద్దేశ్యంతో 10 రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను సత్కరించుకునే ఈకార్యక్రమాన్నిచేపట్టామని అన్నారు.. తెలుగు సినిమా వేదిక అధ్యక్షుడు వీస్ విజయ్ వర్మ పాకలపాటి, తదితరులు మాట్లాడారు.

# అమ్మమ్మ పాత్రలూ చేస్తాను..అయితే..

హీరో విరాట్ కర్మ హీరోగా శ్రీకాంత్‌అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పెదకాపు-1. ద్వారకా క్రియేషన్స్ పై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన ఈచిత్రానిన ప్రతిష్టాత్మకంగా రూపొంది స్తున్నారు.ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. సెప్టెంబర్ 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన అనసూయ భరద్వాజ్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఈచిత్రంలో చాలా ముఖ్యమైన పాత్రలో కన్పిస్తాను.. ఇపుడే ఆ పాత్ర పేరు, స్వభావం గురించి పూర్తిగా చెప్పకూడదు.. ప్రేక్షకులు పెదకాపుతో కచ్చితంగా కనెక్ట్ అవుతారు.. సినిమాచూసిన తర్వాత నా పాత్ర ఇంకా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటుంది.. ఇందులో నాపేరు నాకు చాలా కొత్తగా అన్పించింది.. సినిమా విడుదల తర్వాత అందరూ ఆ పేరుతోనే పిలుస్తారనే నమ్మకం ఉంది. రంగస్థలం తర్వాత నన్ను రంగమ్మత్తగా ఎక్కువగా గుర్తుపెట్టుకున్నారు. ఆ పాత్ర ఒక బారసెట్ చేసింది.. అయితే నేను మాత్రం విభిన్నమైన పాత్రలు చేయ టానికి నా వంతుగా ప్రయత్నిస్తున్నాను.. విమానం లో సుమతి పాత్రలో విభిన్నంగా కన్పిం చాను.. ఇపుడు పెదకాపులోచేసిన పాత్ర కూడ చాలా బలంగా, వైవిధ్యంగా ఉంటుంది.. పెదకాపు చాలా రాఫిల్మ్.. నా పాత్రలోకొన్ని బోల్డ్ డైలాగులు కూడ ఉన్నా యి. శ్రీకాంత్‌గారు ఇందు లో నటించటం బిగ్ సర్‌ప్రైజ్.. నిజంగా ఆయన నటిస్తున్నారని మొదట్లో తెలియదు.. శ్రీకాంత్ గారు చాలా ఈజ్‌తో ఆ పాత్రనుచేశారు. ప్రేక్షకులు కూడ సర్‌ప్రైజ్ అవుతారు.. ఈచిత్రంలో ప్రతి పాత్రను చాలా జాగ్రత్తగా ప్రత్యేకంగా డిజైన్ చేశారు.



ప్రతి పాత్రకు ఒక మేకోవర్ ఉంది.. ఈసినిమా చాలా మంచి అనుభవం.. విరాట్ కర్ణ ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డాడు.. షూటింగ్‌లో చాలా దెబ్బలు కూడతగిలాయి.. తనది చాలా మంచి మనస్తత్వం.. ఇందులో ప్రతిపాత్ర ఫెరోషియస్‌గా ఉంటుంది. ద్వారకా క్రియేషన్స్ నాకు ఇష్టమైన సంస్థల్లో ఒకటి.. మిర్యాల రవీంద్రరెడ్డిగారు ఎక్కడా రాజీప డకుండా అత్యున్నత ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు.. అన్నిరకాల పాత్రలు చేస్తాను. అమ్మమ్మ పాత్ర కూడ చేస్తాను. అయితే ఆపాత్ర చూసిన తర్వాత అమ్మమ్మగురించి మాట్లాడుకునేలా ఉండాలి.

# సుహాస్ 'కేబుల్‌రెడ్డి' ఫస్ట్‌లుక్

వరుస విజయాలతో దూసుకుపోతున్న వెరీ టాలెంటెడ్ సుహాస్ తన చిత్రాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు.. కెరీర్ ప్రారంభం నుంచి యూనిక్ కథలను ఎంచుకుంటున్నారు.. ప్రస్తుతం సుహాస్ చేస్తున్న చిత్రం కేబుల్‌రెడ్డి.



ఈచిత్రానికి శ్రీధర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఫ్యాన్ మేడ్ ఫిలింస్ బ్యానర్‌పై బాలు వల్లు, ఫణి ఆచార్య, మణికంఠ జెఎస్ నిర్మిస్తు న్నారు.. ఇపుడు విడుదలైన ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సుహాస్‌ని కేబుల్‌రెడ్డిగా టైటిల్ రోల్‌లో ప్రజెంట్ చేసింద. టైటిల్ ఫస్ట్‌లుక్ పోస్టర్ సుహాస్ కేబుల్ డిష్ ఓనర్‌గా నటిస్తున్నట్టు తెలుస్తోంది. పోస్టర్‌లో 2000 శకం ప్రారంభం లో వాడిన చాలా పోర్టబుల్ టివిలు కన్పిసు న్నాయి. .. ఈసినిమాలో సుహాస్‌కు జోడీగా షాలిని కొండేపూడి నటిస్తోంది... స్మరణ్‌సాయి సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది.

# 'నీ వెంటే నేను..అంటున్న 'సినీబజార్'

ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్న విభిన్న ప్రేమకథాచిత్రం నీ వెంటే నేను.. శ్రీవెంకట సుబ్బలక్ష్మి మూవీస్ పతా కంపై అన్వర్ దర్శకత్వంలో వెంట్రావు మోటుపల్లి నిర్మిస్తున్న ఈచిత్రంతో బాలు, స్నేహ హీరోహీరో యిన్లుగా పరిచయం అవుతున్నారు. వీరిద్దరూ స్వతహాగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కావటం విశేషం..



ప్రేమలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ క్లీన్ లవబుల్ ఎంటరటైనర్‌గా రూపొందిన చిత్రం సినీబజార్.. అనే డిజిటల్ థియేటర్‌లో అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా 177 దేశాల్లో విడుదల కానుంది.. ఈసందర్భాన్ని పురస్కరిం చుకుని హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత వెంకట్రావు, హీరో బాలు, హీరోయిన్ స్నేహ, సినీబజార్ అధినేత రత్నపురి వెంకటేష్ భాస్కర్ పాల్గొన్నారు. నిత్యానా యుడు వ్యాఖ్యాతగా వ్యవహరిం చారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## నిజాయితీపరులైన చంద్రబాబుపై అక్రమ అరెస్ట్ దారుణం : మాజీ ఎంపీపీ కూన

ఆమదాలవలస, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



నీతి నిజాయితీకి మారుపేరు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు. అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం దారుణమని పొందూరు మాజీ ఎంపీపీ, జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన రవికుమార్ భార్య కూన ప్రమీల అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ కార్యాలయం ఎదుట గురువారం రిలే నిరాహారదీక్షలో పాల్గొని ప్రమీల మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మన రాష్ట్రంలోనే కాక దేశ విదేశాలలో మేమంతా చంద్రబాబుతోనే ఉన్నామని నినాదంతో రోడ్లపై స్వచ్ఛందంగా వచ్చి నిరసనలు తెలుపుతున్నారని అన్నారు. చంద్రబాబు, లోకేష్ యాత్రను చూసి ఓర్వలేక ఈ తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ఈ సైకో ప్రభుత్వంకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఇలాంటి రాక్షస పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మొదలవలస రమేష్, నూకరాజు, యండ అప్పలనాయుడు, బొడ్డేపల్లి గౌరీపతి, సంపదరావు మురళీధర్, తోట రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ వెలుగెత్తి చాటిన గురజాడ అప్పారావు 161వ జయంతిని గురువారం సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ, భవిత ఉపాధ్యాయులు భాస్కర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురజాడ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురజాడ గొప్ప సంఘ సంస్కర్త అని పలు రచనలతో సమాజానికి మేల్కొలిపారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భానుప్రకాష్, గోపాలకృష్ణ, మల్లేశ్వరరావు, సింహాచలం, సహాయకులు బాబూరావు, రీడర్స్ నారాయణ, సురేష్, ఉమామహేష్, ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అయోడిన్ లోపంపై అవగాహన

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ అయోడిన్ లోపం నియంత్రణపై గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిడ్ కాప్ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనంకు ఉపయోగిస్తున్న ఉప్పును పరీక్షలు జరిపి సంతృప్తిని వ్యక్తం చేశారు. తర్వాత విద్యార్థులతో సమావేశమై మన ఆహారంలో అయోడిన్ ప్రాముఖ్యతను వివరిస్తూ రోజుకు 6 సంవత్సరాల పిల్లలకు 90 ఎంజి, 6-12 సం.ల పిల్లలకు 120 ఎంజి, 12 సం.లు పైబడిన వారికి 150 ఎంజీల అయోడిన్ ఆహారంలో తీసుకోవాలని, ఆహారంలో అయోడిన్ లోపిస్తే గాయిటర్, బుద్ధిమాంద్యం వంటి వ్యాధులకు గురి అవుతారని తెలిపారు. మనము నిత్యజీవితంలో అయోడైజ్డ్ ఉప్పును ఉపయోగించినట్లయితే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఉద్బోధించారు. హెచ్ఎం కోత చైతన్య ప్రసంగిస్తూ ప్రభుత్వం అయోడిన్ లోపంను గుర్తించి అయోడిన్ డిస్పాన్సరీడేగా అక్టోబర్ 21న జరుపుతుందని విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న విషయాలను మీమీ తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మాధవి, జ్యోతి, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, కృష్ణవేణి, సిఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అధినేతను విడుదల చేయాలని ఎంజీఆర్ పోస్టుకార్డు ఉద్యమం

పాతపట్నం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్నందున అధినేతకు మద్దతుగా పాతపట్నం నియోజకవర్గం ఐదు మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సమక్షంలో 6వేలు పోస్టుకార్డులను పంపిస్తున్నట్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు తెలిపారు. ఎంజీఆర్ క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నాయకులతో కలిసి పోస్టుకార్డులను సిద్ధం చేశారు. అలాగే తమ నాయకుడిని అక్రమ కేసులో అన్యాయంగ అరెస్ట్ చేశారని, ఇకనైనా తప్పును గ్రహించి తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పైల బాబ్జి, హిరమండలం మండల అధ్యక్షులు యాళ్ల నాగేశ్వరరావు, ఎల్ఎన్‌పేట మాజీ టీడీపీ మండల అధ్యక్షులు వెలమల గోవిందరావు, కొత్తూరు మాజీ టీడీపీ మండల అధ్యక్షులు ఎద్దు దాసునాయుడు, ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అంపిలి పోలినాయుడు, గిరిజన ఆదివాసి అధ్యక్షులు బరంది గోపాలరావు, సనపల తిరుపతిరావు, పిండి రామారావు, పరందేసం సాయి, పొన్నాన రామకృష్ణ మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

## రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన స్వామి దాస్

ఆమదాలవలస, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ స్వామి దాస్ శ్రీకాకుళం పార్లమెంటరీ అధ్యక్షులు రవి కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేట్ జనరల్ సెక్రటరీ జోస్, వైస్ ప్రెసిడెంట్ రాడా విజయ్ కుమార్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షులు కృపానందం, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గోర సురేష్ రానున్న రోజుల్లో క్రైస్తవులతో ఏ విధంగా దగ్గర కావాలి, క్రైస్తవులను ఏ విధంగా సమీకరణ చేయాలి, క్రైస్తవులను ఏ విధంగా కలుపుకుని వెళ్లాలని రవికుమార్‌తో కమిటీ సభ్యులు మాట్లాడారు. అదే సమయంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండించారు. ఆముదాలవలస బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు జరిపించారు. చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని, ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

## కొత్తూరులో జిపిఎస్ విధానంపై ఉద్యోగుల నిరసన

కొత్తూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు జిపిఎస్ విధానాను క్యాబినెట్ ఆమోదించడం పట్ల ఉద్యోగులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద పలువురు ఉద్యోగులు జిపిఎస్ విధానం వద్దంటూ తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఏపిసిపిఎస్ఈఏ జిల్లా అధ్యక్షులు తామేటి సూర్యారావు, పిఆర్‌టియు నాయకులు వి.ప్రసాదరావు, ఋషి, జి.శివకృష్ణ, ఎస్టియు కొత్తూరు తాలూకా అధ్యక్షులు అల్లు తిరుపతిరావు, మిన్నారావు, రాజగోపాల్, ఎపిటిఎఫ్ నాయకులు వై.సత్యనారాయణ, సిపిఎస్ నాయకులు తిరుపతిరావు, ఉప్పిలి శ్రీనివాసరావు, ఎ.అప్పారావు, పాల్గొన్నారు.

## ట్రూకాలర్ మోసాల నివారణకు ఏఐ గుర్తింపు ఫీచర్స్ ఆవిష్కరణ

సరుబుజ్జిలి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ట్రూ కాలర్‌లోని సాంకేతిక మోసాలు అరికట్టేందుకు ట్రూకాలర్ ఈ రోజు గూగుల్ ప్లేస్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌పై తక్షణం గుర్తించబడే ఒక కార్పోరేట్ రీబ్రాండింగ్ మరియు ఒక కొత్త యాప్ ఐకాన్ ప్రారంభాన్ని ప్రకటించింది. ట్రూకాలర్ పునరుద్ధరించబడిన ఉద్దేశం, కొత్త ఉత్సాహం ఈ రీ బ్రాండింగ్ యొక్క ముఖ్యాంశాలని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ట్రూకాలర్ సహ వ్యవస్థాపకుడు అలాన్ మామెడి తెలిపారు. కొత్త బ్రాండ్ గుర్తింపును మరియు లోగోను ఆవిష్కరించుకుంటున సంతోషంగా ఉందని, ఇది మా యూజర్ల పట్ల మాకు ఉన్న అంకితభావం మరియు ప్రతిరోజు నిరంతరం అభివృద్ధి మరియు మెరుగుపర్చడానికి దృష్టి కేంద్రీకరించడాన్ని సూచిస్తుందన్నారు.

## ఆలిండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన గౌతమ్

నరసన్నపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్‌లో 9వ తరగతి చదువు తున్న అబ్బాయి సాయి గౌతమ్ ఆలిండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికై మధ్యప్రదేశ్‌లో ఆడనున్నాడు. పురుషోత్తంరాజ్ కాలనీకి చెందిన ఈ అబ్బాయి జూనియర్ నేషనల్ అండర్ 17 నేటి నుంచి జరిగే మధ్యప్రదేశ్‌లో జరగబోయే ఆలిండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాడు. అదే విధంగా 8వ తరగతి చదువుతున్న అమ్మాయి కళ్యాణి సబ్ జూనియర్ నేషనల్ అండర్ 14 ఆంధ్ర టీంకి సెలెక్ట్ అయి బెంగుళూరులో జరుగుతున్న టోర్నమెంట్‌లో ఆడుతుందని కోచ్‌లు రాకేష్, నివాస్‌లు తెలిపారు. వీళ్ళందరూ నరసన్నపేట కాలేజీ గ్రౌండ్‌లో ఉచిత సమ్మర్ క్యాంప్‌లో పాల్గొని వాళ్ల ప్రతిభని చాటారని ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ లైసెన్స్ కోచ్‌లు కె.రాకేష్ అండ్ నివాస్‌లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ విద్య చారిత్రాత్మకం : అంపిలి

కొత్తూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాల పెంపుదలలో భాగంగా పేద విద్యార్థులకు గ్లోబల్ స్థాయిలో సగర్వంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నేషనల్ బక్ లారీయేట్ సిలబస్ అమలుకు ఐబీ సంస్థతో ఒప్పందం చేసుకుని ఆచరణలోకి తీసుకొచ్చినట్లు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇది వరకు దేశంలో 210 వరల్డ్ క్లాస్ కార్పోరేట్ స్కూల్‌లో మాత్రమే అమలులో ఉన్న ఇలాంటి చదువులను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లకు తెచ్చి పేద పిల్లలకు అందించాలన్న సంకల్పంతో ప్రారంభించారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి లేకుండా పిల్లలు సొంతంగా ఎదగడంతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బోధనను ఐబీ అందజేస్తుంది. ఇది నాలుగు దశల్లో ఉంటుంది. మొదటి దశలో 3-12 సంవత్సరాల వయస్సు విద్యార్థులకు ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్, రెండవ దశలో 11-16 సంవత్సరాల విద్యార్థులకు మిడిల్ ఇయర్స్ ప్రోగ్రామ్, మూడవ దశలో 16-19 సంవత్సరాలు విద్యార్థులకు డిప్లొమా ప్రోగ్రామ్, నాల్గవ దశలో 16-19 సంవత్సరాల విద్యార్థులకు కేరియర్ రిలేటెడ్ ప్రోగ్రామ్ డిజైన్ చేశారన్నారు.

## ఇంటింటా జగనన్న ఆరోగ్య సురక్ష

పాతపట్నం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



బైదలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని బోరుభద్ర, బూరగాం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామాల్లో వైద్యులు డాక్టర్ ఐ.శ్రీధర్ వైద్య సిబ్బందితో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి రోగులు గుర్తిస్తున్నారు. అక్కడకక్కడే వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ముఖ్యంగా చంటి పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమంలో వినాయక చవితి ఉత్సవాలది ప్రధాన పాత్రే

పాతపట్నం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



స్వాతంత్రోద్యమ కాలంలో దేశ ప్రజల్లో జాతీయ వాద స్ఫూర్తిని రగల్చడానికి యువతను ఏకం చేయడానికి వినాయక చవితి ఉత్సవాలు ఓ వేదికగా పని చేశాయని పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్లను తెంచుకునే దిశగా అందరినీ సంఘటితం చేయడానికి లోకమాన్య బాలగంగాధర్ తిలక్ బహిరంగ ప్రదేశాలు, వీధులు, కూడళ్లలో వినాయక చవితి వేడుకల నిర్వహణకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పరాయి పాలన నుంచి విముక్తి పొందే పోరాటంలో వినాయక చవితి ఉత్సవాలది అత్యంత క్రియాశీలక పాత్ర అని అన్నారు. తన స్వగ్రామమైన సరాళిలో గురువారం జరిగిన వినాయక నిమజ్జనోత్సవాల్లో సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత గణనాథుడిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో కలిసి విఘ్నేశ్వరుడి విగ్రహ ఊరేగింపులో పాల్గొన్నారు. మేళతాళాలు యువత నృత్యాలు నడుమ ఈ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో సరాళి గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా బిల్లులో ఓబీసీ, ఎంబీసీలను చేర్చకపోవడం బాధాకరం

మందస, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లుని లోక్ సభ ఆమోదించడం హర్షనీయమని సామాజికవేత్త, విశ్రాంత గ్రూప్ 1 అధికారి జుత్తు తాతారావు అన్నారు. కానీ ఈ బిల్లులో కొన్ని లోపాలున్నాయని వాటిని సరి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లులో ఓబిసి మరియు ఎంబిసి (మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్) చేర్చకపోవడం సమంజసం కాదని అన్నారు. జస్టిస్ రోణిణి నేతృత్వంలో బీసీల వర్గీకరణ దాదాపు పూర్తయ్యిందని, ఆ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని మహిళా బిల్లులో ఓబిసి, ఎంబిసి మహిళలకు కూడా అవకాశం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటల ఫలితంగా మహిళలకు విద్య, ఉద్యోగ, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లును కల్పించడం వల్ల ఓబిసి, ఎంబిసి మహిళల ఉన్నతి పెరిగిందని ఇప్పుడు చట్టసభల్లో పెరుగుతుందని అన్నారు. కానీ ఎన్నికలు సమీపిస్తున్నవేళ కేంద్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద లోక్‌సభలో ఈ సవరణ బిల్లు ప్రవేశపెట్టడం వెనుక పలు అనుమానాలకు తావిస్తున్నాయని అసలు ఈ బిల్లు ఎప్పటి నుంచో అమల్లోకి వస్తుందో అనేది బిజెపి ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పకపోవడం ఎన్నికల స్టంటుగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే స్వాతంత్ర్యం వచ్చాక 75 ఏళ్ల తర్వాత మహిళలకు పూర్తి స్వాతంత్ర్యం వచ్చినట్టని అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక

టెక్కలి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో జరిగిన అండర్ 17 గ్రూప్ జిల్లాస్థాయి హాకీ పోటీల్లో ఆటల పోటీల్లో టెక్కలి బాలికోన్నత పాఠశాలకు చెందిన చిరంజీవి ఎం.సరిత, 9వ తరగతి జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్.శోభారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు డి.సూర్యకాంతం, పీడీ బి.ఆదిశేషు, పీడీ తదితర సిబ్బంది విజేతకు అభినందించి హర్షం తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి రూ.17వేలు ఆర్థిక సాయం

### -డాక్టర్ లవకుమార్ ఉదారత

టెక్కలి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



టెక్కలి మండలం లచ్చన్నపేట గ్రామంలో ఇటీవల బోకర ఆనంద్ అనే వ్యక్తి చెరువులో దిగి స్నానం చేస్తుండగా ఫిట్స్ రావడంతో మునిగిపోయి చనిపోయాడు. ఇతనిది చాల బీద కుటుంబం. ఇతనికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. భర్త చనిపోవడంతో భార్య, ఇద్దరు పిల్లలతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవా సంఘం సభ్యులు ఈ కుటుంబానికి గురువారం 17వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వీటిలో 5వేలు రూపాయలు డాక్టర్ లవకుమార్ అభయం సేవా సంఘం సభ్యులకు అందించారు. ఈ అమౌంట్‌తో కలిపి మొత్తం 17వేలు మృతుని భార్య మాధవికి అందజేసినట్లు అభయం యువజనసేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావుతో పాటు సంఘ సభ్యులు ఎన్.సింహాచలం, ధర్మవరపు పూర్ణాచారి, మూగి దుర్గారావు, బి.గణేష్, దున్న శ్రీను, ఎం.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి నోచుకోని ఎస్సీ, ఎస్టీలు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మట్ట పురుషోత్తం, దువ్వారపు సింహాచలంలు అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో పాల్గొని వారు సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగ, ఉపాధి కల్పనలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. టీడీపీ హయాంలో అమలైన 28 సంక్షేమ పథకాలు నేడు లేవన్నారు. సంక్షేమాలు అందివ్వకపోగా దళితులపైన అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. పట్టణాధ్యక్షుడు కోరాడ పెద గోవిందరావు ఆధ్వర్యంలో స్థానిక హడ్కో కాలనీకి చెందిన యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగమే అమలు కావాలని నినాదాలు చేశారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మట్ట సుందరమ్మ, టెక్కలిమండల పార్టీ అధ్యక్షులు బగాది శేషు, బసవల అప్పలస్వామి, దేవాది సింహాద్రి, చింతల సింహాచలం, బోర అప్పారావు, చింతల గురునాయకులు, గొండు లక్ష్మణరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, కర్రి అప్పారావు, నాలుగు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## తక్షణ సహాయం రూ.10వేలు అందజేత

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి పరిధి బంజీరుపేట గ్రామానికి చెందిన సిమ్మ గోవిందరావు ఇటీవల మృతి చెందడంతో వైఎస్సార్ బీమా పథకం ద్వారా 10వేల రూపాయలు సర్పంచ్ కాళ్ల సంజీవరావు తక్షణ సహాయం వారి కుటుంబానికి అందజేశారు. ప్రభుత్వం నుంచి రావల్సిన వాటిని త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారి కుటుంబ సభ్యులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పల్లి తవిటిరాజు, తెలుగు అప్పన్న, వెల్ఫేర్ మాధవి, బొంతల కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## డిఐపీఆర్ పిఆర్వోగా సత్యప్రసాద్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి కార్యాలయంలో పిఆర్వోగా ఎస్.వి.సత్యప్రసాద్ నియమితులయ్యారు. ఆ శాఖ ఈఈ చెన్నకేశవరావు, డీపీఆర్‌ఓ బాలమాన్ సింగ్ సమక్షంలో గురువారం ఉదయం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సత్యప్రసాద్ ప్రస్తుతం మాజీ డిప్యూటీ సిఎం నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ వద్ద పిఆర్వోగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు. ఆయన గతంలో వార్త దినపత్రికకు 14 ఏళ్ల పాటు స్టాఫ్ రిపోర్టర్, బ్యూరో ఇన్‌చార్జ్‌గా, విశాలాంధ్ర దినపత్రికకు బ్యూరో చీఫ్‌గా మూడేళ్ల పాటు పని చేశారు. ఈయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నీలకంఠేశ్వరవీధిలో విశేష పూజలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



స్థానిక నీలకంఠేశ్వరవీధి గణేష్ మండపం వద్ద విశేష పూజలు నిర్వహించారు. మండప నిర్వహణ కమిటీ సత్యన్నారాయణస్వామి అవతారంలో వినాయకుడు భక్తులకు దర్శనమిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిఏటా క్రమం తప్పకుండా గణేష్ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది విశేష పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



రత్తకన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగుతల్లి విగ్రహం తరహాలో వినాయక విగ్రహం ప్రతిష్ఠించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్లు తాడి ఆదిరెడ్డి, చిడిపోతు జగన్నాయకులు, బొబ్బిలి భూదేవి, నీలాపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఇండియా స్వచ్ఛత లీగ్ 2.0లో భాగంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దీక్ష శిబిరంలో మండల నాయకులు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా 9వ రోజు రిలేనిరాహారదీక్ష శిబిరంలో మండల నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎఎంసి చైర్మన్ సాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, పి.దుర్యోధన, పి.హేమరాజు, ప్రసాద్, ఈశ్వరరావు, దున్న లోకేష్, శివంగి గణపతి, శంకర్, సారధి, గణపతి, గిన్ని బాలరాజు, బదకల కృష్ణయ్య తదితరులు దీక్షలో కూర్చున్నారు.

## ఆంగ్లం ఎంత అవసరమో హిందీ అంతే అవసరం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



విద్యార్థులకు అంగ్లం ఎంత అవసరమో హిందీ కూడా అంతే అవసరమని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీన అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హిందీ దివాస్ ముగింపు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన హిందీ ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. అలాగే వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పలు రకాల జానపద గీతాలపై నృత్యం చేయగా అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు కూర్చోవడానికి సరైన ఏర్పాట్లు సంబంధిత నిర్వాహకులు చేయకపోవడంతో బురదగా ఉన్న పాఠశాల ప్రాంగణంలో కూర్చోబెట్టారని వారి బట్టలు పూర్తిగా బురద అయ్యాయని, ముఖ్యంగా ఆడపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని వారి తల్లిదండ్రులు వాపోయారు. అలాగే వివిధ పాఠశాలలకు చెందిన హిందీ తదితర ఉపాధ్యాయులు కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో కార్యక్రమం అయ్యేంత వరకు నిల్చోవల్సి వచ్చిందని గుసగుసలు వినిపించవచ్చాయి. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల వారికి ఆహ్వానించి స్థానిక ఎంపీపీని ఆహ్వానించకపోవడం అవమానించినట్లే అయ్యింది. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కర్నల్ అమిత్ బెనర్జీ, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, ఎంఇఓలు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్, విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న హెల్పింగ్ హ్యాండ్స్

వీరఘట్టం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



వీరఘట్టం మండలం నడుకూరు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు గురువారం ఆర్థిక, నిత్యావసర వస్తువులు వితరణ గావించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. వీరఘట్టం మండల కేంద్రంకు చెందిన శ్రీరామ మందిరం ఆలయ అర్చకులు శేషాచారి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబం నడుకూరు గ్రామంలో నివాసం ఉంటున్నారు. వారి కష్టాన్ని చూసి చలించిపోయారు నడుకూరు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు వారికి అండగా నిలవాలని, ఆదుకోవాలని నిర్ణయించారు. నడుకూరు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు. శేషాచారి భార్యకు రూ. 8వేలు ఆర్థికసాయంతో పాటు నిత్యావసర వస్తువులు అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. నడుకూరు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు. ఈ కార్యక్రమంలో మత్స పుండరీకం, బత్తుల రుషి, వాన కైలాష్, చింత గోవర్ధన్, లెంక ప్రభాకర్, కంటు గణేష్, మజ్జి శరత్, కంటు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు తోడుగా మేము సైతం...

వీరఘట్టం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ 9వ రోజు పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండల కేంద్రంలో గురువారం బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ రిలే నిరాహారదీక్షను చేపట్టారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ తమ నాయకున్ని రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్ట్ చేశారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ఉంచి భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు వి.ఉదయ్‌భాస్కర్, పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, సర్పంచ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గొట్టుముక్కల కోటేశ్వరరావు, నియోజకవర్గ మండల తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్‌బాబు, బాల్ల హరిబాబు, నివర్తి శశిభూషణరావు, వెలగవాడ శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీను, వీరఘట్టం మండల వివిధ హోదాల్లో ఉన్న నేతలు మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



## సొంత ఇల్లు కల్పించే దిశగా చర్యలు

టెక్కలి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

గురువారం ఇన్‌చార్జ్ కార్యాలయంలో నాలుగు మండలాల తహశీల్దార్లు, ఎఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో నియోజక వర్గంలో గల హౌసింగ్ యొక్క పలు సమస్యలపై టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి సమీక్ష నిర్వహించారు. ఇల్లు కావల్సిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు కొరకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, మరికొద్ది రోజుల్లో మండలస్థాయి హౌసింగ్ గ్రీవెన్స్ నిర్వహించి త్వరితగతిన హౌసింగ్ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

22-09Pg10exHMNWJQEG:Layout 1 1/1/02 6:04 AM Page 1



# హైదరాబాద్ చేరిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ



**హైదరాబాద్:** ప్రపంచదేశాలను చుట్టివచ్చిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ హైదరాబాద్‌కు చేరుకుంది. కొన్ని రోజులక్రితమే భారత్‌లోకి వచ్చిన ట్రోఫీ ముందుగాచెన్నై వెళ్లింది. అక్కడ ట్రోఫీని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆవిష్కరించారు. అక్కడినుంచి ఈట్రోఫీ హైదరాబాద్ వచ్చింది. ఇక్కడిప్రముఖ కట్టడం చార్మినార్‌వద్ద ట్రోఫీని ప్రదర్శించారు. చార్మినార్‌ముందుట్రోఫీ ఉన్న ఫోటోలు సోషల్‌మీడియాలో మరింత వైరల్ అయ్యాయి. పూర్తి భారత్ వేదికగా ఈ మెగా టోర్నీ జరుగుతోంది.

ఈ టోర్నీపై ఫ్యాన్స్‌కూడా భారీ అంచనాలుపెట్టుకున్నారు. భారత్‌లో జరుగుతున్న ప్రపంచకప్‌లో టీమిండియా చెలరేగాలని, ట్రోఫీముద్దాడాలని ముచ్చటపడుతున్నారు. ఈక్రమంలోనే వరల్డ్‌కప్‌కోసం టీమిండియా కొత్తజెర్సీని కూడా తాజాగా ఆవిష్కరించారు. ఇక ట్రోఫీపరంగా హైదరాబాద్ వచ్చిన ట్రోఫీని వరల్డ్‌కప్ మ్యాచ్‌లుజరిగే వేదికలన్నింటిలోను తిప్పుతున్నారు. మొత్తం పదినగరాల్లో ప్రపంచకప్ మ్యాచ్‌లు జరుగుతున్న సంగతి తెలిసిందే. వచ్చేనెల ఐదునుంచి ప్రపంచకప్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. తొలిమ్యాచ్‌లో గత కప్ ఫైనలిస్టులు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌జట్లు తలపడతాయి. ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగాజరిగే మ్యాచ్‌తోభారత్‌జట్టు తమ ప్రపంచకప్ జర్నీ ప్రారంభిస్తుంది. 14వతేదీ పాకిస్థాన్‌తో భారత్ తలపడుతుంది.

# బాబర్ ర్యాంకుపై కన్నేసిన శుభ్‌మన్‌గిల్





**న్యూఢిల్లీ:** టీమిండియా యువటైగర్ శుభ్‌మన్‌గిల్‌మంచి ఫామ్‌లో ఉన్నాడు. భారత్ తరపున ఈ ఏడాది ఎక్కువసెంచరీలుచేసిన ప్లేయర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌పై చేసిన సెంచరీ ఈ ఏడాది ఆతనికి ఆరోశతకం. ఆసియాకప్‌లో చెలరేగిన గిల్ ఈటోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో 75.50 సగటుతో 302 పరుగులుచేసిన గిల్ ఐసిసి వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో కెరీర్ అత్యుత్తమంగా రెండోర్యాంకు చేరుకున్నాడు. భారత జట్టు ఆసియాకప్ విజయంలో గిల్ రాణింపుకూడా కీలకమే. ఇపుడు గిల్‌వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ రికార్డుపై కన్నేసాడు. ప్రస్తుతం గిల్‌వద్ద 814 రేటింగ్ పాయింట్లున్నాయి. బాబర్ 857 రేటింగ్‌తో టాప్ బ్యాటర్‌గా ఉన్నాడు. ప్రపంచకప్‌కు ముందు ఆసీస్‌తో భారత జట్టు మూడు వన్డేలు ఆడుతుంది. కానీ పాకిస్థాన్ ఎలాంటి సిరీస్ ఆడటంలేదు. దీనితో బాబర్‌ను పక్కకునెట్టి వన్డే బ్యాటర్లలో ఫస్ట్‌ప్లేస్‌కు రావడం ఖాయం అన్న అంచనాలుపెరిగాయి. మూడు వన్డేల్లో గిల్ తనస్థాఆమేరకు రాణించి కనీసం 200 పరుగులుచేయాలి. అప్పుడే బాబర్‌ను వెనుక్కునెట్టి వన్డేబ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్ స్పాట్ అందుకుంటాడు. శుక్రవారంనాడు భారత్ ఆసీస్ తొలి వన్డే జరుగుతుంది. ఈ సిరీస్‌లో తొలతి రెండు వన్డేలకు సీనియర్లు లేరు. భవిష్యత్తు కెప్టెన్‌గా భావిస్తున్న గిల్ ఆసీస్ మూడు వన్డేల్లో చెలరగాలని ఫ్యాన్స్ మద్దతిస్తున్నారు.



## మూడు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరు ఆసీస్ బ్యాటర్లు దూరం

**మొహాలి:** మూడు వన్డేల సిరీస్‌లోభాగంగా భారత్‌తో జరగనున్న తొలి వన్డేకు ముందు ఆస్ట్రేలియాకు బిగ్‌షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాకర్స్‌వెల్, మిచెల్‌స్టార్క్ తొలివన్డేకు దూరం అయ్యారు. ఈ విషయాన్ని జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ స్వయంగా వెల్లడించాడు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో ఇద్దరూ తొలివన్డేకు రావడంలేదని కమిన్స్ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కుముందు మూడు వన్డేల సిరీస్ రెండుజట్లకు సన్నాహకంగా ఉపకరిస్తోంది. ఈసిరీస్‌లోభాగంగా తొలిమ్యాచ్ మొహాలి వేదికగా శుక్రవారం జరుగుతుంది. ఈ ఏడాదిజులైలో ఇంగ్లండ్‌తోజరిగిన యాషెస్ సిరీస్ సందర్భంగా మిచెల్ స్టార్క్ భుజానికి గాయం అయింది. 23 వికెట్లతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు అందుకున్న ఆతను భుజగాయంతో జట్టుకు దూరం అయ్యాడు. దక్షిణాఫ్రికా పర్యటనకు కూడా దూరంగానే ఉన్నాడు. ప్రపంచకప్ నేపథ్యంలో భారత్‌తో సిరీస్‌కు ఆతడిని ఎంపికచేయగా తొలి మ్యాచ్ ఆడటంలేదని ప్యాట్‌కమిన్స్ స్పష్టంచేసాడు. తొలతి వన్డేనేపథ్యంలో మాట్లాడిన కమిన్స్ ముందస్తు చర్యల్లోభాగంగానే స్టార్క్, మ్యాక్స్‌వెల్‌లను ఆడించడంలేదన్నాడు. తర్వాత మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడించాలనుకుంటున్నట్లు చెప్పాడు. మ్యాచ్‌వెల్‌ది కూడా ఇదేపరిస్థితి అన్నాడు. ఇక స్టార్క్ నెట్‌లో కూడా బౌలింగ్‌చేస్తున్నాడని తెలిపాడు. భారత్ వేదికగాజరిగిన వన్డేసిరీస్‌లో స్టార్క్ అత్యంత ఎక్కువ వికెట్లుతీసిన కీపర్‌గా నిలిచాడు.

## డచ్‌జట్టు నెట్‌బౌలర్‌గా స్విగ్గీ డెలివరీబాయ్




**బెంగళూరు:** క్రికెటర్‌గా సత్తా చాటుకోవాలన్న కల సాకారంచేసుకునేందుకు స్విగ్గీడలో ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న యువకుడి కల సాకారమైంది. 29 ఏళ్ల లోకేష్‌కుమార్ భారత గడ్డపై వరల్డ్‌కప్ ఆడనున్న నెదర్లాండ్స్ జట్టుకునెట్‌బౌలర్‌గా ఎంపికయ్యాడు. బెంగళూరు శివార్లలోని ఆలూరులో ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతున్న డచ్ జట్టుకు లోకేశ్ తనవంతు సాయం చేస్తున్నాడు. ప్రపంచకప్‌కోసం ప్రాక్టీస్ చేసేందుకు తమకు నెట్‌బౌలర్లు కావాలని డచ్‌జట్టుప్రకటన ఇచ్చింద.ఇ గంటకు 120 కిలోమీటర్లకుపైగా వేగంతో బంతులేసే పేసర్లు, మిస్టరీ స్పిన్నర్లు కావాలని నెదర్లాండ్స్ బోర్డు ఇచ్చినన రపకటనకుమంచి స్పందన వచ్చింది. భారత్‌నుంచి పదివేలమంది తమ బౌలింగ్ వీడియోలను డచ్‌టీమ్‌కోరినట్లుగా దరఖాస్తులతోపాటు పంపించారు. నెదర్లాండ్స్ మేనేజ్‌మెంట్ వాటన్నింటినీపరిశీలించి నలుగురిని నెట్‌బౌలర్లుగా ఎంపికచేసింది.చ వారిలో హేమంత్‌కుమార్, రాజమణిప్రసాద్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు కాగా హర్షశర్మ లెఫ్ట్ ఆర్మ్ఆర్థోడాక్స్ బౌలర్. చెన్నైకి చెందిన లోకేష్ కుమార్ మిస్టరీ స్పిన్నర్. ఎనిమిదేళ్లక్రితం పేసర్‌గా కెరీర్‌ప్రారంభించిన లోకేష్ అనంతరం మిస్టరీ స్పిన్నర్‌గా మారాడు. ఐపిఎల్‌లో ఆడాలనే పట్టుదలతో తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ తరపున నాలుగేళ్లుగా ఐదో డివిజన్‌కు ఆడుతున్నాడు. ఫోర్త్ డివిజన్‌లో ఆడేందుకు ఇటీవలే రిజిస్టరుచేసుకున్నాడు. నెదర్లాండ్స్ బోర్డు తనను నెట్‌బౌలర్‌గా ఎంపికచేయడంపై లోకేష్ సంతోషం వ్యక్తంచేసాడు. తన ప్రతిభకు గుర్తింపు లభించిందని, డచ్‌జట్టులోచేరిన తనను నెదర్లాండ్స్ సభ్యులు సాదరంగా ఆహ్వానించారన్నాడు. నెట్స్‌లో బౌలింగ్ సెషన్ ప్రారంభానికి ముందు ఇండక్షన్ సెషన్ జరిగిందన్నాఆడు. ఇది నీజట్టు స్వేచ్ఛగా ఉండమని డచ్‌క్రికెటర్లు తనకు సూచించారన్నారు.

## ఆసియా క్రీడల్లో సెమీస్‌కు చేరిన మహిళా క్రికెట్ జట్టు



**హ్యాంగ్జౌ:** ఆసియాగేమ్స్‌లోభారత మహిళా క్రికెట్‌జట్టు సెమిఫైనల్‌కు చేరింది. మలేసియాలో గురువారం జరగాల్సిన క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో ఇరుజట్లకు చెరోపాయింట్ లభించింది. మలేసియాకంటే భారత జట్టు ర్యాంక్‌మెరుగ్గా ఉండటంతో సెమీఫైనల్ బెర్త్ దక్కింది. ఆదివారం పాకిస్థాన్ జట్టుతో భారత్ సెమీఫైనల్‌వన్ ఆడే ఛాన్స్ ఉంది. ఇండోనేసియా వమిళలతోజరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల టీమ్ విజయం సాధిస్తే సెమిఫైనల్‌చేరుతుంది. ఓడితేమాత్రం ఇండోనేసియా సెమీఫైనల్‌కు వస్తుంది. వర్షం కారణంగా భారత్‌మలేసియా జట్లమ్యాచ్‌ను 15 ఓవర్లకు కుదించారు. మ్యాచ్‌లో టాస్‌గెలతిచినమలేసియా టీమ్ ఫీల్డింగ్ ఎంచుకోగా భారత్‌ముందుగా బ్యాటింగ్‌చేసింది. షెఫాలీవర్మ 39 బంతుల్లో నాలుగుఫోర్లు ఐదు సిక్స్‌లతో 67 పరుగులుచేసింది. అర్థసెంచరీతో సత్తా చాటడంతో భారత్ నిర్ణీత 15 ఓవర్లలో రెండు వికెట్లకు 173 పరుగులుచేసింది. షెఫాలీకి తోడుగా జెమీమా రోడ్రిగ్స్ 29 బంతుల్లో ఆరుఫోర్లతో 47 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింద.ఇ రిచాఘోష్ ఏడు బంతుల్లో మూడుఫోర్లు సిక్స్‌తో 21 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. స్మృతి మంధాన 16 బంతుల్లో ఐదు ఫోర్లతో 27 పరుగులుచేసి పర్వాలేదనిపించింది. మలేసియా బౌలర్లలో మహిరా ఇజ్జాతీ, ఇస్మాయిల్‌మాస్ ఎలీసా తలో వికెట్‌తీసారు. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన మలేసియా జట్టుకు వర్షం అడ్డంకిగా మారింది. ఎంతకు తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను రద్దుచేసి చెరొకపాయింట్‌కేటాయించారు.

## ఆర్సీబీ మహిళా జట్టుకోచ్‌గా ల్యూక్ విలియమ్స్



**బెంగళూరు:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వుమన్స్‌ప్రీమియర్ లీగ్ 2024 సీజన్‌కుముందు తమ మహిళాజట్టుకోచ్‌గా ఆసీస్ మాజీ ఫస్ట్‌క్లాస్‌క్రికెటర్ ల్యూక్ విలియమ్స్‌ను నియమించుకుంది. అంతర్జాతీయ క్రికెట్ అనుభవం లేకపోయినాల్యూక్ విలియమ్స్‌కు కోఎచ్‌గా మంచి రికార్డుఉంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఫ్రాంచైజీలకు కోచ్‌గా సేవలందించాడు. ఆసీస్ వేదికగా జరిగే మహిలల బిగ్‌బాష్ లీగ్ అడిలైడ్‌స్ట్రైకర్స్‌కు నాలుగుసీజన్లపాటు విలియమ్స్ కోచ్‌గా వ్యవహరించాడు. ఇంగ్లండ్ వేదికగాజరిగే ది హండ్రెడ్ లీగ్‌లోనూ సదరన్‌బ్రేవ్ జట్టుకు అసిస్టెంట్‌కోచ్‌గాపనిచేసాడు. ఆసీస్ జాతీయ మహిళల క్రికెట్‌లీగ్‌లో సౌత్ ఆస్ట్రేలియాన్ స్కార్పియన్స్ జట్టుకోచ్‌గాపనిచేసాడు.డబ్ల్యుపిఎల్ అరంగేట్రసీజన్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని ఆర్సీబీ దారుణంగా విఫలం అయింది. 8 మ్యాచ్‌ల్లో రెండు మాత్రమే గెలిచింది. చెత్తప్రదర్శనవల్ల తొలిసీజన్‌లో టీమ్ హెడ్‌కోచ్‌గా ఉన్న బెన్ సాయర్‌పై ఆర్సీబీ వేటువేసింది. ఆతనిస్థానాన్ని ల్యూక్ విలియమ్స్‌తో భర్తీచేసింది. తొలి టైటిల్‌ను ముంబయి ఇండియన్స్ మహిళా టీమ్ గెలిచింది. హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలోనిముంబయి ఇండియన్స్ టీమ్ అసాధారణప్రదర్శనతో ట్రోఫీనిముద్దాడింది. తొలిసీజన్‌పరాజయం నేపథ్యంలో టీమ్‌ప్రక్షాళనకు దిగిన ఆర్సీబీ ముందుగా హెడ్‌కోచ్‌పైవేటువేసింది.

# సెన్సెక్స్, నిఫ్టీలకు కెనడా ఎఫెక్ట్

**ముంబై, సెప్టెంబరు 21:** వరుసగా దేశీయ స్టాక్ మార్కెట్లు మూడో సెషన్ అయిన గురువారం కూడా భారీ నష్టాలను చవిచూశాయి. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.68వేల కోట్లు కరిగిపోయింది. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 571 పాయింట్లు క్షీణించి 66,230 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 159 పాయింట్లు నష్టపోయి 19,742.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో అత్యధికంగా నిఫ్టీ బ్యాంకు సూచి 761 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 359 పాయింట్లను కోల్పోయాయి. ప్రస్తుతం రేట్లు పెంచనప్పటికీ, యేడాది చివరి నాటికి పెంపులు ఉంటాయని ఫెడ్ పంపిన సంకేతాలు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అతలాకుతలం చేశాయి. ఆ ప్రభావం దేశీయ మార్కెట్లలోనూ కనిపించింది.



ఎన్ఎస్ఇలో అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్, ఎయిర్‌టెల్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, బ్రిటానియా, యుపిఎల్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఎల్అండ్‌టి, అపోలో హాస్పిటల్స్, హిండాల్కో, టైటాన్ కంపెనీ, టాటా కన్జూమర్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఆటో, బ్యాంకింగ్, ఫార్మా రంగాల సూచీలు 1-2శాతం మేర నష్టాలను నమోదు చేశాయి. ఈ క్రమంలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, సిప్లా, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హీరో మోటో కార్ప్స్, కోటాక్ మహీంద్రా, బజాజ్ ఆటో, గ్రాసిమ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్, టాటా మోటార్స్, కోల్ ఇండియా, ఎల్‌టిఐఎం, యాక్సిస్ బ్యాంకు, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు నష్టాలను చవిచూశాయి. కెనడాలో భారత్ వీసా సర్వీసులను నిలిపివేసింది. దీంతో కెనడాలో ఈ సేవలను అందిస్తున్న బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ తాత్కాలికంగా తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా కంపెనీ షేర్లు గురువారం 2.43 శాతం క్షీణించి రూ.263.40 వద్ద నిలిచింది. ఎల్‌టిఐమైండ్‌ట్రీకి చెందిన అమెరికా అనుబంధ సంస్థ క్యాలాజిక్ టెక్ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. దీంతో కంపెనీ షేరు 1.43 శాతం క్షీణించి రూ.5,395 వద్ద నిలిచింది. భవిష్యత్‌లో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో కెఎస్‌బి లిమిటెడ్ షేరు 13.45 శాతం పెరిగి రూ.3,120 వద్ద నిలిచింది.

## ఇఎంఎస్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 21:** ఇఎంఎస్ లిమిటెడ్ గురువారం మార్కెట్లోకి అడుగుపెట్టింది. దాదాపు 33శాతం ప్రీమియం ధరకు దూకుడు లిస్టింగ్ నమోదైంది. ఇన్వెస్టరులన తొలిరోజు మంచి సంపదను పొందారు. ఎన్ఎస్ఇలో కంపెనీ షేర్లు రూ.282.05 ధరకు లిస్ట్ అయ్యాయి. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.211 రేటుకు కేటాయించింది. 33.7శాతం ప్రీమియంధరకు లిస్టింగ్ కావడంతో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుపై రూ.71.05 భారీ లాభాన్ని పొందారు. కంపెనీ నీటి సరఫరా, వ్యర్థ జలాల సేకరణ, శుద్ధి వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ఇఎంఎస్ ఐపిఒ సెప్టెంబరు 8-12 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన రావడంతో ఐపిఒ 76.21 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒ రిటైల్ కోటా 30.55 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 149.98 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 84.39 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. ఇఎంఎస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం రూ.321.24 కోట్లుగా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒలో కనీసం ఒకలాట్, గరిష్టంగా 13 లాట్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో లాట్‌లో కంపెనీ 70 షేర్లను విక్రయించింది. అంటే ఎవరైనా కంపెనీ ఐపిఒలో పాల్గొనాలంటే కనీసం రూ.14,770 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. 33.43శాతం లాభం లెక్కన చూస్తే ఈ పెట్టుబడి రూ.19,708కి చేరింది. దీంతో ఒక్కో లాట్‌పై తొలి ట్రేడింగ్‌లోనే రూ.4,938 లాభాన్ని ఆర్జించారు. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం సహా సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు ఇఎంఎస్ లిమిటెడ్ వెల్లడించింది. మురుగు, నీటి శుద్ధి ప్లాంట్‌ల నెట్‌వర్క్‌ను నిర్మించడం సహా ఇతర సంబంధిత ప్రాజెక్టులను ఈ కంపెనీ చేపడుతుంటుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఈ కంపెనీ ప్రాజెక్టులుచేపట్టింది. గత 13యేళ్లలో ఈ కంపెనీ 67 ప్రాజెక్టులను పూర్తిచేసింది. ప్రస్తుతం 18 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటి విలువ రూ.1,775 కోట్లు, మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.638 కోట్లు, ఆదాయం రూ.543 కోట్లు, పన్నుల తర్వాత లాభం రూ.108 కోట్లుగా నమోదైంది.

## ఇన్ఫోసిస్‌లో కొత్త వింగ్ టెక్ ఆర్మీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఇప్పటి వరకు లేఆఫ్స్‌తో ఉద్యోగులను హడలెత్తించిన టెక్ కంపెనీలు, ఇప్పుడు సిబ్బంది స్కిల్ అప్‌గ్రెడేషన్‌పై దృష్టిసారించాయి. దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు గుడ్ న్యూస్ అందించింది. లేటెస్ట్ టెక్నాలజీపై ట్రైనింగ్ ఇచ్చేందుకు రెడీ అయింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజ్యమేలుతోంది. వివిధ కంపెనీలు ఏఐ వైపు అడుగులేస్తున్న తరుణంలో, ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం తీసుకుంది. తన 50వేల మంది సిబ్బందికి ఏఐ సాంకేతికతపై శిక్షణతో పాటు సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్ల అవసరాలకు తగిన విధంగా ఇన్ఫోసిస్ రూపాంతరం చెందుతోంది.



సంక్లిష్టమైన ఏఐ యూజ్ కేసెస్ ద్వారా వారి వ్యాపార విలువను పెంచేందుకు ఉత్పాదక ఏఐ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం' అని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని తెలిపారు. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎ ఉత్పాదక ఏఐపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్‌విఐడిఐఎకు చెందిన ఏఐ సాంకేతికతతో మా టెక్నాలజీని కలపడం ద్వారా 50వేల మంది ఎండ్ టు ఎండ్ ఇండస్ట్రీ లీడింగ్ ఏఐ ఆర్మీని రూపొందించాలని భావిస్తున్నట్లు ఇన్ఫోసిస్ చైర్మన్ చెప్పారు. ఇది కాస్తా భవిష్యత్తులో ఇన్ఫోసిస్ లాభాలను పెంచడంతో పాటు తమ ఎంటర్‌ప్రైజెస్ వేగమైన అభివృద్ధికి తోడ్పడుతుందని ఎన్‌విఐడిఐఎ వ్యవస్థాపకులు జెన్సన్ హౌవాంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమెరికాతో ఇండియా భారీ ఆటోమోటివ్ డీల్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** సంప్రదాయ పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం నుంచి ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఆధారిత వెహికల్స్ వైపుభారత్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా అగ్రరాజ్యం అమెరికాలో ఓ భారీ ఒప్పందం చేసుకుంది. ఇండియన్ ఆటోమోటివ్ ఇండస్ట్రీలో ఇదో పెద్ద ముందుడగుగా నిపుణులు భావిస్తున్నారు. మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ బస్సులు, భారతీయ రోడ్లపై త్వరలోనే విరివిగా చక్కర్లు కొట్టనున్నాయి.




ఆటోమోటివ్ పరిశ్రమకు ఊతమివ్వడంలో భాగంగా తమతో కలిసి 10వేల ఇ-బస్సులను తయారు చేయనున్నట్లు యుఎస్ ఎంబసీ ఓ ప్రకటనలో తెలిపింది. తద్వారా ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు కర్బన్ ఉద్గారాలు, పలురకాల కాలుష్యాలకూ చెక్‌పెట్టవచ్చని పేర్కొంది. గత నెలలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ ఎలక్ట్రిక్ బస్సుల గురించి చర్చ జరిగింది. 'పిఎం-ఇబస్' పేరిట పబ్లిక్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో 10వేలఇ-బస్సులను సిటీల్లో తిప్పేందుకు నిర్ణయించారు. ఈ పథకం వ్యయం 57,613 కోట్లు కాగా, అందులో 20వేల కోట్లను కేంద్రం అందించనుంది. 10యేళ్ల పాటు ఈ సర్వీసులకు మద్దతు ఇవ్వడానికి కూడా మోడీ సర్కారు అంగీకరించింది. 3లక్షలు అంతకంటే ఎక్కువజనాభా ఉన్న నగరాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు ఈశాన్య, కొండ ప్రాంత రాష్ట్రాల్లోని రాజధాని నగరాలను ఈ పథకం కవర్ చేస్తుంది. వ్యవస్థీకృత బస్సు సేవలులేని నగరాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇక దీని ద్వారా సుమారు 55వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

## గూగుల్‌పై కోర్టుకెక్కిన మహిళ..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌కు ఈ యేడాది అంతగా బాగున్నట్లు లేదు. ఎన్నో రకాల కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇప్పటి వరకు ప్రభుత్వాలు, ప్రత్యర్థి కంపెనీలు గూగుల్‌పై దావాలు వేశాయి. కాగా ఇప్పుడు ఓ వ్యక్తి మరణానికి ఆ సంస్థే కారణమంటూ మృతుడి కుటుంబం కోర్టు మెట్లెక్కింది. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా నావిగేషన్ సేవల కోసం గూగుల్ మ్యాప్స్ వినియోగిస్తూ ఉంటాం. ఒక్కోసారి గూగుల్ చూపించే దారులు చూసి పిచ్చెక్కుతుంది. అయితే అమెరికాలోని నార్త్ కరోలినాకు చెందిన ఓ వ్యక్తి, గూగుల్ మ్యాప్స్ ఫాలో అవుతూ కారు నడిపాడు. అదికాస్తా కూడిపోయిన వంతెనపైకి తీసుకెళ్లడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆధారంగా మృతుడి కుటుంబం గూగుల్‌పై వేక్ కౌంటీ సుపీరియర్ కోర్టులో దావా వేసింది. సాంకేతిక దిగ్గజం నిర్లక్ష్యం కారణంగానే ఈ మరణం సంభవించిందని వాదిస్తోంది. వంతెన కూడిపోవడం గురించి గూగుల్‌కు సమాచారం అందినా, తన నావిగేషన్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేయడంలో విఫలమైందని ఆరోపించింది. తొమ్మిదేళ్ల క్రితం కుప్పకూలి, మరమ్మతుకు నోచుకోని వంతెనను దాటమని గూగుల్ మ్యాప్స్ సూచించడంపై మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ రూట్‌కు సవరణ చేయాల్సిందిగా 2020లో మరో యూజర్ ఇ-మెయిల్ సైతం పంపించినట్లు దావాలో పేర్కొంది. దానిని స్వీకరించి, సమీక్షిస్తున్నట్లు గూగుల్ రిప్లై కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఈ వ్యాజ్యాన్ని రివ్యూ చేస్తున్నట్లు గూగుల్ ప్రతినిధి తెలిపారు.

## ఎయిరిండియా సెక్యూరిటీ చీఫ్‌పై వేటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని తేల్చి చెబుతూ, ఎయిరిండియాకు డిజిసిఎ కఠిన సందేశం పంపింది. ఈ విషయంలో కొన్ని లోపాలను గుర్తించి ఎయిరిండియా భద్రతా విభాగాధిపతిపై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసింది. జులై 25-26 మధ్య ఎయిరిండియాలో తనిఖీలు నిర్వహించినట్లు డిజిసిఎ తెలిపింది. అంతర్గత ఆడిట్, ప్రమాద నివారణ, తగినంత మంది సాంకేతిక నిపుణులు వంటి అంశాల్లో ఎయిరిండియా ఏ మేరకు నిబంధనలు పాటిస్తుందో పరిశీలించినట్లు పేర్కొంది. ప్రమాదాల నివారణ విషయంలో కొన్ని లోపాలను గుర్తించింది. అలాగే సాంకేతిక నిపుణుల సంఖ్య కూడా నిబంధనలకు అనుగుణంగా లేదని వెల్లడించింది. మరోవైపు అంతర్గతంగా కంపెనీ చేపట్టాల్సిన కొన్ని తనిఖీల్లో కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు గమనించింది. దీనిపై కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపింది. నోటీసులపై ఎయిరిండియాలోని ఆయా విభాగాధిపతులు స్పందించి నట్లు డిజిసిఎ వెల్లడించింది. వాటిని సమీక్షించిన తర్వాత ఎయిరిండియా సేఫ్టీ చీఫ్‌పై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసినట్లు పేర్కొంది.



ప్రయాణికుల భద్రతకు డిజిసిఎ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా గత యేడాది ఈ సందర్భంలో తెలిపారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# వాణిజ్యం

## కియా సెల్టోస్, కారెన్స్ ధరల పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రముఖ వాహన తయారీ సంస్థ కియా ఇండియా కొన్ని కార్ల మోడళ్ల ధరలను పెంచనుంది. కొత్త ధరలు అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సెల్టోస్, కారెన్స్ ధరలను రెండుశాతం మేర పెంచుతున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఎంట్రీ లెవెల్ మోడల్ అయిన సోనెట్ ధరను మాత్రం సవరించలేదు. కియా ఇండియా చివరిసారి ఈ యేడాది ఏప్రిల్‌లో ధరలను పెంచింది. కొత్త కర్బన ఉద్గారాలకు అనుగుణంగా కార్లను అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో అప్పుడు ధరలను సవరించింది. ముడి సరుకుల ధరలు పెరగడంతో పాటు కొత్త సెల్టోస్‌లో అదనపు



ఫీచర్ల కారణంగానే తాజాగా ధరలను పెంచాల్సి వస్తోందని కియా ఇండియా సేల్స్, మార్కెటింగ్ విభాగాధిపతి హర్దీప్ ఎస్ బ్రార్ తెలిపారు.

## భారీగా పెరిగిన కందిపప్పు ధరలు..



**ముంబై, సెప్టెంబరు 21:** పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సామాన్య ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మొన్నటి వరకు టమాట ధరలు పెరిగి చుక్కలు చూపించగా, తాజాగా కందిపప్పు ధరలు అమాంతం ఆకాశానికి పెరిగాయి. కేజీ కందిపప్పు 150 రూపాయలుగా ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.50 పెరిగి 200 రూపాయలకు చేరింది. దీంతో సామాన్య, పేద ప్రజలకు కందిపప్పు అందని ద్రాక్షలా మారిపోయింది. ఇప్పటికే కరెంట్ ఛార్జీలు, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు కందిపప్పు ధర పెరిగి షాక్ ఇచ్చిందనే చెప్పుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పెరుగుదలను ఎలా నియంత్రిస్తాయో వేచిచూడాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.